Published from Visakhapatnam PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 236 Issue No : 236 | మంగళవారం Tuesday | ఆగస్టు 18, 2026 18 AUGUST 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## విద్యార్థులను కలవండి.. చర్చించండి

**జార్ఖండ్ సిఎం సోరెన్‌కు రాహుల్ లేఖ**


న్యూఢిల్లీ : జార్ఖండ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను స్వయంగా కలిసి వారి సమస్యలను వినాలని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కోరారు. ఈ మేరకు ఆగస్టు 14న సోరెన్‌కు రాహుల్ గాంధీ లేఖ రాశారు. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ , జార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నిర్వహించిన నియామక పరీక్షల్లో అవ కతవకలు, ప్రశ్నపత్రాల లీక్, నియామక ప్రక్రియలో పారదర్శకత లోపించిందంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. రాంచీలో కొనసాగుతున్న ఈ నిరసనలు సోమవారం నాటికి 24వ రోజుకు చేరుకున్నాయి. విద్యార్థుల ఆందోళన ఇప్పటివరకు

- మిగతా 2లో..

# డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు

## నియామక ప్రక్రియ వివరాలన్నీ ఆన్ లైన్‌లోనే

- డీఎస్సీపై వైసీపీవి హిట్ అండ్ రన్ చర్యలు
- ఒడిశా కూలీలు, 90 ఏళ్ల జగన్ జెర్సీలతో ఫేక్ ప్రదర్శనలు
- ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని వైసీపీకి సవాల్
- శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై సీఎం చంద్రబాబు ప్రసంగం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

మెగా డీఎస్సీ నియామకాల్లో ఎక్కడా డీవియేషన్ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్ లైన్‌లోనే ఉంచామన్నారు. వైసీపీ నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. డీఎస్సీ నియామకాల అంశంపై శాసనసభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని మేం విశ్వసించాం. దానికి అనుగుణంగానే చర్యలు తీసుకున్నాం.

- మిగతా 2లో..

## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం

**» కేంద్ర హోంమంత్రి అమిత్ షా**

- ఐఎస్ఐ అండతో పనిచేస్తున్న షాజాద్ భట్టి ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామన్న అమిత్ షా
- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దాడుల కుట్రను భగ్నం చేశామన్న అమిత్ షా
- 14 రాష్ట్రాల్లో విస్తృతంగా ఆపరేషన్లు.. 200 మందికి పైగా అరెస్ట్



న్యూఢిల్లీ : పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో కార్యకలాపాలు సాగిస్తున్న 'షాజాద్ భట్టి నెట్‌వర్క్' అనే ఉగ్రవాద ముఠాను పూర్తిగా నిర్మూలించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దేశంలో విధ్వంసక దాడులు చేసేందుకు పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయని, ఈ క్రమంలో 14 రాష్ట్రాల్లో 200 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

ఈ మేరకు అమిత్ షా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వివరాలను వెల్లడించారు. భద్రతా బలగాలు సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ల ద్వారా ఈ నెట్‌వర్క్‌ను ఛిన్నాభిన్నం చేసినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానానికి ఈ విజయమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.

2 లో

## విశాఖ విమానాశ్రయంలో కార్యకలాపాలు ఆగిపోవడంతో చాలా మంది బాధ పడుతున్నారు

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

- భోగాపురం విమానాశ్రయం నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ ప్రారంభం
- ఎయిర్‌పోర్టుకు వచ్చిన ప్రయాణికులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్న రామ్మోహన్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : విశాఖ ఎయిర్ పోర్టును ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ప్రణాళికలు రూపొందిస్తామని వెల్లడి విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో విమాన కార్యకలాపాలు నిలిపివేయడంతో ఎందరో బాధపడుతున్నారని, అయితే కొన్ని మంచి పనులు జరిగినప్పుడు కొంతమేర బాధ ఉండటం సహజమేనని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు.



ఈరోజు నుంచి భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ అధికారికంగా ప్రారంభమైనట్లు వెల్లడించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు వచ్చిన ప్రయాణికులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. జీఎంఆర్ సంస్థ ప్రాణం పెట్టి నిర్మించిన ఈ విమానాశ్రయ నిర్మాణం మన ప్రాంత చరిత్ర, సంస్కృతికి అద్దం పడుతోందని ప్రశంసించారు.

2 - మిగతా..



## తారాపీఠ్ హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం

**ఏడుగురు మృతి**

బీర్భూమ్ : పశ్చిమ బెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లాలో సోమవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. తారాపీఠ్ ఆలయ పట్టణంలోని నాలుగు అంతస్తుల హోటల్‌లో మంటలు చెలరేగడంతో ఏడుగురు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఉదయం సుమారు 5 గంటల సమయంలో ఎక్కువ మంది అతిథులు నిద్రలో ఉన్నా హోటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు చెలరేగడంతో ప్రమాదం సంభవించిందని కొందరు తెలిపారు.

- మిగతా 2లో..

## కొణిదెల నాగబాబుకు కీలక పదవి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జనసేన ఎమ్మెల్సీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు కొణిదెల నాగబాబుకు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది.



ఎపి గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ గా నాగబాబును నియమిస్తూ, ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తూ రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని విశేషంగా పెంచడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, అడవుల విస్తరణే లక్ష్యంగా పనిచేసే ఈ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీకి నాగబాబు నేతృత్వం వహించనున్నారు.

## చదువుకుని సభకు రండి

### డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు వైకాపాకు లేదు


- విద్యాశాఖ మంత్రిగా ఉండి నిరుద్యోగులను మోసం చేసింది బొత్స కాదా?
- ఐదేళ్లు యువత జీవితాలతో చెలగాటమాడి ఇప్పుడు నీతులు చెబుతారా?
- డీఎస్సీని అడ్డుకునేందుకు 300 కోర్టు కేసులు వేసిన చరిత్ర వైకాపాదే
- దమ్ముంటే చర్చకు రండి.. ప్రతి అంశానికి ఆధారాలతో సమాధానం చెబుతాం
- వైకాపా ఐదేళ్ల నిర్వాకంపై బుక్‌లెట్ పంపిస్తాం.. : - మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ పేరుతో ఆశలు చూపి, చివరకు వారిని నట్టేట ముంచిన వైకాపాకు, నాటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఇప్పుడు డీఎస్సీ నియామకాలపై మాట్లాడే కనీస నైతిక హక్కు లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శాసనమండలిలో డీఎస్సీపై చర్చ సందర్భంగా బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలకు మంత్రి అచ్చెన్నాయుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.



విద్యాశాఖ మంత్రిగా ఉండి నిరుద్యోగ యువతకు ఒక్క మెగా డీఎస్సీ కూడా ఇవ్వలేకపోయిన బొత్స సత్యనారాయణ ఈరోజు డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ నీతులు మాట్లాడటం సిగ్గుచేటు. ఐదేళ్లు యువత జీవితాలతో ఆడుకున్న మీరా ఇప్పుడు నిరుద్యోగుల గురించి మాట్లాడేది? అని నిలదీశారు. 2019 నుంచి 2024 వరకు వైకాపా అధికారంలో ఉండి మెగా డీఎస్సీ ఇస్తామని నిరుద్యోగ యువతకు ఆశలు కల్పించిందని, ఆ ప్రకటనలను నమ్మి వేలాది మంది యువత అప్పులు చేసి మరీ శిక్షణ తీసుకుని, ఏళ్ల తరబడి రాత్రింబవళ్లు చదివారని మంత్రి పేర్కొన్నారు. చివరకు నోటిఫికేషన్ ఇవ్వకుండా వారి ఆశలను అడియాసలు చేసి, భవిష్యత్తుతో

2 - మిగతా..



## తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు..

2 లో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్-ఉత్తర ఒడిశా తీర ప్రాంతాలలో ఏర్పడిన వాయుగుండం సోమవారం ఉదయం 8.30 గంటలకు అదే ప్రాంతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది కోల్‌కతాకు సమీపంలో 22.5ళ ఉత్తర అక్షాంశం, 88.3ళ తూర్పు రేఖాంశం వద్ద సత్ఖీరా (బంగ్లాదేశ్)కు పశ్చిమ-నైరుతి దిశలో సుమారు 80 కి.మీ, బంకురా (పశ్చిమ బెంగాల్)కు ఆగ్నేయంగా 160 కి.మీ, బాలేశ్వర్ (ఒడిశా)కు ఈశాన్యంగా 180 కి.మీ. దూరంలో ఉంది.

## రూ.500 కోట్లతో ఎంజేపీలకు శాశ్వత భవనాలు

- శాసనసభలో మంత్రి సవిత
- రూ.80 కోట్లతో అసంపూర్తి ఎంజేపీల నిర్మాణం
- 6 బాలికల బీసీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్
- బీసీ బాలికల డ్రాపౌట్ల నివారణే లక్ష్యంగా అప్ గ్రేడ్
- కొత్తగా 10 బీసీ గురుకులాలు ఏర్పాటు
- సీఎస్ఆర్, డీఎంఎఫ్ ఫండ్స్ తో బీసీ హాస్టళ్ల అభివృద్ధి
- శిథిలమైన హాస్టళ్లను వేరే భవనాల్లో షిఫ్ట్ చేస్తున్నాం : మంత్రి సవిత

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

రూ.500 కోట్ల సాస్కి నిధులతో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని నిర్ణయించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, మరమ్మతులకు నిధులు కేటాయించామని తెలిపారు.

2 లో..





## ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురండి

- అసెంబ్లీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- చర్చల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గాసూచనలు అనుసరించాలి
- అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా జనసేన లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల
- శాఖ మంత్రివర్యులు, జనసేన లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ లీడర్ నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : 'అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల తరఫున జనసేన బలమైన గొంతు వినిపించాలి. అసెంబ్లీ జరిగే ప్రతి నిమిషం విలువైనదే. ప్రజలకు సంబంధించిన సమస్యలను, ఇబ్బందులను ప్రజాప్రతినిధులుగా బాధ్యతగా సభ ముందుకు తీసుకురావాలి. వివిధ అంశాలపై జరిగే చర్చల్లో జనసేన పార్టీ ప్రజాప్రతినిధులంతా పాల్గొనాల'ని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖామాత్యులు, జనసేన లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ లీడర్ నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు.

2 లో

# డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు

ఐటీని ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవ వనరుల్ని తయారు చేశాం. విద్య రంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించింది. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసింది మొదట ఎన్టీఆరే. నేను సీఎం అయిన తొలినాళ్లలోనే ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాల లేకపోవటంపై తక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రతీ కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతీ మండలానికి ఓ జూనియర్ కాలేజి, ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజిని ఏర్పాటు చేశాం. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఉపాధ్యాయుల నియామకాలు చేయని 2019-24 మధ్య ఉన్న పాలకులు విద్యారంగంపై డబ్బాలు కొట్టుకున్నారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు జరిగితే, టీడీపీ, ఎన్డీయే హయాంలో 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. ఇంత వరకూ అవినీతి జరిగిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదు. పాఠశాలలకు విద్యార్థుల హాజరు పెంచాలనే లక్ష్యంతో గతంలో డ్రై రేషన్ కూడా అందించాం. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా రాష్ట్రంలో నాడు టీడీపీనే ప్రవేశపెట్టింది. ఇంటర్ విద్య వరకూ ఈ పథకాన్ని విస్తరించాం. మహిళలకు విద్యలో కూడా రిజర్వేషన్ కల్పించేలా నిర్ణయం తీసుకున్నాం. ఉపాధ్యాయుల బదిలీని పారదర్శకంగా చేసేందుకు ప్రత్యేకంగా ఓ చట్టమే తీసుకువచ్చాం. గడచిన 30 ఏళ్లుగా విద్యారంగంలో వినూత్న సంస్కరణల ద్వారా మార్పులు తెచ్చాం. ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఐఐటీ, ఐఐఎం లాంటి విద్యా సంస్థలు సహా పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. 2019-24 మధ్య 10-12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు రావటం మానేశారు. అందుకే తల్లికి వందనం పేరిట పిల్లలందరికీ ఆర్థికసాయం అందించేలా మేం నిర్ణయం తీసుకుని అమలు చేశాం. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచటంతో 1 లక్ష మందికి పైగా విద్యార్థులు ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు వచ్చారు. "అని ముఖ్యమంత్రి అన్నారు.

**డీఎస్సీ నియామక ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే :** "గత పాలకులు 5 ఏళ్ల పాటు ఒక్క టీచర్ నియామకాన్ని కూడా చేపట్టలేదు. మేం అధికారంలోకి వస్తూనే తొలి సంతకం చేసి మెగా డీఎస్సీతో 15,941 ఉద్యోగాలను భర్తీ చేశాం. కేవలం 148 రోజుల్లోనే ప్రక్రియ అంతా పారదర్శకంగా పూర్తి చేసి నియామకాలు పూర్తి చేశాం. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు సహా హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియను కట్టుదిట్టంగా చేపట్టాం. 13 సబ్జెక్టుల్లో 42 వేల ప్రశ్నల్ని ఎంపిక చేసి అత్యుత్తమ విధానంలో పరీక్ష నిర్వహించాం. 154 సెంటర్లలో పరీక్షలు సీబీటీ విధానంలో చేపట్టి ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశాం. పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేసి నియామకాలు చేశాం. జోనల్, రాష్ట్రస్థాయి కమిటీతో పాటు అప్పీలేట్ అథారిటినీ కూడా పెట్టి ఫిర్యాదులను పరిష్కరించాం. స్పోర్ట్స్ కోటా కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నిబంధనల్నే అమలు చేశాం. ఉద్యోగాలు వచ్చిన వారంతా అత్యుత్తమ ప్రతిభ కలిగిన వ్యక్తులు, ఎంతో కష్టపడి ఉద్యోగం సంపాదించుకున్నారు. మెగా డీఎస్సీ ద్వారా తమ కష్టానికి ఫలితం దక్కిందని టీచర్లు చెప్పారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలోనే రిజల్ట్స్ ఇచ్చాం. ఎంపిక ప్రక్రియ అంతా ఆన్ లైన్‌లోనే ఉంది. ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉంటుంది.? ప్రభుత్వంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఓ ఐఎఎస్ అధికారి, ఓ మాజీ మంత్రి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. నోటిఫికేషన్‌లో నియామక ప్రక్రియలో ఒక్క డీవియేషన్ కూడా లేదు. లిటిగెంట్ పార్టీకి చెందిన వ్యక్తులు వందల కేసులు వేసి అడ్డంకులు సృష్టించారు. అధికారికంగా వివరణ ఇచ్చినా రోజుకో కుట్ర చేస్తూనే ఉన్నారు. డీఎస్సీపై గొడ్డలిపార్టీ ఒడిశా కూలీలతో ,90 ఏళ్ల జగన్ జెన్ జీ వ్యక్తులతో ధర్నాలు చేయించింది. ఈ ఆరోపణల్ని ఇక సహించలేక ఇప్పుడు టీచర్లే రోడ్డుపైకి వచ్చారు. మొన్న కర్నూలులో, నిన్న విజయవాడలో పెద్ద ఎత్తున టీచర్లు ఆందోళన చేశారు. పిల్లలకు పాఠాలు చెబుతాం, ప్రతిభను కించ పరిస్తే గుణపాఠం కూడా చెబుతామని వారు నినదించారు"అని ముఖ్యమంత్రి అన్నారు.

**అసెంబ్లీకి రాకుండా పబ్జీలు :** "మా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ, కుట్రలు చేసే పార్టీలకు, వ్యక్తులకు కాదు. ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసురుతున్నాను. అసెంబ్లీకి వస్తే అడ్డంగా దొరికిపోతారనే వాళ్లు రావటం లేదు. రోడ్డుపై హిట్ అండ్ రన్ తరహాలో వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఏ కుట్రలూ పనిచేయవని డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన వారికి చెబుతున్నాను. పూర్తి పారదర్శకతతో బాధ్యతతో, పూర్తి జవాబు దారీతనంతో నియామకాలు జరిగాయి. విద్యావిధానంలో సంస్కరణలతో పాటు పరీక్షల్లోనూ మరింత పారదర్శకత తీసుకువస్తాం. సిగ్గులేని ఆ పార్టీ అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారు. బాధ్యత కలిగిన వ్యక్తులు శాసనసభకు వచ్చి డిమాండ్ చేయాలి. రెండున్నర ఏళ్ల నుంచి అసెంబ్లీకి రాని పార్టీని చూడటం నా జీవితంలో ఇదే తొలిసారి. అసెంబ్లీకి రాకుండానే జీతాలు, ప్రివిలేజెస్ తీసుకుంటున్నారు. అనే నేనుగా నాకు ప్రజలపై పూర్తి బాధ్యత ఉంది. వారికి ఏముందో ప్రజలే చెప్పాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## సోలార్ పవర్‌లో స్వయం సమృద్ధి సాధించాలి !

దేశం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలని, విదేశాలపై ఆధారపడడం మానుకోవాలని ప్రధాని మోడీ ఎర్రకోట్ నుంచి ఇచ్చిన సందేశం ఆలోచింపచేసేదిగా ఉంది. అయితే దేశాన్ని స్వయం సమృద్ధిగా నిలపాల్సిన బాధ్యత పాలకులదే. ముఖ్యంగా ఇంధన, ఆహార రంగాల్లో మనం మరింత బలం కావాల్సి ఉంది. 140 కోట్ల జనాభా కలిగిన భారత్ తన ఇంధన అసవరాల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడు తోంది. 88.5 శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోంది. సహజవాయువు, పెట్రోలియం ఇలా అన్నింటికి గల్ఫ్, రష్యా, అమెరికా వంటి దేశాలే దిక్కు. అంతర్జాతీయ పరిణామాలకు భారత ఇంధన భద్రత ఒడిదొడు కులకు లోనవుతోంది. ఇటీవల హోర్ముజ్ జలసంధి, ఇరాన్ అమెరికా యుద్ధం వల్ల భారత్ లో ఎల్పీజీ కొరత ఏర్పడింది. ఎక్కువ దిగుమతుల వల్ల విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ఒక్క యుద్ధం వస్తే ఎంతగా ఒడిదుడుకులకు లోనవుతాం. అందువల్ల సహజ వనరులను అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. విదేశాల నుంచి అదేపనిగా అవసరం ఉన్నా లేకున్నా దిగుమతలును చేసుకోవడం వల్ల దేశీయంగా ధరలు పరుగులు పెడుతున్నాయి. ఈ దుస్థితి నుంచి మనం బయటపడాలి. ముఖ్యంగా ఉప్పులు, పప్పులు, నూనెలపై ఆంక్షలు విధించుకోవాలి. దేశీయంగా ఆహార ఉత్పత్తులను పెంచుకోవాలి. సేంద్రియ వ్యవసాయం తప్పనిసరి చేయాలి. ఇకపోతే గ్యాస్, పెట్ర తదితర ఉత్పత్తులపైనా అన్వేషణ సాగాలి. మన సముద్ర భాగాల్లోనే గ్యాస్ లేదా పెట్రోలియం నిల్వలు వెలుగులోకి వస్తే భారతదేశానికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రధాని మోడీ కూడా సముద్ర మథనం గురించి చెప్పారు. ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తూ.. సముద్ర మంథన్ ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. భారత జలాల్లో సముద్ర అడుగు భాగాల్లో ఇంధన వనరుల కోసం అన్వేషన కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యల్ని వెల్లడించారు. భారత్ తన ఇంధన అవసరాల్లో మెజారిటీ దిగుమతులపై ఆధారపడు తోంది. అయితే, గతంలో భారత్‌లో ఆఫ్‌షోర్ అన్వేషణకు సంబంధించిన ప్రాంతాల్లో దాదాపు 99 శాతం ప్రాంతాన్ని గతంలో 'నో-గో' జోన్‌లుగా ప్రకటించినట్లు, ఇప్పుడు వాటిలో చాలా ప్రాంతాలను అన్వేషణ కోసం తెరిచినట్లు ఆయన వెల్లడించారు. దీనివల్ల గ్యాస్, పెట్రోలియం వంటి ఇంధనాన్ని గుర్తించే పక్రియ మరింత వేగవంతం కానుంది. భారత్ ఇంధన నిల్వల్ని అన్వేషించేందుకు 'సముద్ర మంథన్' అనే నేషనల్ ఆఫ్‌షోర్ ఎక్స్‌ఎ÷-లోరేషన్ స్కీమ్ ప్రకటించింది. భారతదేశ సముద్ర తీర ప్రాంతాల్లోని బేసిన్లలో చమురు, సహజ వాయువు నిల్వలను గుర్తించి భవిష్యత్తులో ఉత్పత్తి పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. 2026 జూలై 31న కేంద్ర మంత్రివర్గం ఈ పథకానికి 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు రూ.84,084 కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో సముద్ర అడుగుభాగంలోని భౌగోళిక నిర్మాణాలను గుర్తించేందుకు సిస్మిక్ సర్వేలు, డీప్ సీ, అల్ట్రా డీప్ వాటర్ డ్రిల్లింగ్,సైంటిఫిక్ డ్రిల్లింగ్, సాధారణ ఆఫ్‌షోర్ మౌలిక వసతులు, చమురు-గ్యాస్ తయారీ వంటివి ఉంటాయి. ఈ పథకం ద్వారా 600 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా ఆయిల్ ఈక్వివలెంట్ హైడ్రోకార్బన్ నిల్వలు దేశానికి సమకూర్చవచ్చని, దేశీయ ఉత్పత్తి పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ ప్రకారం భారత్‌కు తొమ్మిది ఆఫ్‌షోర్ బేసిన్లు ఉన్నాయి. ఇవి మొత్తం సుమారు 17.3 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నాయి. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం నో-గో ఏరియా ప్రాంతాలను 13.67 లక్షల చదరపు కిలోమీటర్ల నుంచి 24,832 చదరపు కిలోమీటర్లకు తగ్గించారు. దీని ద్వారా భారత్‌కు చెందిన 23.6 లక్షల చదరపు కిలోమీటర్ల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్(ఇఇజ)లో సుమారు 99 శాతం ప్రాంతం అన్వేషణకు అందుబాటులోకి వచ్చింది. ఈ ఏరియాల్లో అన్వేషణ పెరుగుతుంది. అన్వేషణ పెరిగినంత మాత్రాన ఖచ్చితంగా గ్యాస్, పెట్రోలియం ఉంటుదని హామీ ఇవ్వదు. డీప్-సీ ఎక్స్‌ప్లోరేషన్ చాలా ఖరీదైనది, సాంకేతికంగా క్లిష్టమైనది, ఫలితాలు అనిశ్చితంగా ఉండే పక్రియ. అందుకే మెరుగైన భౌగోళిక డేటా, మరిన్ని డ్రిల్లింగ్ కార్యకలాపాలు, కొత్త మౌలిక వసతుల ద్వారా అన్వేషణ నుంచి ఉత్పత్తి దశకు చేరే అవకాశాలను 'సముద్ర మథన్' పెంచే ప్రయత్నం చేస్తోంది. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే భారత ఇంధన అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. అదే సమయంలో బయో ఇంధనాలపైనా ప్రయత్నాలు సాగాలి. పరిశోధనలు చేపట్టాల్సి ఉంది. సోలార్ పవర్ పరిశోధనలు విస్తృతం కావాలి. దీనిలో విజయం సాధిస్తే ఇంధన కొరతను అధిగమించవచ్చు. ఈ దిశగా పరిశోధనలు పెరగాలి. సోలార్ పవర్‌ను చౌకగా ఉత్పత్తి చేసుకునే దశకు చేరుకోవాలి. అప్పడే మనకు భవిష్యత్ సులువు కాగలదు. అతిగా విదేవాలపై ఆధారపడాల్సిన ఆగత్యం పోతుంది. దీంతో ఇంధన అవసరాలతో పాటు, విద్యుత్ సంక్షోభం కూడా తొలగనుంది.

## తారాపీఠ్ హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారిని రాంపూర్‌హాట్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తొలుత ఐదుగురు మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించగా.. అనంతరం మృతుల సంఖ్య ఏడుకు చేరినట్లు పోలీసులు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం సంభవించినట్లు హోటల్ యాజమాన్యం పేర్కొంది. అయితే ప్రమాదానికి అసలు కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. "అకస్మాత్తుగా హోటల్ మొత్తం పొగతో నిండిపోయింది. మాకు ఊపిరి ఆడలేదు, తప్పించుకునే దారి కనుక్కోవడం చాలా కష్టమైంది" అని ఈ అగ్నిప్రమాదం నుండి తప్పించుకున్న కోల్‌కతాకు చెందిన ఒక మహిళ హోటల్ లోపల నెలకొన్న భయాందోళనను గుర్తుచేసుకున్నారు.

## చదువుకుని సభకు రండి

చెలగాటమాడారని మండిపడ్డారు. నాటి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన బొత్స సత్యనారాయణ ఈ వైఫల్యానికి సమాధానం చెప్పాలి. అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సింది చేయకుండా, ఇప్పుడు పెద్దల సభలో నిలబడి డీఎస్సీపై ప్రశ్నలు సంధించడం రాజకీయ ద్వంద్వ వైఖరి కాదా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, నిరుద్యోగ యువతకు సకాలంలో ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేపడితే దానిని కూడా అడ్డుకునేందుకు వైకాపా ప్రయత్నించిందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు ఏకంగా 300 కోర్టు కేసులు వేసిన దుర్మార్గపు వైఖరి వైకాపాదేనని మండిపడ్డారు. కోర్టుల చేత చీవాట్లు తిన్నా వైకాపా నేతలకు బుద్ధి రాలేదని, అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసి, తాము ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకొస్తే కోర్టు కేసులతో అడ్డుకునేందుకు ప్రయత్నించడం నిరుద్యోగ యువత పట్ల వైకాపాకు ఉన్న చిత్తశుద్ధిని బయటపెడుతోందన్నారు. బొత్స సత్యనారాయణ .. డీఎస్సీపై చర్చకు మేము వెనక్కి తగ్గేది లేదు. శాసనమండలిలో ఏ సమయానికైనా, ఎన్ని రోజులైనా చర్చించేందుకు సిద్ధం. మీరు, మీ పార్టీ సభ్యులు లేవనెత్తే ప్రతి అంశానికి ఆధారాలతో సహా సమాధానం చెబుతాం. అంతేకాదు, మీ ఐదేళ్ల పాలనలో డీఎస్సీ విషయంలో ఏం చేశారు? నిరుద్యోగులకు ఇచ్చిన హామీలేమిటి? వాటిని ఎలా విస్మరించారు? అనే సమగ్ర వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను కూడా పంపిస్తాం. ముందు దాన్ని చదువుకుని సభకు రండి. ఆ తర్వాత ఎవరు నిరుద్యోగులను మోసం చేశారో, ఎవరు



వారికి ఉద్యోగాలు కల్పించారో మండలి వేదికగానే తేల్చుకుందాం అని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. ఐదేళ్ల పాటు రాత్రింబవళ్లు కష్టపడి చదివి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని, తమ ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల శ్రమను కించపరిచేలా వైకాపా నాయకులు మాట్లాడటం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగాలు సాధించిన యువతను, వారి భవిష్యత్తును వివాదాల్లోకి లాగొద్దని హెచ్చరించారు. మీ ఐదేళ్ల వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి అసత్య ప్రచారాలతో యువతను మరోసారి మోసం చేయాలని చూడొద్దు. నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకోండి. డీఎస్సీ విషయంలో ఎవరి చిత్తశుద్ధి ఏమిటో, ఎవరి పాలనలో యువతకు ద్రోహం జరిగిందో ఆధారాలతో సహా సభలోనే తేల్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దమ్ముంటే చర్చకు రండి అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురండి

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి తీవ్ర జ్వరం ఉండటం మూలంగా సభకు హాజరు కాలేకపోతున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రివర్యులు అందించే సూచనలు అనుసరిస్తూ సభా కార్యక్రమాలలో పాలుపంచుకుందాము అన్నారు. శాసనసభ వర్షకాల సమావేశాలు సోమవారం మొదలైన సందర్భంగా సభలో జనసేన పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, సభ్యులు వ్యవహరించాల్సిన తీరుపై జనసేన లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని మంత్రి కందుల దుర్గేష్ ఎమ్మెల్సీ నాగబాబు తో కలిసి మనోహర్ సోమవారం అసెంబ్లీలోని జేఎల్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ "ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కారం దొరుకుతుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకంలో సభలో జనసేన సభ్యులందరం హుందాగా, క్రమశిక్షణగా నడుచుకోవాలి. చర్చ సందర్భంగా ప్రతి విషయం మీద లోతుగా అధ్యయనం చేసి సభలో మాట్లాడాలి. అలాగే నియోజకవర్గాల్లోని ప్రధాన సమస్యలను పరిష్కరించేలా ప్రజల గళం కావాలి. రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం రాష్ట్రంపై ఉండే అవకాశం కనిపిస్తోంది. నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య, సాగునీటి సమస్యలను సభలో చర్చించేందుకు సమాయత్తం కావాలి. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా పనిచేయాలి. వివిధ కీలక అంశాల మీద సభలో జరిగే చర్చలో జనసేన పార్టీకి కేటాయించే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మండలి సమావేశాలకు వైసీపీ వచ్చినా, సభను సజావుగా జరగకుండా అడ్డుపడటమే వారి ఉద్దేశంగా కనిపిస్తోంది. అక్కడ కూడా ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. అన్ని చర్చల్లో పాల్గొవాలి. శాసనసభ, మండలి జరిగే అన్ని రోజుల్లో జీరో అవర్ నుంచి ప్రశ్నోత్తరాలకు, చర్చలకు జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందుబాటులో ఉండాలి" అని సూచించారు. సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం: అమిత్ షా

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఆగస్టు 12వ తేదీన దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్?లలో మొత్తం 253 మందిని అదుపులోకి తీసుకోగా, 200 మందికి పైగా నిందితులను అధికారికంగా అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 80కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 62 మంది, హర్యానాలో 52, ఢిల్లీలో 51, పంజాబ్‌లో 44 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ముద్రలు కలిగిన గ్రెనేడ్లు, పిస్టళ్లు, మందుగుండు సామాగ్రితో పాటు గూఢచర్యం కోసం వినియోగించే రహస్య కెమెరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. షాజాద్ భట్టి నెట్‌వర్క్ ప్రధానంగా గ్రెనేడ్, ఐఈడీలు, పెట్రోల్ బాంబు దాడులతో పాటు లక్షిత హత్యలకు కుట్ర పన్నుతున్నట్లు అధికారులు వివరించారు. పోలీసు స్టేషన్లు, రక్షణ సంస్థలు, మతపరమైన ప్రదేశాలపై నిఘా ఉంచేందుకు ఈ ముఠా స్థానికులకు భారీగా నగదు చెల్లించిందని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

## విద్యార్థులను కలవండి..చర్చించండి

శాంతియుతంగానే సాగుతోందని, వారి డిమాండ్లు న్యాయమైనవని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా ప్రశ్నపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో అవకతవకలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది (ఏఠజీసీఠజీనిట ।లీజీప సనీలి). జార్ఖండ్‌లోని పరిస్థితి మరింత తీవ్రతరం కాకుండా చూడటానికి ముఖ్యమంత్రి స్వయంగా విద్యార్థులను కలిసి వారి ఆందోళనలను వినాలి. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి' అని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు.

## విశాఖ విమానాశ్రయంలో కార్యకలాపాలు ఆగిపోవడంతో చాలా మంది బాధ పడుతున్నారు

విశాఖపట్నం ఎయిర్‌పోర్టును భవిష్యత్తులో ఏ విధంగా సమర్థవంతంగా వినియోగించుకోవాలనే దానిపై స్పష్టమైన ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. వైజాగ్ నుంచి కనెక్టివిటీ కోసం రోడ్ల అభివృద్ధి పనులు సాగుతున్నాయని, బీచ్ కారిడార్ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.ఒకప్పుడు ఉత్తరాంధ్రను వెనుకబడిన ప్రాంతంగా పిలిచేవారని, కానీ తమ ప్రభుత్వ హయాంలో విజయనగరం సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందుతోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయనగరం జిల్లాలో నిర్మించిన ఈ బృహత్తర విమానాశ్రయాన్ని చూస్తుంటే ప్రపంచమే మన దగ్గర ఉందనే అద్భుతమైన అనుభూతి కలుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్ర ప్రగతి పథంలో ఒక నూతన శకం, సరికొత్త అధ్యాయం ప్రారంభమైందని స్పష్టం చేశారు.

## రూ.500 కోట్లతో ఎంజేపీలకు శాశ్వత భవనాలు

వర్షా కాల అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మొదటిరోజు సోమవారం శాసనసభలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానాలిచ్చారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న బీసీ గురుకులాలకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ బీసీ గురుకులాల భవనాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఈ ఏడాది కొత్తగా 10 బీసీ గురుకులాలు స్థాపించామని, వాటిలో 5 రాయలసీమలో, మరో 5 ఉత్తరాంధ్రలో నెలకొల్పామని తెలిపారు. ఆరు బీసీ బాలికల గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. బీసీ బాలికల డ్రాపౌట్ల నివారణకు జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. 50 మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న బీసీ హాస్టళ్లను గురుకులాల్లో విలీనం చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత ఏపీలో 32 బీసీ గురుకులాలు మాత్రం ఉన్నాయని, 2014-19 మధ్య 75 బీసీ గురుకులాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారని మంత్రి సవిత గుర్తు చేశారు. వాటిలో 25 ఎంజేపీలకు శాశ్వత భవనాల కోసం రూ.40 కోట్లను ఆనాడు మంజూరుచేయగా, 70 నుంచి 80 శాతం మేర పనులు సైతం పూర్తయ్యాయని అన్నారు. తరవాత వచ్చిన ప్రభుత్వం బీసీ గురుకులాలను పట్టించుకోకుండా గాలి కొదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసంపూర్తి గా నిలిచిపోయిన భవనాలకు నిధులు మంజూరు చేసిందన్నారు.గోనబావి, మడకశిర, రొద్దం, పులివెందుల సహా పలు ప్రాంతాల్లో ఉన్న గురుకులాల పనులు పున:ప్రారంభించామని, త్వరలోనే వాటిని పూర్తి చేసి బీసీ బిడ్డలకు అంకితం చేస్తామని తెలిపారు. బీసీ హాస్టళ్లలో 90,676 మంది విద్యార్థులు చదువుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హాస్టళ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సవిత తెలిపారు. సీఎస్ఆర్, డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్ ద్వారా హాస్టళ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న హాస్టళ్లను వేరే భవనాల్లోకి షిఫ్ట్ చేశామన్నారు. మరికొన్నింటిని గుర్తించామని, వాటిని కూడా త్వరలో షిఫ్ట్ చేస్తామని తెలిపారు. హాస్టళ్లలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్య ఇస్తున్నామని, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇనర్వర్టర్లు, దోమ తెరలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ విధానం ప్రవేశపెట్టి వార్డెన్లు, విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగు పరిచామన్నారు. హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణకు 1,291 మంది పారిశుధ్య సిబ్బందిని, 142 మంది కుక్, కమాటీలను నియమించామని తెలిపారు. 2026-27 బడ్జెట్ లో హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు కేటాయించామన్నారు. 2019-24 మధ్య ఆనాటి ప్రభుత్వం హాస్టళ్ల కనీస మరమ్మతులకు, వసతులకు నిధులు కూడా కల్పించలేదని మంత్రి సవిత తెలిపారు. రూ,.9.75 కోట్లతో భీమిలి బీసీ గురుకుల పాఠశాలకు అదనపు భవనం నిర్మిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ భవనానికి సంబంధించి అంచనాలు కూడా ఇప్పటికే రూపొందించామని, అనుమతులు రాగానే నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో భీమిలి ఎంజేపీ సహా 70 నుంచి 80 శాతం మేర అసంపూర్తి గా నిలిచిపోయిన ఎంజేపీ భవనాల నిర్మాణాల పూర్తికి కూటమి ప్రభుత్వం రూ.80 కోట్లు కేటాయించిందనాఆరు నెలల్లో ఈ ఎంజేపీ భవనాలను బీసీ బిడ్డలకు అంకితం చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు..

ఇది రాబోయే 24 గంటల్లో మొదట ఉత్తర-వాయువ్య దిశగా, ఆపై గంగానది పరివాహక పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్ మీదుగా వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. సగటు సముద్ర మట్టం వద్ద ఉన్న రుతుపవన ద్రోణి ఇప్పుడు ఫిరోజ్‌పూర్, ముజఫర్‌నగర్, బస్తీ, పాట్నాల గుండా.. పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌లోని తీరప్రాంతాలపై ఆనుకొని ఉన్న ప్రాంతాలు, వాయువ్య బంగాళాఖాతంపై ఉన్న వాయుగుండం కేంద్రం మీదుగా.. అక్కడి నుండి ఆగ్నేయంగా ఈశాన్య బంగాళాఖాతం వైపుగా ప్రయాణిస్తోంది.షియర్ జోన్ ఈ రోజు సుమారుగా 22ళీ ఉత్తర అక్షాంశం వెంబడి మధ్య, ఆనుకొని ఉన్న ఉత్తర భారతదేశం ద్వీపకల్ప ప్రాంతము మీదుగా సగటు సముద్ర మట్టానికి 3.1, 9.4 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది. వీటి ఫలితంగా ఎపి లో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలను అమరావతి వాతావరణ కేంద్రం విడుదల చేసింది. దీని ప్రకారం ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో రాబోయే మూడ్రోజుల పాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముందని అంచనా వేసింది. ఇక దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమలో కూడా రాబోయే మూడు రోజుల పాటు వానలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.

**తెలంగాణలో వర్షాలు..** రుతుపవన ద్రోణి ఈరోజుసగటు సముద్ర మట్టం వద్ద ఫిరోజ్‌పూర్, ముజఫర్‌నగర్, బస్తీ, పాట్నా, కోస్తా పశ్చిమ బెంగాల్, దానిని అనుకుని ఉన్న బంగ్లాదేశ్, వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో కేంద్రీకృతమైన వాయుగుండం కేంద్రం గుండా వెళ్లి అక్కడి నుండి ఆగ్నేయ దిశగా ఈశాన్య బంగాళాఖాతం వరకు కొనసాగుతోంది. షియర్ జోన్‌ఇప్పుడు సగటు సముద్ర మట్టానికి 3.1 మరియు 9.4 కిలోమీటర్ల ఎత్తు మధ్య, మధ్య, దానిని ఆనుకుని ఉన్న ఉత్తర ద్వీపకల్ప భారతదేశం మీదుగా దాదాపు 22ళీచీ అక్షాంశం వెంబడి కొనసాగుతోంది. దీని ప్రభావంతో తెలంగాణలో ఈరోజు, రేపు కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉందని హైదరాబద్ వాతావరణశాఖ తెలిపింది. ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. రాగల మూడు రోజుల్లో క్రింది స్థాయి ఉపరితల గాలుల వేగం 30 నుంచి 40 కి.మీ వరకు కొన్ని ప్రాంతాలలో కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

# ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలి

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎం నవీన్

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుతున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, ప్రజల కు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎం. నవీన్ అధికారులను ఆదేశం చారు.జిల్లా ఇంచార్జి కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీ లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి పి నీలకంఠేశ్వరరెడ్డి, దిశా పోలీస్ స్టేషన్ సీఐ వి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన అర్జీలు స్వీకరించారు. అనంత రం జిల్లా ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పీజీఆర్ఎస్లో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతున్నప్పటికీ, వివిధ శాఖల పరిధిలో ఇంకా పెండింగ్లో ఉన్న అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్, సర్వే సెటిల్మెంట్స్, వాటర్ వర్క్స్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, సివిల్ సప్లయిస్, రోడ్లు–భవనాలు, హౌసింగ్, ఇంజనీరింగ్, వ్యవసా యం, వైద్య తదితర శాఖల్లో పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఆగస్టు మాసం చివరి వారంలో కలెక్టర్ల సదస్సు జరగనున్న నేపథ్యంలో పీజీఆర్ఎస్ పెండింగ్ అర్జీలను మరింత వేగంగా పరిష్కరించాలని సూచించారు. గడువు దాటిన అర్జీలపై ప్రతిరోజూ ఉదయం సమీక్ష నిర్వహించి, ఎస్ఎల్ఏ దాటిన ఒక్క అర్జీ కూడా పెండింగ్లో లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ పరిధి లోనే పరిష్కరించగలిగే సాధారణ అర్జీలు కూడా పెండింగ్లో ఉండటం సరికాదన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను కేవలం ఎండార్స్ మెంట్ జారీ చేసి మూసివేయడం కాకుండా, సంబంధిత అధికారులు పిటిషనర్లతో నేరుగా మాట్లాడి సమస్య పరి ష్కారం సాధ్యమా? సాధ్యం కాకపోతే అందుకు గల కారణాలను స్పష్టంగా వివరించాలని ఆదేశం చారు. సమస్య పరిష్కారం కాకపోయినా, దానికి సంబంధించిన వివరాలను పిటిషనర్కు తెలియజేసి, వారి అభిప్రాయాన్ని నమోదు చేసిన అనంతరం నిబంధనల ప్రకారం అర్జీని క్లోజ్ చేయాలని సూచించారు.పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో ఎంక్వైరీ రిపోర్టులు, యాక్షన్ టేకెన్ రిపోర్టులు, ప్రీ–విజిట్, పోస్ట్–విజిట్ ఫోటోలు తదితర ఆధారాలను సక్రమంగా అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజలకు వాస్తవంగా ప్రయో జనం చేకూరిందా లేదా అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుని మాత్రమే అర్జీలను పరిష్కరించినట్లుగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. అర్జీలలో కొన్ని: కోడూరు మండలం, జరుగువానిపాలెం గ్రామంలోని రక్షిత మంచినీటి చెరువును పూడిక తీయించి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు పనిచేయని ఫిల్టర్ బెడ్లను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరారు. ఇతర గ్రామాల పశువులు చెరువులోకి ప్రవేశించి నీటిని కలుషితం చేస్తున్నందున ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. అలాగే మంచినీటి ట్యాంక్కు సంబంధించిన విరిగిన ఇనుప మెట్లను మరమ్మతు చేసి, ట్యాంక్ను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని డి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. తోట్లవల్లూరు మండలం, వల్లూరుపాలెం గ్రామంలోని జనావాసాల మధ్య



డైరీఫామ్ ఏర్పాటు చేస్తున్నందున దానిని నిలిపివేయాలని గ్రామస్థులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం సమర్పించారు. డైరీఫామ్ వల్ల మురుగు వాసన, వ్యర్థాల కారణంగా ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత గ్రామ పంచాయతీ, రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి, ఏ.పి.ఆర్.డి.ఏ అనుమతులు లేకుండానే ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డైరీఫామ్ ఏర్పాటును తక్షణమే నిలిపివేయాలని అర్జీదారు గొట్టిపాటి వాణి తదితరులు జిల్లా కలెక్టర్ను కోరారు.* బంటుమిల్లి మండలం, సాతులూరు గ్రామ రైతులు సాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. బంటుమిల్లి ప్రధాన కాలువ నుంచి ఓల్డ్ అర్ధమూరు పంట కాలువకు తూము ఏర్పాటు చేయకపోవడంతో సుమారు 60 ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. ఆ ప్రాంతంలో త్వరలో కొత్తగా నిర్మించనున్న వంతెన నిర్మాణంతో బ్రాంచి కాలువ తూము పూడుకుపోతుందని పేర్కొన్నారు. తూము ఏర్పాటు కోసం బంటుమిల్లి డీసీ ఆధ్వర్యంలో తీర్మానం ఆమోదించినప్పటికీ, కొంతమంది అడ్డంకులు సృష్టిస్తూ అసత్య ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో విచారణ జరిపి, సాగునీటి కోసం తూము నిర్మాణం చేపట్టాలని గ్రామానికి చెందిన దూళిపాళ్ల వనశ్యామ్ తదితర రైతులు కోరారు.కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, ఎల్డిఎం రవీంద్రారెడ్డి, మత్స్య శాఖ అధికారి అయ్యా నాగరాజా, ఐసిడిఎస్ పిడి ఐ విమల, వ్యవసాయ శాఖ జేడి జ్యోతి రమణి, డిపిఓ ఎం ధనలక్ష్మి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి ఎల్ దయాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, సర్వే ఏడి లక్ష్మణరావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ బాబు, డ్వామా పీడీ ఎన్ శివప్రసాద్ యాదవ్, మార్కెటింగ్ ఏడి నిత్యానంద్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## మహిళా న్యాయవాదులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

### ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ

మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి

మహిళా న్యాయవాదులు సమాజంలో మరింతగా ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ కాంక్షించారు. యువ న్యాయవాది గద్దం విజయలక్ష్మి, లంకిశెట్టి బాలాజీ జూనియర్గా న్యాయవాద వృత్తిలోకి అరంగేట్రం చేసిన సందర్భంగా లంకిశెట్టి బాలాజీ - వనజ పుణ్య దంపతుల ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ... సమాజంలో పేదవారిపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమ కేసులు, దాడులను స్వయంగా చూసి న్యాయవాది కావాలనే కాంక్ష తనలో బలంగా కలిగిందని తెలిపారు. పట్టుదల, కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు న్యాయవాదులుగా, న్యాయమూర్తులుగా సమాజానికి రక్షణగా నిలుస్తున్నారని కొనియాడారు. పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించి సమాజానికి మనవంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు.సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, చట్టానికి ఎవరూ చుట్టాలు కారని వ్యాఖ్యానించారు. చట్టాన్ని గౌరవించే వారికి అది రక్షణగా నిలుస్తుందని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు శిక్షార్హులేనని పేర్కొన్నారు.భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామం నుండి రాజ్యాంగ రచన వరకు న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమైనదని బాలాజీ గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని యువ న్యాయవాదులు ముందుకు సాగాలని విజయలక్ష్మికి సూచిస్తూ ఆశీస్సులు అందజేశారు.తనకు మార్గదర్శనం చేస్తూ ఆశీస్సులు అందించిన బాలాజీ - వనజ దంపతులకు యువ న్యాయవాది గద్దం విజయలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కృష్ణా జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎస్పీ ప్రత్యేక చొరవ

### జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీ కోసం" కార్యక్రమం

### బాధితుల నుండి 55 ఫిర్యాదుల స్వీకరణ

### తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కృష్ణా జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీ కోసం" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఎస్పీ నేరుగా అర్జీలను స్వీకరించి, వారి బాధలను సావధానంగా విన్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, బాధితులకు చట్టపరమైన న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, న్యాయం కోసం ఆశ్రయించే ప్రతి ఒక్కరి సమస్యను నిష్పక్షపాతంగా విచారించి పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ వ్యవస్థ ప్రధాన లక్ష్యమని, "మీ కోసం" కార్యక్రమాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

'మీ కోసం'కు వెల్లువెత్తిన ఫిర్యాదులు – కొన్ని ముఖ్యమైనవి:ఈ కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు రాగా, అందులో పలు తీవ్రమైన కుటుంబ, ఆస్తి వివాదాలు వెలుగుచూశాయి.

అన్నదమ్ముల ఆస్తి తగవు: తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన ఆస్తిలో తనకు దక్కాల్సిన వాటాను రానివ్వకుండా సొంత తమ్ముడే ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, తనకు న్యాయం చేయాలని కూచిపూడికి చెందిన వివేక్ ఎస్పీ కి విన్నవించుకున్నాడు.

అదనపు కట్నం వేధింపులు: వివాహమై ఐదేళ్లు గడుస్తున్నా అదనపు కట్నం తేకపోతే విడాకులు ఇస్తానని భర్త తీవ్రంగా వేధిస్తున్నాడని గుడివాడకు చెందిన జ్యోతి అనే వివాహిత కన్నీటిపర్యంతమై ఫిర్యాదు చేసింది.

భర్త మృతి చెందిన మహిళకు అన్యాయం: తోట్లవల్లూరుకు చెందిన ప్రసన్న అనే మహిళ, ఇటీవల తన భర్త అనారోగ్యంతో మరణించగా, అత్తింటివారు మరియు ఆడపడుచు కలిసి తానను ఇల్లు ఖాళీ చేయించి బయటకు పంపేందుకు యత్నిస్తున్నారని వాపోయింది. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టినా ఫలితం లేకపోవడంతో పోలీస్ శాఖను ఆశ్రయించినట్లు తెలిపింది.

వయోవృద్ధులపై కన్నపిల్లల నిర్లక్ష్యం: చల్లపల్లికి చెందిన 82 ఏళ్ల వృద్ధుడు రాములు ఎస్పీ ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు. వయోభారంతో ఉన్న తమ దంపతులను ఇద్దరు కుమారులు కంటికి రెప్పలా చూసుకోవాల్సి పోయి, తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.సమస్యల తీవ్రతను బట్టి క్షేత్రస్థాయి అధికారులకు తక్షణ విచారణ నివేదికలు అందించాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

## సేవ్' వైద్యుల మహత్తర విజయం 60 ఏళ్ల వ్యక్తికి అరుదైన శస్త్రచికిత్స

### సాధారణ 'కళ్లు తిరగడం' వెనుక దాగున్న తీవ్ర అనారోగ్యం లభ్యం3 గంటలపాటు శ్రమించి చెవి



### ఎముకలు, కర్ణభేరి పునర్నిర్మించిన ENT నిపుణులుపక్షవాతం, మెదడుకు ముప్పు తప్పుకొని రోగి పూర్తి సురక్షితం

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

సాధారణంగా కళ్లు తిరుగుతున్నాయంటే పని ఒత్తిడో, బలహీనతో అనుకోవడం సహజం. కానీ, ఓ 60 ఏళ్ల వ్యక్తికి ఎదురైన ఆ సమస్య వెనుక తీవ్రమైన అనారోగ్యం దాగి ఉందని గ్రహించిన 'సేవ్' ఆసుపత్రి వైద్యులు, ఆధునిక సాంకేతికతతో అరుదైన శస్త్రచికిత్స చేసి అతనికి నూతన జీవితాన్ని ప్రసాదించారు. సవాలుగా మారిన కేస్ వివరాలు:నగరానికి చెందిన సదరు వ్యక్తి తీవ్రమైన కళ్లు తిరిగే సమస్యతో సేవ్ ఆసుపత్రిలోని ఈఎన్టీ (ENT) విభాగాన్ని సంప్రదించారు. అక్కడి సీనియర్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ వేము సందీప్ రోగికి సమగ్ర పరీక్షలు నిర్వహించగా, వైద్య ప్రపంచంలో అత్యంత క్లిష్టమైనదిగా భావించే 'కొలెస్టేటోమా' (Cholesteatoma) అనే తీవ్ర చెవి వ్యాధి బయటపడింది.ఈ ఇన్ఫెక్షన్ వల్ల రోగి చెవిలోని చిన్న ఎముకలు దెబ్బతినడంతో పాటు, సమతుల్యతను కాపాడే అర్ధవృత్తాకార నాళం (Semicircular Canal) మరియు ముఖ నాడి ప్రభావితమయ్యాయి. సకాలంలో స్పందించకపోతే ముఖానికి పక్షవాతం రావడం, ఇన్ఫెక్షన్ మెదడుకు పాకి ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉండేది.3 గంటలపాటు సాగిన క్లిష్టమైన ఆపరేషన్:పరిస్థితి తీవ్రతను గుర్తించిన డాక్టర్ వేము సందీప్ ఆధ్వర్యంలోని వైద్య బృందం, అధునాతన వైద్య పరిజ్ఞానంతో సుమారు మూడు గంటల పాటు అత్యంత జాగ్రత్తగా శస్త్రచికిత్స నిర్వహించింది.దెబ్బతిన్న చెవి నిర్మాణాలను, ఇన్ఫెక్షన్ సోకిన భాగాలను పూర్తిగా తొలగించారు.అధునాతన విధానాల ద్వారా కర్ణభేరి (Eardrum) ని, దెబ్బతిన్న చెవి ఎముకల నిర్మాణాన్ని పునర్నిర్మించారు (Reconstruction).చెవి మార్గాన్ని పునరుద్ధరించి, వినికిడి మరియు శరీర సమతుల్యత దెబ్బతినకుండా కాపాడారు.రోగి క్షేమం – ఆసుపత్రి యజమాన్యం హర్షం:శస్త్రచికిత్స అనంతరం సేవ్ ఆసుపత్రి నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రధాన వైద్యులు మరియు డాక్టర్ సందీప్ మాట్లాడారు. "కళ్లు తిరగడం అనే చిన్న సమస్యగా వదిలేయకుండా ముందే గుర్తించి, సరైన సమయంలో ఆధునిక పరిజ్ఞానంతో ఆపరేషన్ చేయడం వల్ల పెద్ద ప్రమాదాన్ని నివారించగలిగాం" అని వారు తెలిపారు.ప్రస్తుతం రోగి పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటున్నారని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని స్పష్టం చేశారు. అరుదైన ఈ శస్త్రచికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ వేము సందీప్, వారి వైద్య బృందాన్ని సేవ్ ఆసుపత్రి యాజమాన్యం మరియు రోగి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.



## వైజెఆర్ డిఎమ్ఎస్ ఇంజనీరింగ్ కాలేజీలో "ఫ్రమ్ ప్రాంప్ట్ టు ప్రొడక్షన్" వర్క్‌షాప్ ప్రారంభం



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక వైజెఆర్ డిఎమ్ఎస్ ఇంజనీరింగ్ కాలేజీ (YJR DMS College of Engineering) లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (CSE) విభాగం ఆధ్వర్యంలో, 'DaSethuAI' మరియు 'Code craft' సంస్థల సహకారంతో "From Prompt to Production" అనే థీమ్తో మూడు రోజుల ప్రత్యేక వర్క్‌షాప్‌ను సోమవారం అత్యంత ఘనంగా ప్రారంభించారు.ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు ప్రాంప్ట్ ఇంజనీరింగ్ (Prompt Engineering), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), జనరేటివ్ ఏఐ (Generative AI) మరియు n8n ఆటోమేషన్‌పై ప్రాక్టికల్ అవగాహన కల్పించనున్నారు. రంగంలోకి ఐటీ దిగ్గజాలు - విద్యార్థులకు శిక్షణఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో పరిశ్రమలో దశాబ్దాల అనుభవం ఉన్న ప్రముఖ ఐటీ నిపుణులు విద్యార్థులకు స్వయంగా శిక్షణ ఇవ్వనున్నారు: సురేష్ కుమార్ చెరుకూరి: Co-Founder of Codecraft Pvt. Ltd. (18 ప్లస్ సంవ త్సరాల ఐటీ అనుభవం) మనోజ్ దాసరి: Strategic Cyber Security & Technology Leader (20 సంవత్సరాల ఐటీ అనుభవం) సతీష్ చలాది: UiPath, Power Automate, n8n, Generative AI మరియు AI-Powered Automation ఎక్స్‌పర్ట్ (16 ప్లస్ సంవత్సరాల ఐటీ అనుభవం)ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రారంభంఈ కార్యక్రమాన్ని కళాశాల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (COO) శ్రీ వీరమాచనేని కిరణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ T. రవికుమార్, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ సయ్యద్ సాదత్ అలీ, మరియు ఏఐఎమ్ఎల్ (AIML) విభాగాధిపతి ప్రొఫెసర్ N. సుష్మ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు.లక్ష్యం: 'AI-Ready' & 'Industry-Ready' ఇంజనీర్లు మూడు రోజుల పాటు సాగే ఈ శిక్షణలో సీఎస్ఈ విద్యార్థులు క్రింది అంశాలపై ప్రాక్టికల్‌గా నేర్చుకోనున్నారు:ప్రాంప్ట్ నుండి ఏఐ సొల్యూషన్ రూపకల్పన (Prompt to AI Solution)ఏఐ నుండి ఆటోమేషన్ (AI to Automation)n8n వర్క్‌ఫ్లోస్ ద్వారా ప్రొడక్షన్ స్థాయి ఆటోమేషన్ (Automation to Production)విద్యార్థులను కేవలం థియరీ పరిజ్ఞానానికే పరిమితం చేయ కుండా, ప్రస్తుత ఐటీ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా "AI-Ready" మరియు "Industry-Ready" ప్రొఫెషనల్స్‌గా తీర్చిదిద్దడమే ఈ వర్క్‌షాప్ యొక్క ముఖ్య ఉద్దేశమని కళాశాల యాజమాన్యం మరియు నిర్వాహకులు తెలిపారు.

# మచిలీపట్నంలో 70వ ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ వేడుకలు



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (APUWJ) 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లు సోమవారం పండగ వాతావరణంలో అత్యంత వైభవంగా జరిగా యి. జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, జర్నలి స్టు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 69 ఏళ్ల ప్రాతినిధ్య ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని, విజయవంతంగా 70వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ తరుణంలో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, తి య్యని స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.జేసీకి వినతి ప త్రం – సానుకూల స్పందనవేడుకల అనంతరం జిల్లా కన్వీనర్ రమే ష్ బాబు నాయక త్వం లో యూనియన్ ప్రతినిధి బృం దం జిల్లా జాయింట్ కలెక్టర్ (JC) నవీన్ను కలిసి జర్నలిస్టుల దీర్ఘకా లిక సమస్యలపై ప్రత్యేక వినతిపత్రాన్ని అందజేశారు.ఇళ్ల స్థలాల పం పిణీ: అర్హత కలిగిన పాత్రికేయులందరికీ త్వరితగతిన ఇళ్ల స్థలాలు అందేలా చొరవ చూపాలి.జర్నలిస్టు పెన్షన్లు: ఇతర రాష్ట్రాల తరహా లోనే ఆంధ్రప్రదేశ్‌లోనూ సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం దృ ష్టికి తీసుకెళ్లాలి.జర్నలిస్టుల రక్షణ: క్షేత్రస్థాయిలో విధినిర్వహణలో ఉన్న విలేకరులపై జరుగు తున్న దాడులను అరికట్టేలా కఠిన చర్యలు తీసుకోవాలి.జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న ఈ కీలక డిమాండ్లపై జాయింట్ కలెక్టర్ సానుకూలం గా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసు కుంటా మని హామీ ఇచ్చారు.సీనియర్ పాత్రికేయులకు ఘన సన్మానం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాజ శ్రేయ స్సు కోసం సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్టులను జేసీ నవీన్ చేతుల మీదుగా, కన్వీనర్ రమేష్ బాబు సమక్షంలో ఘనంగా సత్కరించారు. అంబటి శేషుబాబుమచిలీప ట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పి. జాషువాఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ & అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ ,జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పోరాటంలో యూనియన్ ఐక్యతను చాటుతూ ఈ వేడుకల్లో APU WJ ప్రతినిధులు పైడిపాముల అశోక్ కుమార్, కిషోర్, కృష్ణ చైతన్య, రమణ, గణేష్, సురేష్, రామకృష్ణ, రఫీ, సన్నీ, లీలా ప్రసాద్, మహేష్, మురళి, శర్మ, శ్రీనివాసరావు, షరీఫ్, శశి పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 18 ఆగస్టు 2026

# ఘనంగా ప్రపంచ వయో వృద్ధుల కోరికల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

స్థానిక సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రత్నం, ప్రధాన కార్యదర్శి జి ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ప్రపంచ వయో వృద్ధుల కోరికల దినోత్సవం గా సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వృద్ధుల సంక్షేమం మరియు వారికి ఆస్తి, ప్రాణ రక్షణకు, నిరాధనకు గురికాకుండా ప్రశాంత జీవనం గడుపుటకు తగిన నిధులు కేటాయించవలసినదిగా కోరుతూ..పట్టణం వీధిల్లో నినాదాలుచేస్తూ..ఊరేగింపుగా తహసీల్దార్ కార్యాలయం వచ్చితహసీల్దార్ యడ్ల దుర్గాకిశోర్ ద్వారా ముఖ్యమంత్రి వర్యులకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రత్నం మాట్లాడుతూ...ఆంధ్ర ప్రదేశ్ లో 60 సంవత్సరములు పై బడిన వారు సుమారు 60 లక్షలు మంది వున్నారని,వారిలో 60% మంది గ్రామీణ ప్రాంతాల్లో తగిన ఆహారము, ఆరోగ్యము, ఆవాసము, ఆదరణ, రక్షణ లేక, హీనాతిహీనంగా దుర్భరమైనజీవితంగడుపుతున్నారని, 40 సంవత్సరాలు వివిధ వృత్తులలో పనిచేసి దేశానికీ సమాజానికి హితోదిక సేవలు అందించి, చివరిదశలో పిల్లలు, సమాజం లో నిర్లక్ష్యానికి, నిరాధరణకు గురవుతున్న వృద్ధులకు కేంద్ర ప్రభుత్వం 2007 లో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టము,రాష్ట్ర ప్రభుత్వము 2011 లో, తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ నియమావళి జారిచేసినా.అమలకు తగిననిధులు, సిబ్బంది లేనందున చట్టం, అమలు చాలా నిరాశజనకంగా ఉంటున్నదని,రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు 4000/- పెంక్షన్ ఇచ్చినా, కేంద్ర




ప్రభుత్వం 1999 వయో వృద్ధుల జాతీయ విధానము ద్వారా ఆరోగ్యం, సంరక్షణ కొరకు కొంత కృషి చేసినా,ఐక్యరాజ్య సమితి ప్రపంచవయోవృద్ధులకోరికల దినోత్సవం ఆగస్టు16 అని ఆదేశించినా.. సమాజంలో వృద్ధుల సంక్షేమం పట్ల అవగాహన, అమలు లోపం వల్ల ప్రతీఏటా ప్రభుత్వాలకు వినతిపత్రాలు సమర్పిస్తూనేఉన్నామని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వంగా నరసింహారావు కోశాధికారి డా. పేరిచర్ల సత్య ప్రతాప్ రాజు, అడ్డాల వాసుదేవ రావు,డి.రామకృష్ణం రాజు,ముక్కు బాబు కలిదిండి వెంకటపతి వర్మ,పెనుగొండ సూర్య నారాయణ, రాయి సూరిబాబు, పుత్సల నాగలింగేశ్వరరావు,సలాది సత్య నారాయణ మూర్తి, యర్రమిల్లి నరసింహా రావు (వై ఎన్ ఆర్ ) కానూరి ప్రభాకర్ (జిబాబు), కంచి సత్యనారాయణ, కంచర్లగౌరి, ముచ్చర్ల ప్రసాద్, గెద్దాడ పనీంద్రుడు, విదుర్గా పాలేశ్వరి,మండెలపెద్ద,ఎస్సీసీవెంకట్రావు,మానెంగణేశ్వరరావు,గుణ్ణం రాంబాబు, వంగా శేషారావు, నిమ్మల నాగమల్లేశ్వరరావు, గోడి మోహన రావు, శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు పొందిన అధికారులకు సన్మానం.



ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

వేలేరుపాడు మండలానికి చెందిన పలువురు అధికారులకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంత్రి పార్థసారథి,జిల్లా కలెక్టర్, ఎస్పీల సమక్షంలో ఏలూరులో అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరిని సోమవారం వేలేరుపాడు మండల జనసైనికులు శాలువాలతో సన్మానించారు. తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీహరి, వైద్యాధికారిణి ఆశా ప్రవీణ, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్ చంద్ర, సెక్రటరీ దావీదులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షుడు గణేష్ల ఆదినారాయణ, నాయకులు పొట్ల మోహన్ దొర,మాచర్ల వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి సుధాకర్, కొవ్వాల క్రాంతి కుమార్‌లు ఉన్నారు.

## వేలేరుపాడు మండలంలో రహదారుల అభివృద్ధికి కార్యరూపం

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలలో రహదారుల అభివృద్ధికి అంచనాలు తయారు చేసి సంబంధిత శాఖల అధికారులకు నివేదికలు అందజేయటం జరిగింది. ఇందులో ముఖ్యంగా చెరువు గొలగూడెం టూ తెల్లపల్లి 3.6 కిలోమీటర్లుకి,ఆర్ అండ్ బి రోడ్డు నుశీచి ఉదయ నగర్ కి రెండు కిలోమీటర్ల కి, ఆర్ అండ్ బి రోడ్డు టు జీడిగింపు వయా రామవరం రోడ్డుకి, ఆర్ అండ్ బి రోడ్డు వసంతవాడ నుంచి సోందే గొల్లగూడెంకి,ఆర్ అండ్ బి రోడ్డు భూదేవి పేట నుంచి వసంతవాడ కు అంచనాలు తయారు చేసి ఎంపీ,ఎమ్మెల్యేల సిఫారసు లెటర్ లతో సంబంధిత శాఖల అధికారులకు నివేదికలు అందజేయడం జరిగిందని తెలుగుదేశం మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ ఒక ప్రకటనలో తెలియపరిచారు. ఈ రహదారులన్నీ బురదమయంగా మారి అటుగా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ఈ పనులన్నీ మంజూరు కాగలవని, తక్షణం రహదారుల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పోలీసు లక్ష్యం

-అదనపు ఎస్పీ వై ప్రసాదరావు.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



ప్రజల సమస్యలను త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కరించడమే మా లక్ష్యం అని అదనపు ఎస్పి (అడ్మిన్ ) వై ప్రసాదరావు అన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ వై. ప్రసాద్ రావు జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులను నేరుగా కలుసుకుని వారి అర్జీలను స్వీకరిం చారు. అధికారులు ప్రతి ఒక్కరి సమస్యను సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆదనపు ఎస్పీ అడ్మిన్ వై ప్రసాద్ రావు మాట్లాడుతూ, జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి, బాధితులకు త్వరిత గతిన న్యాయం అందేలా చర్యలు తీసుకుంటాం. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం మా బాధ్యత అని స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం నూతన కార్యాలయం ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం నూతన కార్యాలయం విజయవాడ కానూరు లో ప్రారంభం అయ్యింది. సంఘ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చేతులమీదుగాప్రారంభించారు. ఈ మేరకు అయన స్థానిక విలేకరుల కు తెలి పారు. ఈకార్యక్రమములో ,ఉపాధ్యక్షులు ఈదర యశ్వంత్,కోశాధికారి మధుసూదన రావు మరియు సభ్యులు సత్తిబాబు రాజు,బోసు రాజు,వెంకట రాజు, నాని,సజ్జా బుజ్జి,సతీష్, ఆనంద గజపతి రాజు,కృష్ణశ్రీ,రామలింగ రాజు, సిరిగినీడి మణి కుమార్,కోనసీమ జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.

## దాతల చేయూతతో జ్యోతికి కొత్త అడుగు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



దాతల దాతృత్వంతో అందించే విరాళాల వల్లే స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని సువెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జాస్తి వెంకట్ అన్నారు. గొల్లపూడికి చెందిన విశ్రాంత బ్యాంకు అధికారి అడుసుమిల్లి ప్రతాప్ కుమార్ తన తల్లిదండ్రులు అడుసుమిల్లి జానకీరామయ్య, రాజరాజేశ్వరి జ్ఞాపకార్థం అందించిన విరాళంతో తోటపల్లిలోని హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో మచిలీపట్నానికి చెందిన అయ్యంకి జ్యోతికి కృత్రిమ కాలును అందజేశారు. దాతల సహకారంతో అవసరమైన వారికి కృత్రిమ అవయవా లను అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని జాస్తి వెంకట్ తెలిపారు. కార్యక్రమం లో హీల్ డైరెక్టర్లు మలినేని రంగప్రసాద్, యార్లగడ్డ చౌదరి, యలమంచిలి చలపతిరావు, హీల్ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజంలో సమస్యలు పరిష్కరించుటలో పాత్రికేయుల సేవలు ప్రశంసనీయం

### మున్సిపల్ కమిషనర్ దొడ్డ రవికుమార్.



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

సమాజంలో సమస్యలు పరిష్కరించుటలో పాత్రికేయుల సేవలు ప్రశంస నీయం అని మున్సిపల్ కమిషనర్ దొడ్డ రవికుమార్ అన్నారు.రోటరీ క్లబ్ పాలకొల్లు ఆధ్వర్యంలో. ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్. (ఏపీయూడబ్ల్యూజే) 70 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులు కాగిత సూర్యనారాయణ. గోపరాజు శేష సాయి సత్యనారాయణ( గోపి.) పోలిశెట్టి వెంకటేశ్వరరావు. బల్ల వీర వెంకట సత్యనారాయణ లను రోటరీ అధ్యక్షులు గుడా ల హరిబాబు. రోటరీ జిల్లా జాయింట్ సెక్రెటరీ ముత్యాల శ్రీనివాస్, చిన్న పత్రికలు సంఘ జిల్లా అధ్యక్షులు కాగిత సూర్య నారాయణ లను సత్కరించారు.

ఈ సందర్భంగా గుడాల హరిబాబు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి వరకు సమాజంలో ఉన్న సమస్యలను పరిష్కరించుటలో ఎప్పటికప్పుడు అటు ప్రజలకు ఇటు ప్రజా ప్రతినిధులకు.ధికారులకు చేరవేయుటలో ముందుంటున్నారని వీరి సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ముత్యాల శ్రీనివాస్ పాలకొల్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విన్నకోట వెంకటరమణ. కార్యదర్శి ఎం ఎన్ వి సాంబశివరావు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి శ్రీనివాస్ కిసత్కారం.



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

"పాలకొల్లు సబ్ ట్రెజరీ అధికారిగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి విశిష్ట సేవలు అందిస్తున్న వి.ఎస్.ఎస్. శ్రీనివాస్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ సేవల్లో నిబద్ధత, నిజాయితీ, సమర్థతతో విధులు నిర్వహిస్తూ సబ్ ట్రెజరీ కార్యాలయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో వి.ఎస్.ఎస్. శ్రీనివాస్ చేస్తున్న కృషిని ఎస్ టీ యు పాలకొల్లు పట్టణ శాఖ అధ్యక్షులు భవానీ ప్రసాద్ రాయపూడి. ప్రధాన కార్యదర్శి డి. రాజకుమార్ తరపున కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ సభ్యులు ఈ.రమాదేవి, డి.రాంబాబు,కే. వెంకటేశ్వర రావు,ఎం .విక్రాంత్ విజయ్,ఏ.చల్లారావు,ఆ.వెంకటేశ్వర రావు,జి . శ్రీనివాస్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన

# అర్జీలు పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులుపై చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.

ఏలూరు, జిల్లా కలెక్టరేటు గోదావరీసమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ (మీ కోసం) కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ,అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఎస్సీ కార్పొరేషన్ ఇడి



యం.ముక్కంటి లు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ధరఖాస్తులు పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించ వద్దని, కొంతమంది అధికారులు క్రింద స్థాయి సిబ్బంది దగ్గరకు పంపిస్తున్నారని, కొందరు నాపరిధి లోనిది కాదని సమాధానం చెబుతున్నారని ఇది క్షమించరాని నేరమని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అర్జీదారుని వద్దకు వెళ్ళి వారితో ఫ్రెండ్లీగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలని అన్నారు.

ధరఖాస్తులు పరిష్కారంలో అర్జీదారులు నుండి ఒక్కఫిర్యాదు వచ్చినా సంబంధిత అధికారులుపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ చైర్మన్, ఎండీని కలిసిన రెడ్డి అప్పలనాయుడు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయవాడ ప్రధాన కార్యాలయంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, వైస్ చైర్మన్ ఀ ఎండీ ఎన్. బాలసుబ్రహ్మణ్యంను విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు, నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయవాడ జోన్ పరిధిలో ఆర్టీసీకి సంబంధించిన పలు సమస్యలను రెడ్డి అప్పలనాయుడు చైర్మన్, ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టీసీ కార్మికులు యార్లగడ్డ సీతారామయ్య, వేముల కృష్ణారావు, అంకెం అమర్‌నాథ్ తదితరులు కూడా తమ సమస్యలను వివరించారు. కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎండీ బాలసుబ్రహ్మణ్యం హామీ ఇచ్చారు.

## చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలి ఏపీ రైతు సంఘం

ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి


లింగపాలెం మండల కమిటీ డిమాండ్ రాష్ట్ర పిలుపులో భాగంగా రైతు సంఘం ఆధ్వర్యం లో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు డి రంగనాథ్ మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలని రైతాంగం ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కార్డులు ఇచ్చిన వారికి



బ్యాంకు రుణాలు ఇవ్వాలని ఎరువుల ధరలు తగ్గించాలని ఎల్ ని వో ప్రభావం వలన నష్టపోయిన రైతులను గుర్తించి సర్వేనెంబర్ యూనిట్ గా నష్టపరిహారం చెల్లించాలని రైతులకు సబ్సిడీ ప్రభుత్వమే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

మొక్కజొన్న పంట వేసేటప్పుడు కంపెనీ ప్రతినిధులు వ్యవసాయ అధికారుల వద్ద కంపెనీ పేరు ఏ ప్రాంతంలో ఇస్తున్నారు అనేది నమోదు చేయించుకోవాలని దీనికి వ్యవసాయ అధికారులు చొరవ చూపాలని సూచించారు రైతు సంఘం నాయకులు తక్కిలపాటి ప్రసాద్ రావు ఆచంట నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ యొక్క ఆవశ్యకత మరియు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం కేవలం ట్రాఫిక్ నిబంధనల అమలు కోసం మాత్రమే కాకుండా, ప్రమాద సమయంలో ప్రాణాలను రక్షించుకునేందుకు అత్యంత కీలకమైన భద్రతా చర్య అని వివరించడం జరిగింది. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించి, హెల్మెట్‌ను సరిగ్గా బిగించుకోవాలని సూచించారు. అలాగే అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని, రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. "హెల్మెట్ ధరించండి – మీ ప్రాణాలను కాపాడుకోండి" అనే సందేశంతో వాహనదారులకు అవగాహన కల్పించారు

# అంగన్వాడీలో అవినీతి దందా..?

- ఇద్దరు పిల్లలు.. 8 మందికి హాజరు
- స్టాక్ కిట్స్‌కు లెక్కలు లేవు
- సూపర్వైజర్‌కు తెలుసంటున్న టీచర్

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

కామవరపుకోట మండలం రత్నగిరి నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంపై వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా విజిలెన్స్ సభ్యుడు కారే సల్మాన్ రాజ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో అంగన్వాడీ కేంద్రంలో ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండగా.. హాజరు రిజిస్టర్‌లో మాత్రం 8 మంది పిల్లలకు హాజరు నమోదు చేసినట్లు గుర్తించారు. దీనిపై అంగన్వాడీ టీచర్‌ను ప్రశ్నించగా, ఈ విషయం సూపర్వైజర్‌కు తెలుసని చెప్పినట్లు తనిఖీల సందర్భంగా వెల్లడైంది. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన స్టాక్ కిట్స్ ఎక్కడ ఉన్నాయంటూ ప్రశ్నించగా.. అందరికీ ఇచ్చేశామని టీచర్ సమాధానం ఇచ్చారు.



అయితే, ఎవరెవరికి పంపిణీ చేశారో రిజిస్టర్‌లో చూపించాలని అడగగా.. లబ్ధిదారుల సంతకాలు లేవని చెప్పడం గమనార్హం. ఇద్దరు పిల్లలు మాత్రమే ఉన్న కేంద్రంలో 8 మందికి హాజరు నమోదు చేయడం, స్టాక్ కిట్స్ పంపిణీకి సంబంధించిన రికార్డులు, సంతకాలు లేకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం చిన్నారుల కోసం కేటాయిస్తున్న నిధులు, పౌష్టికాహారం, కిట్స్ సక్రమంగా లబ్ధిదారులకు చేరుతున్నాయా? లేక పక్కదారి పడుతున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో సూపర్వైజర్ పాత్రపై కూడా పూర్తిస్థాయిలో విచారణ జరపాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ వర్గాలు, స్థానికులు కోరుతున్నారు.

## కామవరపుకోటలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలి

### తహసీల్దారుకు ఏపీయూడబ్ల్యూజే వినతి

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 70వ ఏట ప్రవేశిస్తున్న సందర్భంగా జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ జి. ఎలీషా, ఎంపీడీఓ అమీర్ షరీఫ్‌లకు సోమవారం తహిషిల్దార్ కార్యాలయంలో మండలంలోని ప్రెస్ క్లబ్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దాసి భూషణం మాట్లాడుతూ... కామవరపుకోట పంచాయతీ పరిధిలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తక్షణమే స్థలాన్ని కేటాయించాలని అధికారులను కోరారు. అలాగే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జనరల్ సెక్రటరీ వుస్సే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, హెల్త్ స్కీమ్ లో ఎదురవుతున్న సమస్యల నివారణకు త్రైపాక్షిక



పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వయసు మళ్లిన పాత్రికేయులకు గౌరవప్రదమైన జీవితాన్ని ఇచ్చేందుకు పాత్రికేయ పింఛను పథకాన్ని ప్రారంభించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సంఘం మండలం ఉపాధ్యక్షుడు రొక్కం సత్యనారాయణ,వీరమల్ల మధుసూదన్ రావు, ఒడ్డేపల్లి అభిషేక్, అద్దంకి తులసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉద్యోగులకు సంక్షేమ పథకాలను వర్తింపు చేయాలి

## ప్రభుత్వాన్ని కోరిన నూజివీడు బిజెపి

**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ దివ్యాంగుల ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని భారతీయ జనతా పార్టీ జనతా వారధి నియోజకవర్గ కన్వీనర్ ,పార్టీ సీనియర్ నాయకులు మల్లెపూడి రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం ఆయన మాట్లాడుతూ నూజివీడు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పార్టీ నాయకులతో సబ్ కలెక్టర్ వినూత్న గారిని కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందచేశారు.ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీస్ (ఏ పి సి ఓ ఎస్ )ద్వారా ఉద్యోగం పొందిన దివ్యాంగులకు వచ్చే జీతం వారి కుటుంబపోషణకే సరిపోవడంలేదని విద్యా వైద్య ఇతర అవసరాలకు అప్పులు చేయాల్సిన పరిస్థితిలో దివ్యాంగులు ఉద్యోగులు కొట్టుమిట్టాడుతున్నారని రాజశేఖర్ పేర్కొన్నారు.శారీరక వైకల్యం తో పాటు మానసిక వత్తిడిని తట్టుకుని ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్న దివ్యాంగులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఇటీవల ప్రభుత్వం పెద్దమనస్సుతో ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు తల్లికి వందనం పథకం వర్తింప చేయటం హర్షణీయమన్నారు.ఇందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు .అదే విధంగా దివ్యాంగ ఉద్యోగులకు సైతం



తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలను వర్తింప చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి న్యాయం చేయాలని మల్లెపూడి రాజశేఖర్ కోరారు.పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు పట్టణంలో పబ్లిక్ టాయిలెట్స్ ఆవశ్యకత గురుంచి మరోమారు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే కార్యాచరణ చేపట్టి సాధ్యమైనంత త్వరలో వాటి నిర్మాణం చేపడతామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు రాజశేఖర్ తెలిపారు 22 ఏ నుంచి మిహాయింపురామయమ్మారావు పేట ప్రాంత పరిధిలో ఇండ్ల స్థలాలను 22ఏ నుంచి మినహాయించాలని సబ్ కలెక్టర్ ను కోరగా ఆమె సానుకూలంగా స్పందించారు. టిడ్కో ఇళ్ల కేటాయింపుపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.సబ్ కలెక్టర్ ను కలిసినవారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు,శివరాజు వసుంధరా దేవి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాగం టి వాసు మాస్టారు,టి.రాజేంద్రప్రసాద్ మాస్టారు,పట్టణ ఉపాధ్యక్షులు అంబటి మల్లేశ్వర రావు,షేక్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోండి



**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన యువకుడు వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందాడనే ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్య తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నూజివీడు పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు మృతి చెందిన రామకురి ప్రేమ్ బాబు కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని ఇప్పటికే నూజివీడు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి వైద్యాధికారులతో మాట్లాడి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని జరిగిన సంఘటనపై విచారణకు ఆదేశాలుఇచ్చారని ,బాధిత కుటుంబంతో మాట్లాడి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించినట్లు బిజెపి నాయకులు మల్లెపూడి రాజశేఖర్, బోను అప్పారావు, శివరాజు వసుంధర దేవి తదితరులు తెలిపారు.ఇదే విషయంపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. విచారణలో వాస్తవంగా వైద్యుల నిర్లక్ష్యమే రామకూరి ప్రేమకుమార్ మృతి కారణమైతే తక్షణమే విధి నిర్వహణలో రోగి పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యులను విధుల నుంచి తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులుతెలిపారు. అదేవిధంగా అన్నీ విధాలా ప్రభుత్వం సహాయం కోసం కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# సెంట్రల్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలి

## ఏఐటీయూసీ డిమాండ్.

**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

ఆంధ్ర ప్రదేశ్ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి, సమస్యలతో కూడిన వినతిపత్రన్ని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం రాష్ట్ర అధ్యక్షులు చాట్ల. పుల్లారావు మాట్లాడు తూ రాష్ట్రంలో గత 23 సంవత్సరాలు నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంమంచి రుచిగా, శుచిగా వండి పెడుతున్నారు. ఇంతవరకు సరి అయినసదుపాయాలు కల్పించక చాలా ఇబ్బందులకు



గురి అవుచున్నారు . వీరు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నరు. చాలీచాలని జీతాలతో, దేశంలోనే అతి తక్కువ గౌరవ వేతనం, మెస్ ఛార్జిలతో వండి పెట్టుచున్నరు. పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికుల జీతాలు, వంటబిల్లులు పెంచాలి. మధ్యాహ్న భోజన కార్మికులను రోడ్డున పడవేసి పైలెట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టిన సెంట్రల్ కిచెన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి, ఈ విధానం వల్ల మండలంలో ఒకే చోట వండి మండలంలో ఇతర పాఠశాలలకు పంపించడం వలన అన్నం, కూరలు చల్లారిపోవడం, ముందుగానే వండటం వలన పిల్లలకు ఆహారం లో ఇతర పోషక విలువలు తగ్గుతాయి, ఈ సెంట్రల్ కిచెన్ విధానం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత పోతుంది. మండలంలో ఒకే చోట వండటం వలన అనివార్యంగా కార్మికుల సంఖ్య క్రమక్రమంగా తగ్గిస్తారు. ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తే రాష్ట్రంలో ఉన్న 88,596 వేల మంది మధ్యాహ్న భోజన కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయి. మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీలు, కార్మికులు అయితే పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్ఎంసి కమిటీలు పర్యవేక్షణలో స్వయంగా వండి విద్యార్థులకు వడ్డిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సెంట్రల్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలి. ఇప్పటికీ గౌరవ వేతనం 3000 వేలు అతి తక్కువ తిసుకుంటున్నారు. వీరికి కనీస వేతనం 15000 వేలు ఇవ్వాలి. వీరికి పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలి. మధ్యాహ్న భోజన కార్మికులకు వంట గ్యాస్ సబ్సిడీ మీద ఇవ్వాలి.ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. స్కూళ్ల కు వంట గ్యాస్ చాలా కొరతగా ఉంది. వంట గ్యాస్ కొరత చూడాలి. మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి. అంగన్వాడి, ఆశ వర్కర్స్ లాగా మధ్యాహ్న భోజన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లించాలి.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు యన్. నాగులు, , గోరి, తహిరున్నిసా, నాగలక్ష్మి, ఫాతిమ, అంజమ్మ, జూహేరా బేగం, గ్రేసమ్మ, మరియమ్మ, విద్య, , లక్ష్మి, రమణ, చందమణి, గోరిభి, పుష్ప రాజ్యం,రమణమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు ప్రదానం




**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

నూజివీడుమండలం అన్నవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆటలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అంద చేయడం జరిగినది. గ్రామప్రముఖులు వీరమాచనేని సత్యన్నారాయణ, చలసాని వెంకట రామారావు, చలసాని గోపాలకృష్ణ, దువ్వూరి వెంకయ్య, ఆలూరి పూర్ణ చంద్రరావు, కృష్ణ గ్రామప్రముఖులుచే విద్యార్థినివిద్యార్థులకు బహుమతులు అందచేయడం జరిగినది.గతసంవత్సరము పదవతరగతి ఫలితాల్లో ప్రధమ, ద్వితీయ, త్రుతీయ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు గ్రామ ప్రముఖుల చేతులు మీదుగా నగదు బహుమతి అందించడం జరిగినది.గ్రామప్రముఖులు మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధికోసం మా సహాయ సహకారములు అందిస్తామని తెలిపారు.ఇటీవల, జిల్లా, రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులకు ప్రముఖల చేతులమీదుగా మెడల్స్ అందించడం జరిగినది. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించడం జరిగినది. ఆటల పోటీల బహుమతులను స్పాన్సర్స్ చేసిన సీనియర్ తెలుగుటీచర్ శ్రీ మంగలక్ష్మి ని అభినందించారు.గతనాలుగుసంవత్సరములు నుంచి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ 1స్కాలర్ షిప్ మావిద్యార్థులకు వస్తున్నాయని ప్రధానో ధ్యాయుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు, స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, రాజకీయ నాయకులు, గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.కబడ్డీ లో విరాట్ కోహ్లి టీమ్ విన్నర్స్ గాను సచిన్ టెండూల్కర్ టీమ్ రన్నర్స్ గా విజయంసాధించారు.

## మందపల్లి మందేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా అన్నాభిషేకం

రూ.56 వేల విలువైన అన్నప్రసాదాన్ని విరాళంగా అందించిన దాత.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలోని శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానంలో సోమవారం శ్రావణ శుద్ధ పంచమి సందర్భంగా తొలిసారిగా అన్నాభిషేక కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనల మేరకు ఉదయం 9 గంటలకు ఆలయ అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా స్వామి వారికి అన్నాభిషేకం నిర్వహించారు. అన్నాభిషేకం అనంతరం భక్తులకు పులిహోర, దద్దోజనం, చక్రపొంగళి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజీ, గవర వీర వెంకట సత్యనారాయణ, చిలకమర్తి అనంత లక్ష్మి సావిత్రి శ్రీనివాస్, దేవపాటి వెంకటేశ్వరరావు, తణుకు వీరభద్రరావు, కోటిపల్లి సుబ్బలక్ష్మి సుబ్రహ్మణ్యం, ఆలయ అర్చకులు, మెంబర్ అయలూరి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు. అదేవిధంగా మందపల్లి ఎంపీటీసీ సిద్ధంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, దేవస్థానం మాజీ చైర్మన్ సలాది బాబ్జి, కంఠంశెట్టి శ్రీనివాసరావు, ఇతర గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. అన్నాభిషేకం, ప్రసాద వితరణకు అవసరమైన రూ.56,000 మొత్తాన్ని కాజులూరు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన సలాది సత్య గోపాలరావు (గోపి) విరాళంగా సమర్పించారు. దాతను ఆలయ నిర్వాహకులు, అర్చకులు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు పర్యవేక్షించారు.

## మంత్రి నిమ్మల తనయుడు ధరహస్ పుట్టినరోజు వేడుకల్లో సేవా కార్యక్రమాలు

### పేదలకు అన్నదానం.. మహిళలకు చీరలు, పేదలకు దుప్పట్లు పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తనయుడు ధరహస్ పుట్టినరోజు వేడుకలను సోమవారం పాలకొల్లులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధరహస్‌ను ఆయన తల్లి సూర్యకుమారి, చెల్లెలు శ్రీజ, బావ పవన్ లు ఆశీర్వదించి కేకు కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర శాసనసభ సమావేశాలు జరుగుతున్నందున మంత్రి రామానాయుడు ఫోన్లో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా ధరహస్ కుటుంబం పేదల పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకుంది.



పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో 2,062 రోజులుగా నిరంతరంగా కొనసాగుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా పేదలు, ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి బంధువులకు ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మహిళలకు చీరలు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ధరహస్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అక్కడున్న వారందరికీ పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారు దరహస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి రామానాయుడు కుటుంబం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి అభినందనలు వ్యక్తమయ్యాయి. పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు పరిమితం చేయకుండా పేదలకు ఉపయోగపడే విధంగా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ధర్మారావు ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూల్ అభివృద్ధికి సహకరించిన దాతల సహకారం మరువలేం...!

- **హైస్కూల్ ప్రధానో పాధ్యాయురాలు పద్మావతి.**
- **దాతల సహకారంతో అయితపూడి హైస్కూలు అభివృద్ధి పనులు.**
- **సుందరంగా తీర్చిదిద్దిన జిల్లా పరిషత్ హైస్కూల్.**
- **స్కూల్ అభివృద్ధి సహకరించి దాతలకు ఘనంగా సత్కారాలు.**

**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

హైస్కూల్ అభివృద్ధికి దాతలు చేసిన సహకారం మరువలేమని కాజులూరు మండలం అయితపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి అన్నారు. ఈ మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అయితపూడిలో విద్యార్థుల అభివృద్ధి కోసం విశేషంగా సేవలందిస్తున్న విద్యాదాతలకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్లేగ్రౌండ్ చుట్టూ ఏర్పాటు చేసిన నెట్ ప్రారంభోత్సవం ప్రముఖ







ఎన్నారై మంగ శ్రీనివాస్ తండ్రి వీర్రాజు చేతులమీదగా చేసారు.క్రీడా మైదానానికి పాఠశాల అభివృద్ధికి గ్రామానికి చెందిన విద్యా దాతలు,గ్రామపెద్దలు అందిస్తున్న సహకారం పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని హైస్కూల్ హెచ్.ఎం శ్రీమతి పద్మావతి అన్నారు ముఖ్యంగా మంగ వీర్రాజు కుమారులు మంగ శ్రీనివాస్, మంగ గాయత్రి ప్రసాద్ పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి సుమారు రూ.2 లక్షలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. మైదానంలో ఎర్త్‌వర్క్, లాంగ్ జంప్ పిట్ నిర్మాణం, ప్లేగ్రౌండ్ చుట్టూ బౌండరీలా నెట్ ఏర్పాటు, హైజంప్ పోల్స్ ఏర్పాటు వంటి పనులు చేయించి, పాఠశాల ఆటస్థలానికి ఎన్నడూ లేని విధంగా నూతన రూపురేఖలు తీసుకువచ్చారన్నారు. వారి క్రీడాభిమానానికి,విద్యార్థుల పట్ల ఉన్న సేవాభావానికి పాఠశాల హెచ్.ఎం, ఉపాధ్యాయులు ఎస్ ఎం సి కమిటీ,తల్లితండ్రులు, గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందనందించారు.

**అయితపూడి హైస్కూల్‌లో విద్యాదాతలకు సన్మానం:**

శ్రీలక్ష్మి వెంకటేశ్వర కోకోనట్ , కాయిర్ ఇండస్ట్రీ అధినేత పెద్దిరెడ్డి గంగాధర్ పాఠశాలలో నిర్మించిన కొత్త గదులకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు రూ.40,వేలరూబూ ఖర్చు చేసి ఎలక్ట్రికల్ పనులు చేయించారు. విద్యార్థులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం కల్పించడంలో ఆయన సహకారం ఎంతో విలువైనదిగా పాఠశాల



యాజమాన్యం పేర్కొంది.పాఠశాల నూతన గదులకు ఆకర్షణీయమైన రూపాన్ని తీసుకురావడానికి మాజీ సర్పంచ్, ప్రస్తుత పనుమళ్ళ సొసైటీ చైర్మన్ కొల్లు వెంకటేశ్వరరావు, మాజీ ఎం.పి.టి.సి, హైస్కూల్ కోఆప్టెడ్ సభ్యులు పెద్దిరెడ్డి శ్రీనివాసరావు,హైస్కూల్ కోఆప్టెడ్ సభ్యులు మొగులూరి శ్రీనుబాబు ముగ్గురూ కలిసి 18 వేల రుపాయలను పెయింటింగ్ పనుల నిమిత్తం స్పాన్సర్ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.అదేవిధంగా ఎస్ ఎం సి చైర్మన్ పెద్దిరెడ్డి సత్యనారాయణ పాఠశాలను అంటిపెట్టుకుని, పాఠశాలలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ముందుండి తన సహాయ సహకారాలను అందిస్తూ పాఠశాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధిని తన బాధ్యతగా భావిస్తూ అందిస్తున్న ఆయన నిరంతర సహకారం అభినందనీయం. హైస్కూల్ప్రగతికి,విద్యార్థులకు విద్యాదాతలు అందిస్తున్న సేవలు చిరస్మరణీయం అని పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యాదాతల సన్మాన కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం పద్మావతి , ఉపాధ్యాయులు, ఎస్ ఎం సి కమిటీ, గ్రామపెద్దలు,తల్లితండ్రులు ఈసందర్భంగా హర్షం వ్యక్తం చేసారు. అనంతరం హై స్కూల్ అభివృద్ధికి సహకరించిన దాతలకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కారాలు నిర్వహించారు.

## రామానుజన్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు గణిత పోటీల్లో ఉచిత శిక్షణ

### అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణ.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామానుజన్ గణిత అకాడమీ ఆధ్వర్యంలో 37వ జాతీయస్థాయి గణిత పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు ఉచిత శిక్షణా తరగతులు ఇవ్వనున్నట్లు రామానుజన్ గణిత అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె వి వి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈనెల 23వ తేదీ,31వ తేదీలతో పాటు సెప్టెంబర్ నెల ఆరో తేదీ మరియు 13వ తేదీల్లో గల ఆదివారాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీ పరీక్షలకు పాల్గొనే విద్యార్థులకు కావలసిన మెటీరియల్, మోడల్ పేపర్లు మొదలునవి అందుబాటులో ఉన్నాయని తెలిపారు .జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులు గణిత శాస్త్ర పరంగా మంచి గుర్తింపు పొందేందుకు ఈ పోటీ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడ తాయని సత్యనారాయణ తెలియజేశారు.



## వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి భారీ బంగారు విరాళం

రూ.71.94 లక్షల విలువైన 463.920 మిల్లీ గ్రాముల బంగారం సమర్పణ.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారికి విశాఖపట్నం వాస్తవ్యులు తెల్ల శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి దంపతులు భక్తి శ్రద్ధలతో భారీ బంగారు కానుకను సమర్పించారు. మైత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్వామివారికి సుమారు 463.920 గ్రాముల బంగారు హారాన్ని బహూకరించారు. ఈ బంగారు హారం విలువ సుమారు రూ.71,94,550గా ఉంది. దాత కుటుంబ సభ్యులు ఆలయానికి విచ్చేసి బంగారు హారాన్ని ఆలయ చైర్మన్ ముదునూరి వెంకట రాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చక స్వాములు దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు తమ్మన సాయి ప్రసాద్, మసకపల్లి త్రిమూర్తులు, వాడపల్లి సుందర శేషావతారం, పెండెం కుమారి, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. స్వామివారికి బంగారు హారం సమర్పించిన దాత కుటుంబాన్ని ఆలయ వర్గాలు అభినందించాయి.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్వో ప్లాంట్‌ను మరమ్మత్తులు చేయండి-ఆసుపత్రికి వచ్చే రోగులు సిబ్బంది ఆవేదన

ప్రజా భూమి శింగనమల



శింగనమల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న తాగునీటి నాణ్యతపై రోగులు, వారి సహాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో ఉన్న ఆర్వో ప్లాంట్ పనిచేయకపోవడంతో గత నెల నుంచి ఇదే పరిస్థితి నెలకొంది వచ్చే రోగులకు త్రాగునీరు ఫిల్టర్ కావడం లేదు ఫిల్టర్ కానీ త్రాగునీరు తో తాగలేకపోతున్నారు నీటి సదుపాయం పరిశు భ్రంగా లేదని, నీటి నాణ్యతను అధికారులు పరీక్షించాలని వారు కోరుతున్నారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండటం అత్యవసరమని స్థానికులు పేర్కొంటున్నారు. తాగునీటి ట్యాంకులు, వాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు పరి శుభ్రపరచడంతో పాటు నీటి నాణ్యతను సంబంధిత అధికారులు పరీక్షించి నివేదికను వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై ఆసుపత్రి అధికారులు స్పందించి, తాగునీటి నాణ్యతపై అవసరమైన చర్యలు తీసుకుని రోగులకు సురక్షితమైన తాగునీరు అందేలా చూడాలని రోగులు వారి బంధువులు మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా పల్లె ఉమా జయంతి వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



బాలాజీ విద్యా సంస్థల అధినేత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా జయంతి వేడుకలను సోమవారం హిందూపురం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం కేక్‌ను విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి పంపిణీ చేశారు. అనంతరం కొడిగెనహళ్లిలోని అంధుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందానికి ఆపిల్, బ్రెడ్ పంపిణీ చేశారు. పల్లె ఉమా జయంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, ఎంఓ గంగిరెడ్డి, సప్తగిరి జూనియర్ కళాశాల డీన్ ప్రకాష్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుమన్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 19న వాహనాల వేలం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అక్రమ మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలకు ఈ నెల 19వ తేదీన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోవింద్ నాయక్ సమక్షంలో హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ లో పట్టుబడిన వాహనాలకు వేలం పాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు వేలంలో పాల్గొనవచ్చున్నారు. వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు ఆధార్ కార్డ్ జిరాక్స్‌ను వెంట తీసుకు రావాల్సి ఉంటుందని సిఐ సూచించారు.

## ఎల్‌నినో ప్రభావంపై అసెంబ్లీలో చర్చించాలి

### వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మన శ్రీరామ్ రెడ్డి

ప్రజా భూమి శింగనమల



శింగనమల మండల కేంద్రం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులపై ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో సమగ్రంగా చర్చించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మన శ్రీరామ్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సకాలంలో వర్షాలు పడక, సాగునీరు అందక రైతులు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావం వల్ల పంటలు ఎండిపోయి పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఈ నేపథ్యంలో అన్నదాతలను.ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. అసెంబ్లీ వేదికగా రైతుల సమస్యలపై చర్చించి,కరువు మండలాలు ప్రకటించడం, నష్టపోయిన ప్రతి రైతుకూ తగిన పరిహారం అందించడంపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని శ్రీరామ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు భాస్కర్ రెడ్డి. ఆలీ భాష . బెస్త గోపాల్. నీలంపల్లి మనోజ్ కుమార్. బెస్త అమర్నాథ్. కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షం రాక పంటలు ఎండే

### ఆకాశం వైపు ఆశగా చూస్తున్న రైతులు

### నిశ్చయ స్థితిలో ఉండిపోతున్న రైతన్నలు

### రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి రైతన్నలు

ప్రజా భూమి శింగనమల



శింగనమల మండలంలో వర్షాలు లేక వాడిపోతున్న పంటలు ఆకాశం వైపు ఆశగా చూస్తున్న రైతులు వర్షాలు, సమృద్ధిగా,కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాధారంగా సాగు చేసిన వేరుశనగ, కంది, పత్తి, ఆముదాలు తదితర పంటలు నీటి తడిలేక, వాడిపోతు న్నాయని రైతులు వాపోతున్నారు. పంటలు ఏపుగా పెరగాల్సిన సమ యంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పొలాల్లో తేమ తగ్గిపోయి మొక్కలు వాడుముఖం పడుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులకు వర్షాలు కురవకపోవడంతో నష్టం తప్పదేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వేరుశనగతో పాటు కంది, పత్తి, ఆముదాలు వంటి పంటలకు కీలకమైన దశలో తగిన వర్షాలు అవసరమని రైతులు చెబుతున్నారు. మరోసారి మంచి వర్షం కురిస్తే పంటలకు ప్రాణం పోసినట్లవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం ప్రాంతం తక్కువ, అస్థిర వర్షపాతం కారణంగా వర్షాధార వ్యవసాయానికి సున్నితమైన ప్రాంతంగా ఉంది. ఇటీవలి వాతావరణ నివేదికల్లో కూడా ఆంధ్రప్రదేశ్‌లో వర్షాభావ పరిస్థితులపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. "వర్షం కోసం ఎదురుచూస్తున్నాం.. పంటలను కాపాడుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి" అని రైతులు కోరుతున్నారు.

## కూలిపనులతో కుమారుడి ప్రాణాలు కాపాడుతున్న తల్లిదండ్రులు

### రోజుకు మూడుసార్లు ఇన్సులిన్.. నెలకు రూ.15 వేల వరకు ఖర్చు - ఐదేళ్లకే మధుమేహం.. ఎనిమిదేళ్లుగా చికిత్స

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

మనసులో మాట పిల్లలు ఆరోగ్యంగా పెరిగి చదువుకుంటూ జీవితంలో స్థిరపడాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారు. కానీ ముదిగుబ్బ మండల కేంద్రంలోని పాత ఊరికి చెందిన సిద్దుబాషా, రసూల్‌బీ దంపతుల పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. చిన్న వయసులోనే మధుమేహం బారినపడిన తమ కుమారుడి ప్రాణాలు కాపాడేందుకు ఎనిమిదేళ్లుగా వారు పడుతున్న వేదన హృదయవిదారకంగా మారింది. దంపతుల చిన్న కుమారుడు 13 ఏళ్ల బషీర్ ప్రస్తుతం ముదిగుబ్బ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఐదేళ్ల వయసులోనే మధుమేహం రావడంతో అప్పటి నుంచి చికిత్స పొందుతున్నాడు. బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రి, అనంతపురం ప్రభుత్వాసు పత్రిలో చికిత్స అందించినప్పటికీ వ్యాధి పూర్తిగా అదుపులోకి రాకపోవడంతో ప్రస్తుతం అనంతపురంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం కొనసాగిస్తున్నారు. రోజుకు మూడు ఇన్సులిన్ ఇంజెక్షన్లు బషీర్‌కు ప్రతిరోజూ మూడు ఇన్సులిన్ ఇంజెక్షన్లు అవసరం. ఇంజెక్షన్లు, మందులకు కలిపి నెలకు సుమారు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చవుతోంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు, చికిత్స కోసం మరో రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. కూలిపని చేసుకుని



జీవనం సాగించే తల్లిదండ్రులకు ఈ ఖర్చులు భారంగా మారాయి. ఆరోగ్యం క్షీణించి.. చదువుకు దూరం దీర్ఘకాలంగా వ్యాధితో బాధపడుతున్న బషీర్ ఆరోగ్యం క్షీణించి బరువు తగ్గిపోయాడు. తరచూ కాళ్ల నొప్పులు రావడంతో నడవలేని పరిస్థితి కూడా ఎదురవుతోంది. ఒక్కోసారి వారాల తరబడి పాఠశాలకు వెళ్లలేకపోతున్నాడు. చదువుపై ఆసక్తి ఉన్నప్పటికీ అనారోగ్యం అతడి విద్యాభ్యాసానికి అడ్డంకిగా మారుతోంది. అప్పుల ఊబిలో కుటుంబం కుమారుడి వైద్య ఖర్చుల కోసం ఇప్పటికే అప్పులు చేయాల్సి వచ్చిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. సొంత ఇల్లు లేకపోవడంతో అద్దె ఇంట్లో ఉంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఒకవైపు రోజువారీ జీవన ఖర్చులు, మరోవైపు కుమారుడి వైద్య ఖర్చులతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టోంది. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు తమ కుమారుడికి నిరంతర వైద్యం, మందులు అవసర మని, ఆర్థిక స్థోమత లేక చికిత్స కొనసాగిం చడం కష్టంగా మారిందని తల్లిదండ్రులు కన్నీరుమున్నీ రవుతున్నారు. ప్రభుత్వం, దాతలు, సేవా సంస్థలు స్పందించి బషీర్ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించి, అతడి చదువు కొనసాగించేలా ఆదు కోవాలని వారు వేడుకుంటున్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

### -తహసీల్దార్‌కు ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల వినతి - 70 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాభూమి, ముదిగుబ్బ

గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఏపీయూడబ్ల్యూజే ముదిగుబ్బ శాఖ కోరింది. జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ యూనియన్ ప్రతినిధులు సోమవారం ముదిగుబ్బ తహసీల్దార్ ఉమామహేశ్వర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ముదిగుబ్బ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటనాయుడు (భూమి నాయుడు ప్రజాభూమి) ఆధ్వర్యంలో పాత్రికేయులు తహసీల్దార్‌ను కలిసి తమ సమస్యలను వివరిం



చారు. ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే విలేకరులు పరిమిత వనరులతోనే నిరంతరం ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.

**70 ఏళ్ల ప్రస్థానం.. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం**

ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర, జిల్లా శాఖల సూచనల మేరకు జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను కూడా ప్రభుత్వం మానవీయ కోణంలో పరిగణించి పరిష్క రించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన తహసీల్దార్ ఉమామహేశ్వర్‌రెడ్డి పాత్రికేయులు ప్రస్తావించిన అంశాలను పరిశీలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ముదిగుబ్బ శాఖ అధ్యక్షుడు వెంకటనాయుడు (భూమినాయుడు), ప్రధాన కార్యదర్శి రఘు, డివిజన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుతుబుద్ధి, మల్లికార్జున, యూనియన్ సభ్యులు ఉరవకొండ సిద్దయ్య, మల్లాగుండ్ల శేఖర్, పిన్ను జయప్రకాష్, గోవర్ధన్, దొడ్డప్ప, నరేష్, గోపాల్, రవిచంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు బానిసై దోపిడీలకు పాల్పడుతున్న యువకుల అరెస్ట్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

మానిరేవు గ్రామానికి చెందిన కనగానపల్లి ఓబులపతి, తన బొలెరో వాహనం వెళుతుండగా, పంపనూరు గ్రామము వద్ద ముద్దాయిలు ఓబులపతిపై పిడిగుద్దులతో దాడి చేసి అతని బొలెరో పికప్ వాహనంను తీసుకుని పరార య్యారు. అనంతపురం టౌన్, నాయక్ నగర్కు చెందిన సాకే ప్రసన్న కుమార్, కొరియర్ సర్వీస్కు చెందిన మహీంద్రా సుప్రో వాహనం వెళు తుండగా, పంపనూరు గ్రామము వద్ద ముద్దాయిలు వాహనంలోని డ్యాష్బోర్డ్ ఉన్న రూ.20,000/- నగదును బలవంతంగా తీసుకుని పరారయ్యారు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 03.30 గంటలకు ముద్దాయిలు వై. కొత్తపల్లి గ్రామానికి చెందిన బోయ రామకృష్ణ తోటలోని గొర్రెల శద్దులో గొర్రెలను దొంగిలించేందుకు ప్రయత్నించారు.



వారిని గమనించిన బాలకొండన్న మరియు అతని తండ్రి బోయ రామకృష్ణ గట్టిగా అరవడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. కేసు నమోదు కనగానపల్లి ఓబులపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం ఉదయం 11.00 గంటలకు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో జఠీ.చీశీ.82/2026 ఖ/o 309(6) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేయబడింది. అనంతపురం జిల్లా ఎస్పి పి. జగదీష్ ఆదేశాల మేరకు, అనంతపురం అర్బన్ ఎస్ డి పి ఓ ఎం చంద్రశేఖర్ పర్య వేక్షణ లో,



ఇటికలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. హేమంత్ కుమార్, ఆత్మకూరు ఎస్పై జి. లక్ష్మణరావు వారి సిబ్బంది సోమవారం ఉదయం 9.30 గంటలకు ఇద్దరు పెద్దమనుషుల సమక్షంలో ఆత్మకూరు మండలం వై. కొత్తపల్లి క్రాస్, రోడ్డుకు పక్కన ఉన్న దర్గా వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఎస్పై జి. లక్ష్మణరావు కేసు నమోదు చేయగా, ఇటికీలపల్లి సిఐ జె. హేమంత్ కుమార్ కేసు దర్యాప్తు చేపట్టారు. నిందితులు సాగ్గలి భాను ప్రకాష్, వయస్సు 21 సంవత్సరాలు, తండ్రి లేట్ ఎస్. వెంకటేష్, పి. సిద్దరాంపురం గ్రామం, ఆత్మకూరు మండలం, వృత్తి సినిమా ఆపరేటర్, విద్యార్హత ఎస్ ఎస్ సి ఎనుముల రామ్ చరణ్, వయస్సు 20 సంవత్స రాలు, తండ్రి ఈ. ఓబులేష్, పి. సిద్దరాంపురం గ్రామం, ఆత్మకూరు మండలం వృత్తి వ్యవసాయం, విద్యార్హత ఇంటర్ సాకే మహేష్ కుమార్, వయస్సు 20 సంవత్సరాలు, తండ్రి ఎస్. అంజినేయులు, ఎస్టి కాలనీ, పొట్లమర్రి గ్రామం, బత్తలపల్లి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా వృత్తి కియాలో ప్రైవేట్ ఉద్యోగం, విద్యార్హత డిప్లమో నిందితుడు పంపనూరు గ్రామానికి చెందిన రంజిత్ పరారీలో ఉన్నాడు.

## 22న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన..!

### బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, సిద్దరాంపురం గ్రామాల పరిధిలో పలు చోట్ల స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్..

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, సిద్దరాంపురం గ్రామాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి స్థల పరిశీలన చేశారు. సోమవారం బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడులోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ల వద్ద మరియు సిద్దరాంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, పరిసర ప్రాంతాలను, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల జనాభా, ఇళ్ల వివరాలు, ఆయా పంచాయతీలలో ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లు, స్వచ్ఛ రథంలు, రోజు చెత్త సేకరణ, కమ్యూనిటీ సోక్ పిట్లు, మ్యాజిక్ డ్రైన్స్, కంపోస్ట్ పిట్లు, కిచెన్ గార్డెన్, స్వచ్ఛంధ్ర కింద క్లీనింగ్ యక్టివిటీలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా ప్రాంతాల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, హెలీప్యాడ్ ఏర్పాటు, సభా కార్యక్రమం కోసం అవసరమైన స్థలం కోసం పలుచోట్ల పర్యటించి పలు వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆయా భూములకు సంబంధించి జియో కోఆర్డినేట్స్, సరిహద్దులు, ఇతర వివరాలకు సంబంధించి వెంటనే నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్, అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ సునీత, ఆయా శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వీడాలి... ప్రజల అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

### -జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



నేటి సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ పి జి ఆర్ ఎస్ సమావేశం భవన్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీ డ్రెస్సెల్ (పి జి ఆర్ ఎస్) రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తో పాటు డిఆర్ఓ మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్ మల్లికార్జునరెడ్డి, కిరణ్మయి, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ రమేష్ రెడ్డి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం అర్జీలు 526 కాగా ఇందులో రెవెన్యూ కు సంబంధించి 262 అలాగే 264 దాకా రెవెన్యూ క్లినిక్ అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని విడాలని సదరు అర్జీలకు సంబంధించిన ఆడిట్ కు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఇందులో నాణ్యతతో కూడిన చర్యలను చేపట్టి బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా ఆయా సమస్యలను నిర్ణీతసయంలో అర్జీల సమస్యలను బాధ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరిం చాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్మెంట్ ఇచ్చి అర్జీదారుల్లో భరోసా కల్పించాలని తెలిపారు. అర్జీలు పదే పదే రీ ఓపెన్ కి తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి విజ్ఞప్తిని సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రజలకు అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. సీ.ఎమ్.ఓ కార్యాలయం మరియు ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చిన అర్జీలను కూడా సత్వరమే పారదర్శకంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సాలురెడ్డి, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డి ఆర్ డి ఏ పి డి శైలజ, డ్వామా పిడి సలీం భాష, బీసీ సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి, ఏపీఎంఐపీ పిడి రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక కాసురుల వేట కొనసాగుతూనే ఉంది

### -ఆగని ఇసుక అక్రమ రవాణా..

### అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించరా

ప్రజాభూమి శింగనమల



శింగనమల మండలం ఉల్లికల్లు పెన్నా నది నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం టిప్పర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు..? ఇసుక అక్రమ రవాణాపై ఎన్ని వార్తలు వెలువడుతున్నా.. "మాకేం సంబంధం లేదన్నట్టుగా" అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున ఇసుక తరలింపు జరుగుతున్నా ప్రజాప్రతినిధులు సైతం స్పందించకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలో పెన్నా నది నుంచి ఇసుకను విచ్చలవిడిగా తోడేస్తే భూగర్భ జలాలపై మరింత ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. "అధికారులూ.. మా గోడు వినండి. ప్రజాప్రతినిధులూ.. మా నీటి సమస్యను పట్టించుకోండి. పెన్నా నది నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను వెంటనే అడ్డుకుని, భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటకుండా చర్యలు తీసుకోండి" అంటూ రైతులు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటారా? ప్రజాప్రతినిధులు రైతుల సమస్యపై స్పందిస్తారా? లేక ఇసుక అక్రమ రవాణాను చూసీచూడనట్టుగా వదిలేస్తారా? వేచి చూడాలి.

## నాగ పంచమి ప్రత్యేక పూజలు -పాల్గొన్న వేణురెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

నాగ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు పోచనపల్లి ఏటిగడ్డ వద్ద వెలసిన సుబ్రహ్మణ్య స్వామి, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణురెడ్డి ఆలయాలను సందర్శించి స్వామివార్లకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేణురెడ్డికి తీర్థప్రసాదాలు అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువ, పూలమాలతో వేణురెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు డాక్టర్ నరసింహారెడ్డి, శేఖర్, వైసీపీ మీడియా కో-ఆర్డినేటర్ ప్రణయ్‌రెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి వరుణ్‌రెడ్డి, స్థానిక నాయకులు సూగురు వీర, వినయ్, నరసింహారెడ్డి, రాకేష్‌రెడ్డి, నవీన్, మదన్‌మోహన్‌రెడ్డి, తిప్పేస్వామి, బాలు, మనోజ్‌గౌడ్, రాము, వెంకీ, అమర్నాథ్‌రెడ్డి, నంజుండరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలి -కలెక్టర్‌కు వెటరన్ జర్నలిస్టుల విజ్ఞప్తి



ప్రజాభూమి, పులివెందుల
పత్రికా వ్యవస్థలో సుదీర్ఘ అనుభవం కలిగిన వెటరన్ జర్నలిస్టులకు ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ చెరుకూరు శ్రీధర్‌కు వెటరన్ జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు కడప కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం వారు ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా పరిధిలోని వెటరన్ జర్నలిస్టులమైన తాము గత రెండు దశాబ్దాలుగా పత్రికా రంగంలో పనిచేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సేవలందిస్తున్నాము అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం, సమాజంలో జరుగుతున్న పరిణామాలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనది అన్నారు. పత్రికా రంగంలో సుమారు 20 సంవత్సరాలు లేదా అంత కంటే ఎక్కువ కాలం సేవలందించి, 60 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులను వెటరన్ జర్నలిస్టులుగా ప్రభుత్వం గుర్తిస్తున్న విషయం తెలిసిందే అన్నారు. అయితే వయోభారం, ఆదాయ వనరులు తగ్గిపోవడం, కుటుంబ బాధ్యతలు పెరగడం వంటి కారణాలతో వృద్ధాప్యంలో అనేక మంది వెటరన్ జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ఇప్పటికే పెన్షన్ సౌకర్యం అమలులో ఉన్న నేపథ్యంలో, అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ అర్హత కలిగిన వెటరన్ జర్నలిస్టులకు గౌరవ ప్రదమైన నెలవారీ పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టులుగా మా జీవితంలోని అత్యంత విలువైన సంవత్సరాలను ప్రజాసేవకు అంకితం చేసిన మాకు వృద్ధాప్యంలో ప్రభుత్వం అందించే పెన్షన్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు.. మా కుటుంబాలకు ఒక భరోసా, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. కావున కడప జిల్లాలోని వెటరన్ జర్నలిస్టుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, మా సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు, సంబంధిత సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ఆంధ్రప్రదేశ్‌లో వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. మా విజ్ఞప్తిని మానవతా దృక్పథంతో పరిశీలించి, వృద్ధాప్యంలో ఉన్న వెటరన్ జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలిచేలా కృషి చేయాలని కోరడం జరిగిందన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, బాలకృష్ణారెడ్డి, గురప్ప, శేషారెడ్డి, గోపాలకృష్ణ, వెంకటేష్, మహబూబ్ బాషా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 20న రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి - పోస్టర్ల ఆవిష్కరణలో ఏఐఎస్ఎఫ్ నాయకుల పిలుపు



ప్రజా భూమి తొండూరు :
బద్లావ్ జరూరి హై మార్పు రావాలి... మార్పు కావాలి... అనే పేరుతో విద్యారంగ పరిరక్షణ జరగాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిరసన ర్యాలీలను జయప్రదం చేయాలని తొండూరు ఐటిఐ,జూనియర్ కళాశాలలో పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి బి వెంకట రాములు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. శివ తేజ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం వాటి పరిష్కారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ఎన్ టి ఏ ను రద్దు చేయాలని, యూనివర్సిటీలకు తగినన్ని నిధులు కేటాయించి ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని వారు కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తృతమైన ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. విద్యారంగ పరిరక్షణ కోసం నిర్వహించనున్న ఆగస్టు 20వ తేదీ రాష్ట్రవ్యాప్త ర్యాలీలు, ప్రదర్శనల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యస్వంత్, వెంకటేశ్వర్ రెడ్డి, రవి కిరణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్రదీప్ రెడ్డి 50 వేల రూపాయలు వితరణ



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ సరస్వతి విద్యా మందిరంలో చదువుకున్న పూర్వ విద్యార్థి ప్రదీప్ రెడ్డి పాఠశాలకు 50 వేల రూపాయలు వితరణగా జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, కార్యదర్శి ఎం దినేష్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రదీప్ రెడ్డి ఈ పాఠశాలల్లో నే చదివి ఎంతో గొప్ప వాడై ఈ పాఠశాలకు 50 వేల రూపాయలు వితరణ చేయడం చాలా సంతోషదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధికి ఈ విధంగా విరాళాలు అందజేస్తే ఇంకా అభివృద్ధి అవుతుందని వారన్నారు. గతంలో కూడా పూర్వపు విద్యార్థులు వారి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. అనంతరం ప్రదీప్ రెడ్డి ని వారు దృశ్యాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ సరస్వతీ విద్యా మందిరం పాఠశాలలో చదివి గొప్ప వాడినై పాఠశాల రుణం తీర్చుకునే అవకాశం నాకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసినప్పుడు మనసు చాలా సంతోషంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థులు



ప్రజాభూమి,పులివెందుల
కడప నగరంలోని మున్సిపల్ స్టేడియంలో ఈనెల 10, 11 వ తేదీలలో జరిగిన అమరావతి ఛాంపియన్షిప్ సెలక్షన్స్ లలో బెస్తవారిపల్లె డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల,కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులు తెలిపారు. ఈ పోటీలో కబడ్డీ ఖోఖోలో విద్యార్థులు మొదటి స్థానం సాధించారని, ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ కావడం జరిగిందన్నారు. మనోజ్, నరేంద్ర, హర్షవర్ధన్, అనుదీప్, చింటూ, ఖోఖోలో కూడా ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ కావడం జరిగిందన్నారు. కిషోర్, విజయ్, వెంకటకృష్ణ, హర్షవర్ధన్, హేమంత్ లు అలానే పొద్దుటూరులో జరిగిన అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన లాంగ్ జంపులో రాష్ట్రానికి సెలెక్ట్ కావడం జరిగిందన్నారు. తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి లాంగ్ జంప్ సాయి కృష్ణ ద్వితీయ స్థానం సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సి నర్సింహులు, వైస్ ప్రిన్సిపాల్ టీవీ సుబ్బయ్య, పిడి రామిరెడ్డి పిఈటి సురేంద్ర ఉపాధ్యాయ బృందం విద్యార్థులని అభినందించారు

# పూజారి చంద్రశేఖర్ ను పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపంలో నివాసముంటున్న అంకాలమ్మ తల్లి దేవస్థాన పూజారి చంద్రశేఖర్ అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్‌మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోడి రమణలు ఆయన నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సమయానికి మందులు వేసుకుంటూ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. అధైర్య పడవద్దని వైకాపా పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హరి తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో కూరుకుపోయి వలస కార్మికుడి మృతి

## -న్యాయం చేయాలంటూ తోటి కార్మికుల డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పొట్టకూటి కోసం సొంత ఊరిని వదిలి వచ్చిన ఆ యువకుడి జీవితం మట్టికుప్ప కింద ముగిసింది. చేతికి పని దొరికి కుటుంబానికి ఆసరాగా నిలుద్దామని వచ్చిన 21 ఏళ్ల అంజి.. రహదారి నిర్మాణ పనుల్లో మట్టిలో కూరుకుపోయి విగతజీవిగా మారాడు. రెక్కల కష్టంతో బతుకుదెరువు సాగిస్తున్న వలస కార్మికుడి కుటుంబంలో ఈ ఘటన తీరని విషాదాన్ని మిగిల్చింది. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం రూరల్ మండలం చెర్లోపల్లి సమీపంలోని ఆదర్శ పాఠశాల వద్ద నూతన జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. మృతుడు తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా కొత్తకోటకు చెందిన అంజిగా సమాచారం. నూతన జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా టిప్పర్ల ద్వారా మట్టిని తరలించి పూడిక పనులు చేపడుతున్న సమయంలో ఆదివారం రాత్రి అంజి మట్టిలో ఇరుక్కుని అదృశ్యమైనట్లు తోటి కార్మికులు తెలిపారు. విషయం తెలుసుకున్న వలస కార్మికులు రాత్రి నుంచి అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చీకటిలోనూ తమ తోటి కార్మికుడి ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోయింది. సోమవారం సాయంత్రం జేసీబీతో మట్టిని చదును చేస్తున్న సమయంలో అంజి మృతదేహం మట్టిలో బయటపడింది. దీంతో అక్కడి కార్మికులు ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయారు. కొద్దిసేపటి క్రితం వరకు తమతో కలిసి పనిచేసిన యువకుడు ఇక లేడన్న నిజాన్ని జీర్ణించుకోలేక కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని చూసిన తోటి కార్మికుల ఆర్తనాదాలు అక్కడి వాతావరణాన్ని విషాదభరితంగా మారింది. పనికోసం దూర ప్రాంతం నుంచి వచ్చిన యువకుడి ప్రాణాలు పోవడానికి కారణమైన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు మృతుడి కుటుంబానికి తగిన పరిహారం అందించి న్యాయం చేయాలని కోరారు. కార్మికుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోకుండా నిర్మాణ పనులు నిర్వహించడం వల్లే ఈ ఘటన జరిగిందా అనే అంశంపై అధికారులు సమగ్రంగా విచారణ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. 21 ఏళ్ల వయసులోనే అంజి జీవితం అర్ధాంతరంగా ముగియడం అతడి కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. కుటుంబానికి అండగా నిలవాల్సిన యువకుడు విగతజీవిగా మారడంతో అతడి కుటుంబ సభ్యుల పరిస్థితి తలచుకుంటేనే హృదయం కలచివేస్తోంది. కూలి పనుల కోసం వలస వచ్చిన కార్మికుల ప్రాణాలకు పూర్తి భద్రత కల్పించాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలపై ఉందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేసి పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

# ఎల్-నినో ప్రభావంతో నీటి సంక్షోభం - ప్రభుత్వం విఫలం

## సిబిఆర్,వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ లను సమర్ధవంతంగా వినియోగించాలి

## కాంగ్రెస్ నేత మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి




ప్రజాభూమి, పులివెందుల
ఎల్-నినో ప్రభావంతో వర్షాలు తగ్గి, జలవనరుల్లో నిల్వలు తగ్గడంతో పులివెందుల నియోజకవర్గంలో తీవ్ర తాగునీటి సంక్షోభం ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు ఇవ్వడంలో ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో గ్రామీణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో నీటి లభ్యతను పర్యవేక్షించి సరఫరా పెంచాలి, రూ.480 కోట్ల వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగించాలి. 7 మండలాలకు 65 మీా సామర్థ్యంతో నీరు అందాలి,గండికోట, పైడిపాలెం రిజర్వాయర్లు, ఎత్తిపోతల పథకాలు ద్వారా సాగునీరు అందించాలి,అవసరమైన చోట్ల ట్యాంకర్లతో తక్షణ నీటి సరఫరా చేయాలి,భూగర్భ జల పరిరక్షణ, మైక్రో ఇరిగేషన్ ను ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించారు. అరటి, బత్తాయి, వేరుశనగ పంటలకు నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల దాహార్తి, రైతుల సమస్యలపై కాంగ్రెస్ పోరాటం చేస్తుందని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

# ల్యాబొరేటరీ తనిఖీ

## - పరీక్షలు, రికార్డుల నిర్వహణపై పరిశీలన

## - సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



ప్రజాభూమి, వేంపల్లె
మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ల్యాబొరేటరీని పులివెందుల సబ్‌యూ నిట్ అధికారి సిద్దయ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబొరేటరీలో నిర్వహిస్తున్న పరీక్షలు, రికార్డులు, పరికరాల పనితీరును పరిశీలించారు. రోగులకు నాణ్యమైన, ఖచ్చితమైన వైద్య పరీక్షల సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. పరీక్షల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల నిర్ధారణ పరీక్షలను త్వరితగతిన నిర్వహించి నివేదికలు అందించాలని తెలిపారు. ల్యాబొరేటరీలో పరిశుభ్రత పాటిస్తూ, అవసరమైన పరికరాలు, రసాయనాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

# అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం మండలంలోని వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 43 అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ గంగప్ప తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ సాయంత్రంలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంతో పాటు, దరఖాస్తు ప్రతులను హిందూపురం ఎంఈఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఎంఈఓ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

# డాక్టర్ నరసింహ కు 'యువ వైద్య రత్న' పురస్కారం




వైద్య రంగంలో విశిష్ట సేవలకు గుర్తింపు
ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామానికి చెందిన ప్రముఖ పల్మనాలజిస్ట్ డా. మేరువ పెంచల నరసింహ ప్రతిష్ఠాత్మక 'యువ వైద్య రత్న' పురస్కారాన్ని అందుకున్నారు. వైద్య రంగంలో అంకితభావంతో సేవలందిస్తూ, రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరిస్తున్నందుకు గుర్తింపుగా వే ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఫౌండేషన్ 13వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కవి సార్వభౌమ శ్రీనాథుని మునిమనుమడు కవూరి శ్రీనివాసశర్మ, మాతాజీ రమ్యానంద భారతి చేతుల మీదుగా డా. మేరువ పెంచల నరసింహను శాలువాతో ఘనంగా సత్కరించి పురస్కారాన్ని అందజేశారు. వైద్య ఆరోగ్య రంగంలో ఆయన అందిస్తున్న సేవలు, వైద్య వృత్తిపై ఉన్న అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ప్రశంసాపత్రంలో పేర్కొన్నారు. డా. మేరువ పెంచల నరసింహకు పురస్కారం లభించడంపై మాధవరం-1 గ్రామస్థులు, వైద్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వైద్యుడు ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకోవడం తమకు గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింతగా వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# నేడు శ్రీ మంగళగౌరీ అమ్మవారికి సామూహిక వ్రత పూజా మహోత్సవం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామంలో శ్రీశ్రీశ్రీ మంగళగౌరీ సమేత అమరలింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా మంగళగౌరీ అమ్మవారికి ప్రత్యేకంగా సామూహిక శ్రీ మంగళగౌరీ వ్రతం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 7.30 గంటలకు పత్యంగణి అమ్మవారి హోమం, 9 గంటలకు అమ్మవారి పంచామృత అభిషేకం, 9.30 గంటలకు సామూహిక శ్రీ మంగళగౌరీ వ్రతం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పూజా సామగ్రిని ఆలయ దేవస్థానం తరపున అందిస్తామని, ప్రతి ఒక్కరి నుంచి రూ.100 చొప్పున దేవస్థానానికి చెల్లించాలని కమిటీ సభ్యులు తెలిపారు.

# శ్రీ సిద్ధవటేశ్వర ఆలయంలో ధ్వజస్తంభం తొలగింపు



ప్రజాభూమి, సిద్ధవటం:
మండల కేంద్రమైన సిద్ధవటంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ సిద్ధవటేశ్వర శివాల యంలో దెబ్బతిన్న ధ్వజస్తంభాన్ని సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తొలగించారు. శ్రీశైలం దేవస్థానం ఎండో మెంట్ అధికారుల ఆధ్వర్యంలో వేద పండి తులు గణపతి పూజ, విసర్జన మంత్రాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భారీ క్రేన్ సహాయంతో ధ్వజస్తంభాన్ని తొలగించారు. ఈ సందర్భంగా వేద పండితుడు కార్తీక శర్మ మాట్లాడుతూ శ్రీశైల మహాక్షేత్రానికి అనుబంధంగా ఉన్న సిద్ధవటేశ్వర స్వామి ఆలయంలో దెబ్బతిన్న ధ్వజస్తంభాన్ని శాస్త్రోక్తంగా తొలగించినట్లు తెలిపారు. ఆగస్టు 30న నూతన ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శివరామ శర్మ, కార్తీక శర్మ, శ్రీశైలం దేవస్థానం కాంట్రాక్టర్ సురేష్, ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, వీఆర్వో కేశవులు, బీజేపీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ సీనియర్ నేత అతికారి చిన్న వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఓబులయ్య, ఆవుల సుధా, స్థానిక పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో నూతన అసోసియేట్ డీన్ల నియామకం



ప్రజాభూమి, వేంపల్లె
ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో నూతన అసోసియేట్ డీన్లను నియమించినట్లు డైరెక్టర్, ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్, పరిపాలనాధికారి డా. పి. రవికుమార్ తెలిపారు. కెమిస్ట్రీ విభాగంలో మెంటార్‌గా విధులు నిర్వహిస్తున్న డా. బి. ఈశ్వర్ నాయక్‌ను పీయూసీ విద్యార్థులకు, ఈఈఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న షేక్ ఖాజా హుస్సేన్‌ను ఇంజనీరింగ్ విద్యార్థులకు అసోసియేట్ డీన్ (అకాడమిక్స్)గా నియమించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతికి, అకడమిక్ కార్యకలాపాల సమన్వయానికి వీరు కృషి చేయనున్నట్లు తెలిపారు.

# సీఎం చంద్రబాబుతో జీవీ రెడ్డి భేటీ

## టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
ప్రముఖ న్యాయవాది, మాజీ టీడీపీ నేత జీవీ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని కలిశారని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఎస్ఆర్ఆర్ ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ కుమారుడి వివాహ వేడుకల్లో సీఎం చంద్రబాబును జీవీ రెడ్డి కలిశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జీవీ రెడ్డి ఆరోగ్యం, న్యాయవాద వృత్తి గురించి సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారని తెలిపారు. జీవీ రెడ్డి తిరిగి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించి పార్టీకి తన విలువైన సూచనలు, సలహాలు అందించాలని వేణుగోపాల్ రెడ్డి కోరారు. టీడీపీలో యువత బలోపేతానికి జీవీ రెడ్డి వంటి విశ్లేషణాత్మక ఆలోచన కలిగిన వ్యక్తుల సేవలు అవసరమని అన్నారు. ఆయన రాజకీయాల్లోకి తిరిగి వచ్చి పార్టీకి, యువతకు మరింత సేవలందించాలని వేణుగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల గుంత బజారు సమీపంలోని ప్రసిద్ధ శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ప్రధాన అర్చకులు రుద్ర, శివస్వాముల ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం, భస్మాభిషేకం, సహస్రనామార్చన, భీష్మాభిషేకం, లింగాష్టకం తదితర పూజలు చేశారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చా రు. శ్రావణ సోమవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు

మంగళవారం 18 ఆగష్టు 2026




# రేణిగుంట మండలంలోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి -పి మురళి

### కురకాల్వ సర్వేనెంబర్ 172.173. 174 లో పద్మా నగర్ వాసులకు ఇంటి స్థలాలు కేటాయించాలి - మురళి డిమాండ్

### పేదలు, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి-సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

రేణిగుంట మండలంలోని పేదలు, నిరుపేదలు, కార్మికులు, అర్హులైన లబ్ధిదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ సహాయం, మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేణిగుంట మండలంలో కాలటి కాలనీలను ఆయన పర్యటించారు ప్రత్యక్షంగా అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించి ఆయన మాట్లాడారు. రేణిగుంట మండలంలో అనేక మంది పేద కుటుంబాలు సొంత ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం లేదా గృహ నిర్మాణ రుణం మంజూరు చేయాలని ఆయన కోరారు. కుర్రకాలువలోని సర్వే నంబర్లు 171, 172, 174లో గత ప్రభుత్వం పేదలకు కేటాయించిన జగనన్న కాలనీలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సుమారు 150



ప్లాట్లను గుర్తించి, పద్మానగర్‌లో నివసిస్తున్న అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ ఈరోజుది కాదని చాలా రోజులుగా ఈ డిమాండ్ ను సిపిఐ పదే అధికారులను కలిసిందని ఇప్పటికీ రేణిగుంట తహసిల్దార్లు 4మంది మారినా పద్మా నగర్ లో ఉన్న పేదల తలరాతలు మారలేదని ఇప్పటికే ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులు డ్రైవర్లకు మేము వ్యతిరేకం కాదని పద్మా నగర్ కాలనీవాసులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నామని పట్టాలు పొందిన డ్రైవర్లకు ఇళ్లు నిర్మించుకునేందుకు అవసరమైన గృహ నిర్మాణ ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం వెంటనే అందించాలని అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. అలాగే తారకరామ నగర్‌లోని అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి శాశ్వత నివాస హక్కు కల్పించాలని కోరారు. రేణిగుంట గ్రామపంచాయతీలో సుమారు 100 మంది కార్మికులు పనిచేస్తున్నప్పటికీ, వారిలో చాలామందికి సొంత ఇళ్లు లేవని పి. మురళి తెలిపారు. కార్మికుల కోసం ప్రత్యేకంగా కార్మికుల కాలనీ ఏర్పాటు చేసి, అర్హులైన కార్మికులందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేణిగుంట మండలంలోని ప్రజలకు అవసరమైన రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని అన్నారు. ఇదే సమయంలో రేణిగుంట మండలంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని, రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను గుర్తించి సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని, ప్రభుత్వ భూములను రక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆ భూములను భూ పోరాటం ద్వారా పేదలకు పంచుతామని అన్నారు. ప్రభుత్వ భూములను రక్షించిన అనంతరం అర్హతలను పరిశీలించి, ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించే చర్యలు చేపట్టాలని పి. మురళి డిమాండ్ చేశారు. కాబట్టి రేణిగుంట మండలంలోని పేదలు, కార్మికులు, అర్హులైన లబ్ధిదారుల సమస్యలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, వారికి ఇంటి స్థలాలు, గృహ నిర్మాణ సహాయం అందించడంతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ పర్యటనలు సిపిఐ రేణిగుంట మండల కార్యదర్శి వైయస్ మణి నాయకులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. రేణిగుంట మండల సభ్యులు సీనియర్ నాయకులు మురళి సెల్వ రమణ సుబ్బరాజు చంద్రకళ సంతోష్ అమ్ములు అమ్ములు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ గ్రీన్ సొసైటీ చైర్మన్‌గా కొణిదెల నాగబాబు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.



జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొణిదెల నాగబాబు ని ఆంధ్రప్రదేశ్ గ్రీన్ సొసైటీ కార్య నిర్వాహక కమిటీ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం వంటి కార్యక్రమాల్లో ఏపీ గ్రీన్ సొసైటీని ముందుకు తీసుకెళ్లడంలో నాగబాబు నాయకత్వం ఎంతో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. ఈ బాధ్యతల్లో నాగబాబు విజయవంతంగా రాణించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొణిదెల నాగబాబు కి శ్రీకాళహస్తి జనసైనికులు తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## చంద్రబాబు విజన్ తో దివాకర్ రెడ్డి చొరవతో 'సిటీ ఆఫ్ లేక్స్ అండ్ ట్యాంక్స్' కార్యరూపం దిశగా

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిని 'సిటీ ఆఫ్ లేక్స్ అండ్ ట్యాంక్స్'గా అభివృద్ధి చేసే లక్ష్యంతో తుడా రూపొందించిన రూ.750 కోట్ల క్లైమేట్ రెసిలియంట్ ఇంటిగ్రేటెడ్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు అమలు దిశగా కీలక అడుగు పడింది. ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం కోసం జర్మనీకి చెందిన ఖటఔ బ్యాంకు ప్రతినిధులతో తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు సమావేశమై చర్చించారు. సుమారు 25 చెరువులు, కుంటల పునరుద్ధరణ, సహజ జలమార్గాల అభివృద్ధి, భూగర్భ జలాల సంరక్షణ, వరద నివారణ, స్టార్మ్ వాటర్ మేనేజ్‌మెంట్, నీటి వనరుల్లోకి మురుగునీరు చేరకుండా చర్యలు వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఎంపిక చేసిన కొన్ని చెరువుల్లో వచ్చే జనవరి మధ్య నాటికి పనులు ప్రారంభించి, మిగిలిన పనులను దశలవారీగా చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన రుణ ఒప్పందాన్ని మార్చి 2027లోపు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. తుడా పరిధిలోని పనులను వేగంగా పూర్తి చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి అదనపు కమిషనర్ శారదాదేవి, తుడా సెక్రటరీ డా. ఎన్.వి. శ్రీకాంత్ బాబు, ఎస్ఈ రవీంద్రయ్య, సీపీఓ దేవికుమారి పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ పథకంను అందుకున్న విద్యుత్ శాఖ అధికారి డి ఈ ఈ పి కొండయ్య

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు,



80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూరు కలెక్టర్ వారి కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ ఈ పి కొండయ్య విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రజలకి రైతులకు అన్ని అనుబంధ విభాగాల్లో ఉన్నటువంటి ప్రతినిధులకు అధికారులకు అందుబాటులో ఉండి తమదైన శైలిలో ఉత్తమ సేవలు చేసిన ప్రతిఫలముగా చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతులమీదుగా ఈ ఉత్తమ సేవా పత్రాన్ని అందుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ దూడి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కలెక్టరేట్ అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ల ప్రసాదరావు :కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థిని తల్లిదండ్రులు



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు,

చిత్తూరు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు దగ్గు మల్ల ప్రసాదరావు పేద విద్యార్థినికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు చిత్తూరు నగర పరిధిలోని 25 వ డివిజన్ చెందిన కుక్కల పల్లి గ్రామంలో నివాసముంటున్న వడ్డెర సామాజిక వర్గానికి చెందిన గోవిందరాజులు కుమార్తె చిత్తూరు సమీపంలోని ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నది వీరిది నిరుపేద కుటుంబం కావున బతుకు బారంగా మారిన గోవిందరాజులు కు తన కుమార్తెను చదివించడం కష్టంగా మారింది ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావుకు తెలియజేశారు వెంటనే స్పందించిన ఎంపీ ఆ నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం పదివేల రూపాయలు చెక్కు రూపంలో అందించి ఆదుకున్నారు పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చారు తమకు అండగా నిలిచిన చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావుకు విద్యార్థిని కుటుంబ సభ్యులు మరియు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్తమ సేవ పథకాన్ని అందుకున్న మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈ దేవి ప్రసన్న

ప్రజా భూమి ప్రతినిధి బంగారు పాళ్యం,



బంగారు పాళ్యం మండలం విద్యుత్ శాఖ అధికారి ఏఈ కె దేవి ప్రసన్న 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు పథకమును విద్యుత్ శాఖ అధికారి ఎస్ ఈ అమర బాబు చేతుల మీదుగా ఉత్తమ సేవ పత్రాన్ని అందుకున్నారు ఏఈ దేవి ప్రసన్న చేసిన సేవలు రైతులకు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి యొక్క అవసరాలను సమస్యలను సకాలంలో స్పందించి పరిష్కరించినందువలన ఆమె యొక్క మెరుగైన సేవలను గుర్తించి ఈ ఉత్తమ సేవా పత్రాన్ని విద్యుత్ శాఖ అధికారి ఎస్ ఈ అమర బాబు చేతుల మీదుగా మండల విద్యుత్ శాఖఅధికారి ఏఈ దేవి ప్రసన్నకు అందజేశారు

# బాల స్కేటర్ దాక్షిత్‌కు శాప్ చైర్మన్ అభినందనలు

ప్రజా భూమి ప్రతినిధి మదనపల్లి

భారత సాయుధ దళాల వీర జవాన్లకు నివాళిగా మదనపల్లికి చెందిన బాల స్కేటర్ దాక్షిత్ చేపట్టిన "వీర్ జవాన్ -- 79 కి.మీ." నాన్‌స్టాప్ స్కేటింగ్ మారథాన్‌ను మదనపల్లి నుంచి కదిరి వరకు విజయవంతంగా పూర్తి చేసి తన ప్రతిభ, పట్టుదలను చాటాడు. దాక్షిత్‌ను శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు అభినందించి సత్కరించడంతో పాటు, క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తూ రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. చిన్న వయసులోనే దాక్షిత్ సాధించిన ఘనత అభినందనీయమని, కఠోర శ్రమ, నిరంతర సాధనతో మరిన్ని విజయాలు సాధించాలని రవి నాయుడు ఆకాంక్షించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఒలింపిక్స్‌లో దేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు పతకాలు సాధించాలని కోరారు.

## తిరుపతి నుంచి మరో రాజకీయ పార్టీ ఆవిర్భావం

### నవనిర్మాణ రాజ్యం పేరుతో ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి




తిరుపతి కేంద్రంగా "నవనిర్మాణ రాజ్యం" పేరుతో మరో కొత్త రాజకీయ పార్టీ ప్రజల ముందుకు రాబోతోంది. సమాజంలో పెరుగుతున్న అక్రమాలు, అవినీతి, అన్యాయం, ప్రజా సమస్యలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజలకు మెరుగైన పాలన, పారదర్శక వ్యవస్థ అందించాలనే లక్ష్యంతో పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ప్రజల హక్కులను కాపాడటం, సామాన్యుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం, యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడం, మహిళలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడటం తమ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. రాజకీయాలను స్వప్రయోజనాలకు కాకుండా ప్రజాసేవకు వేదికగా మార్చడమే నవనిర్మాణ రాజ్యం ఉద్దేశమని తెలిపారు. అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు ప్రజల భాగస్వామ్యంతో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయనున్నట్లు నాయకులు వెల్లడించారు. రాబోయే రోజుల్లో తిరుపతి నగరంతో పాటు జిల్లాలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి, ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం, నిజాయితీతో కూడిన రాజకీయ వ్యవస్థ కోసం ప్రతి ఒక్కరూ తమతో కలిసి రావాలని నవనిర్మాణ రాజ్యం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకటరమణ, మోహన్, బాబు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వన్నెరెడ్డి యువత సేవా సంఘం తిరుపతి జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

### తిరుపతి జిల్లా అధ్యక్షులుగా మధురాంతకం మునిశేఖర్

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.





వన్నెరెడ్డి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వన్నెరెడ్డి సేవా సంఘం అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ అయిన డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ మన కులం వెనుకబడి ఉందని తెలిపారు. మన కులం అభివృద్ధి చేయడానికి యువత ముందుకు రావాలని కోరారు ఈ సందర్భంగా వన్నెరెడ్డి యువత సేవా సంఘం తిరుపతి జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

అధ్యక్షులుగా : కె.తిరుపాల్ రెడ్డి

లిఅధ్యక్షులుగా : యం.మునిశేఖర్

లిఉపాధ్యక్షులుగా : కేశవులు

లివర్కింగ్ ప్రెసిడెంట్ గా : కె.వినోద్

లికార్యదర్శి: కుమార్

సహాయ కార్యదర్శి గా :

టి.గణేష్

సహాయ కార్య నిర్వాధికారి గా :

కె. జగదీష్

కోశాధికారి గా :

ఎ . ప్రభాకర్ లను తిరుపతి జిల్లా కమిటీ గా ఏర్పాటు చేసామని డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మరియు తిరుమల రెడ్డి తెలిపారు.

# మనసున్న మహారాజులు.. సొంత ఖర్చులతో కల్వర్టుకు మరమ్మతులు

### ప్రజా సమస్యలను పట్టించుకోని అధికారులు, నాయకులపై స్థానికుల ఆగ్రహం

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో పలు ప్రజా సమస్యలపై అధికారులు, కూటమి నాయకుల దృష్టి కరువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో స్థానికులే తమ సొంత నిధులతో సమస్యలను పరిష్కరిం చుకుంటున్న పరిస్థితి నెలకొంది. సూళ్లూరుపేట పట్టణంలోని బాబూజీ కాలనీ, శ్రీలక్ష్మి థియేటర్ ప్రాంతంలో రాకపోకలకు ఉపయోగించే రహదారిపై ఇరువైపులా గుంతలు ఏర్పడి చాలా కాలంగా ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా కల్వర్టు వద్ద



గుంతలు ఏర్పడటంతో పాదచారులు, ద్విచక్ర వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు పురపాలక అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంతో రంగారెడ్డి, నేలేంద్ర, బాల సుబ్రహ్మణ్యం, కుట్టి అనే స్థానికులు ముందుకొచ్చారు. ఆదివారం స్థానికులతో కలిసి తమ సొంత నిధులను వెచ్చించి బాబూజీ కాలనీ ప్రాంతంలోని కల్వర్టుకు మరమ్మతులు చేపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను అధికారులు పట్టించుకోకపోయినా, స్థానికుల ఇబ్బందులను గమనించి తమ సొంత డబ్బుతో మరమ్మతులు చేయించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మానవత్వంతో ముందుకొచ్చిన ఈ నలుగురిని పలువురు అభినందించారు. అయితే ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని స్థానికులు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే నాయకులు, ఎన్నికల అనంతరం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని కొందరు స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నపాటి పనులు సైతం సులభంగా జరగాలంటే పలుకుబడి అవసరమవుతోందని, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజా సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఇకనైనా గుర్తించి తక్షణమే పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా.

### రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవోకి వింత పత్రం.



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం ముందు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇలప నాగేంద్ర బాబులు మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతాంగం పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని కనబరుస్తున్నాయని ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏమాత్రం అమలు జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రధానంగా సూళ్లూరుపేట రెవెన్యూ డివిషన్లో అనేక రైతాంగ సమస్యలు ఉన్నాయని బుచ్చినాయుడు కండిగ మండలం వి ఎస్ పురంలో సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వలేదని అలాగే సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ పరిధిలో తెలుగు గంగ చీలు కాలువలను పూర్తి చేయాలని, ఆక్రమణలకు గురైన పంట కాలువలను వెలికితీయాలని కోరారు. దాదాపు 1500 ఎకరాలకు నకిలీ విత్తనాల ద్వారా రైతులు మూడు కోట్ల రూపాయల మేర నష్టపోతే వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు ఇప్పటికీ కూడా వారికి తగిన నష్టపరిహారం అందించలేదని నష్టపోయిన రైతాంగం ఎదురుచూపులు తప్పడం లేదని ఇకనైనా బాధిత రైతాంగానికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దురాక్రమణ పాలైన నెర్రి కాలువ తన సహజ స్వరూపాన్ని కోల్పోయిందని, సాగునీరు ప్రవహించాల్సిన నెర్రి కాలువలో మురుగునీరు ప్రవహిస్తుందని కాలువ ఆక్రమణలను తొలగించి పరిశుభ్రమైన సాగునీటిని రైతన్నలకు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రమణయ్య శ్రీనివాసులు,ఆనంద్ బాబు ఓ కుమార్ బాలు రజిని చంచమ్మ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజా భూమి ప్రతినిధి

తిరుపతి రూరల్



ప్రతి శుక్రవారం భారతీయ జనతా పార్టీ కార్యాల యంలో నిర్వహిస్తున్న "మీ సమస్య -- మా బాధ్యత" జనతా వారధి కార్యక్రమంలో ప్రజల నుంచి భూగర్భ జలాల పరిస్థితిపై వస్తున్న ఆందోళ నలను దృష్టిలో ఉంచుకుని, 11.05.2026న రాష్ట్ర అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ తగిన స్పందన లేకపోవడం ఆందోళనకరమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు వేగంగా పడిపోతున్న నేపథ్యంలో జిల్లాలో కనీసం 15 వేల నుంచి 20 వేల ఇంకుడుగుంటలకు గ్రౌండ్‌వాటర్ రీచార్జ్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని డిమాండ్ చేశారు. జిల్లాల వారీగా సమగ్ర సర్వే నిర్వహించి, ప్రమాదకర స్థాయిలో నీటిమట్టాలు పడిపోయిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో పెద్ద ఎత్తున ఇంకుడుగుంటలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, అపార్ట్మెంట్లు, భారీ భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ, రీచార్జ్ వ్యవస్థల ను తప్పనిసరి చేయాలని సూచించారు. చెరువులు, కుంటలు, కాలువలు, వాగులను పునరుద్ధరించి ఆక్రమణలను తొలగించాలని, చెక్‌డ్యామ్‌లు, పెర్కొలేషన్ ట్యాంకులు, రీచార్జ్ పిట్లను విస్తృతంగా నిర్మించాలని కోరారు. భూగర్భ జలాల పరిరక్షణ ను ప్రజా ఉద్యమంగా మార్చి ప్రజలు, స్థానిక సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, అపా ర్ట్మెంట్ సంఘాలను భాగస్వాముల ను చేయాలని అన్నారు. ఇది రాజకీయ అంశం కాదని, ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన జీవన సమస్య అని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఇంకుడుగుంటల నిర్మాణాన్ని ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ తరఫున విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ చర్యలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తి సహకారంఅందిస్తారని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏపీ దాసరి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ తంజామోహన్ రెడ్డి బాబు పాల్గొన్నారు.

## వైసిపి స్టేట్ సెక్రెటరీ మరియు వెంకటగిరి నియోజకవర్గం పరిశీలకురాలు కోడూరు కల్పలత రెడ్డి ని కలిసిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన నెల్లూరు జిల్లా యువజన అధ్యక్షుడు డాక్టర్ మేరీగ రేవంత్ చక్రవర్తి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగ అధ్యక్షునిగా డాక్టర్ మేరీగ రేవంత్ చక్రవర్తి నియమితులయ్యారు,డాక్టర్ మేరీగా రేవంత్ చక్రవర్తి సోమవారం నాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ స్టేట్ సెక్రటరీ మరియు వెంకటగిరి నియోజకవర్గం పరిశీలకులు గౌరవనీయులు కోడూరు కల్పలత రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారులి.ఈ సందర్భంగా కల్పలతకి పూలబొకే అందించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రేవంత్ చక్రవర్తికి కోడూరు కల్పలత రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు సూచనలు చేశారు:లియువతను సమాయత్తం చేయడం: మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న యువతను వైఎస్సార్‌సీపీ వైపు ఆకర్షించి, వారిని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా భాగస్వామ్యులను చేయాలని కోరారు. పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్తూ, ప్రజల సమస్యలపై యువజన విభాగం ముందుండి పోరాడాలని దిశా నిర్దేశం చేశారు.తనకు సలహాలను సూచనలను ఇచ్చిన వహించిన కోడూరు కల్పలత రెడ్డి గారికి డాక్టర్ మేరీగ రేవంత్ చక్రవర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
మంగళవారం 18 ఆగష్టు 2026

# అకాల మరణం.. ప్రసాద్ కుటుంబానికి భరోసా కల్పించాలి: దండి నరేంద్ర



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

తొండమానాడు గ్రామానికి చెందిన కోట్వాల్ ప్రసాద్ (37) గుండెపోటుతో అకాల మరణం చెందడం తీవ్రంగా కలచివేసింది. ఆరోగ్యంగా ఉన్న యువకుడు ఇలా అకస్మాత్తుగా దూరమవడం బాధాకరం. ఆయనకు తల్లి(60), భార్య (26, ముచ్చివోలు గ్రామ వాస్తవ్యులు చెంగమ్మ మనవరాలు), రెండున్నరేళ్ల కుమారుడు ఉన్నారు. ఆటో నడుపుతూ కుటుంబానికి ఏకైక ఆధారంగా ఉన్న ప్రసాద్‌కు పొదుపులు, ఆస్తులు లేకపోవడంతో కుటుంబం భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. ఈ సందర్భంగా ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశాను. రుణదాతలతో మాట్లాడి ఉన్న ఆర్థిక సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు సహకరిస్తానని, అలాగే జనసేన పార్టీ తరఫున కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చాను.

ఎన్డీఏ ప్రభుత్వానికి రెండు కీలక విజ్ఞప్తులు:

ప్రతి కుటుంబానికి బీమా భద్రత: ఆరోగ్య, టర్మ్ ఇన్సూరెన్స్‌పై ప్రభుత్వ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ముఖ్యంగా బీపీఎల్ / ఈడబ్ల్యూఎస్ కుటుంబాలకు కొంతకాలం ప్రభుత్వ సహకారంతో తగిన బీమా రక్షణ కల్పించాలి. కుటుంబంలో ప్రధాన ఆధారమైన వ్యక్తిని కోల్పోయినప్పుడు పిల్లల భవిష్యత్తు ఆర్థికంగా దెబ్బతినకుండా ముందస్తు భద్రత కల్పించడం ప్రాథమిక అవసరం.

బాధిత కుటుంబానికి తక్షణ ఉపాధి అవకాశం: పింఛన్‌తో పాటు, ఇటువంటి నిజమైన అర్హత కలిగిన కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతతో ఉపాధి అవకాశం కల్పించాలి. ఈ సందర్భంలో ప్రసాద్ భార్యకు తగిన ఉద్యోగావకాశం కల్పిస్తే, కుటుంబం ఎవరి మీద ఆధారపడకుండా గౌరవంగా జీవించేందుకు బలమైన భరోసా లభిస్తుంది. ప్రజల కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని నమ్మకాన్ని కల్పించేలా సమగ్రమైన విధానాలను రూపొందించి వీలైనంత త్వరగా అమలుపరచాలని చీణా ప్రభుత్వాన్ని వినమ్రంగా కోరుతున్నాను

## విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసిన జనసేన పార్టీ వీర మహిళ కవిత- పేట బ్రదర్స్ మిత్రబృందం





ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

జనసేన పార్టీ వీర మహిళ మరియు శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత ద్వితీయ కుమార్తె దీపిక జన్మదిన సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆశయాలను కృషి చేసే దిశగా సేవ చేయాలనే మంచి ఆలోచనతో ఏర్పేడు మండలం , రాజుల పాలెం ఎం పి పి ఎస్ పాఠశాల లోని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు, ప్యాడ్లు, బాక్సులు సంబంధిత విద్యా సామాగ్రిని అందజేయడం తో పాటు విద్యార్థులు చదువుతోపాటు క్రీడ రంగంలో కూడా ముందుండాలి అని ఆలోచనతో పలు క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులను కూడా జనసేన పార్టీ వీర మహిళ కవిత ఏర్పాటు చేస్తామని తెలపడం జరిగింది , ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఈ అవకాశం కల్పించిన లిమండల కోఆర్డినేటర్ ప్రగతి శిరీష కి, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ మురగయ్య, వెంకటేష్ పాఠశాల హెడ్మాస్టర్ హరికృష్ణ కి ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను, కల్లిపూడి వెంకటేష్, మనీ, రాజేష్ రెడ్డి, చందు,చల్ల హరికృష్ణ, చల్ల నవీన్, దివాకర్ వీర మహిళలు శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చాక దాన్ని తప్పే తత్వం కాదు నాది

### మాట ఇస్తే తప్పను..-సొంత ఖర్చుతోనైనా చికిత్స చేయిస్తా నేను మాట ఇచ్చి వదిలేసే రకం కాదు.





ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

గత నెల జూలై 31న తొట్టంబేడు మండలం పిల్ల మేడు పంచాయతీ 'మామిడిగుంట హరిజనవాడ'లో పర్యటించాను. అక్కడ దివ్యాంగురాలు తులసి దీనస్థితిని చూసి నా మనసు కలచివేసింది. ఆమె కళ్లలోని ఆవేదన నన్నుకదిలించింది. మంచి వైద్యం అందిస్తే తులసి మళ్లీ నడవగలదని తెలిసింది. అందుకే చెన్నై అపోలో వైద్యులతో మాట్లాడి చికిత్స చేయిస్తానని ఆ రోజే మాట ఇచ్చాను.మాట ఇచ్చాక దాన్ని తప్పే తత్వం కాదు నాది. వారికి చెప్పిన విధంగానే చెన్నై అపోలో నిపుణుల బృందాన్ని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి రప్పించాను. మా మండల పార్టీ అధ్యక్షుడు మునిరాజా నాయుడు సహకారంతో తులసిని వాహనంలో ఆమె ఇంటి నుంచి ఆసుపత్రికి తెచ్చాం. వైద్యులు ఆమెకు అవసరమైన అన్ని పరీక్షలు పూర్తి చేశారు. రిపోర్టులు వచ్చాక మరింత మెరుగైన వైద్యం అందిచేందుకు వీలవుతుందని చెప్పారు.ప్రస్తుతం నేను అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నాను. అయినప్పటికీ ఎప్పటికప్పుడు తులసి గురించి ఫోన్లో ఆరా తీస్తూనే ఉన్నాను. అసెంబ్లీ విరామ సమయంలో స్వయంగా వీడియో కాల్ ద్వారా తులసితో మాట్లాడాను. చికిత్సలో ఎలాంటి లోపం లేకుండా చూడాలని వైద్యులను, స్థానిక నాయకులను ఆదేశించాను. ఈ చికిత్సకు ఎంత ఖర్చైనా నేను వెనకాడను. నా సొంత ఖర్చుతోనైనా లేదా సీఎం సహాయ నిధి ద్వారానైనా పూర్తి వైద్యాన్ని అందిస్తాను. ఒక నాయకుడిగా కాకుండా మీ ఇంటి సొంత మనిషిగా ఆమెకు అండగా ఉంటాను. ఇచ్చిన మాటకు కట్టుబడి తులసి మళ్లీ తన కాళ్లపై తాను నడిచేలా చేయడమే నా సంకల్పం.

## ముగిసిన శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి ఆలయ శిఖర ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు పట్టణంలోని శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి దేవస్థానంలో శిఖర ప్రతిష్ఠ మహా కుంభాభిషేక పూజా కార్యక్రమాలు వైభవంగా ముగిసాయి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు . గత మూడు రోజులుగా గూడూరు పట్టణంలోని శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి దేవస్థానంలో జరుగుతున్న శికర ప్రతిష్ట మహా కుంభాభిషేక పూజా కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి ముందుగా విశ్వక్సేన పూజ అగ్ని ధాన్యం విశేష మూల మంత్ర హోమం శిఖర ప్రతిష్ట మహా పూర్ణాహుతి అర్చకులు వైభవంగా నిర్వహించారు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు భక్తులు అధిక సంఖ్యలో కుంబాభిషేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు పాలకమండలి చైర్మన్ శివకుమార్ మరియు ఈవో రవికృష్ణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## అడవి జంతువుల కోసం గుర్తుతెలియని వ్యక్తులు పరిచిన విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి దుర్మరణం



ప్రజా భూమి ప్రతినిధి బంగారుపాళ్యం

పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం, గుంతూరు గ్రా కాలనీ కి చెందిన చిన్న స్వామి, 40 సంవత్సరాలు, గ్రా/శీ సుబ్రహ్మణ్యం, గ్రా యానాది ఎలక్ట్రికల్ వైర్ తగిలి దుర్మరణం చెందారు. ఆగస్టు 15 వ తేదీ రాత్రి 9.00 గంటల ప్రాంతంలో గుంతూరు గ్రామ సమీపంలో, అడవికి దగ్గరగా ఉన్న మామిడి తోపులో లిగుర్తు తెలియని వ్యక్తులు అడవి జంతువుల కోసం విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి ఉన్నారు. మేత కోసం వెళ్లిన ఆవు ఇంటికి రాకపోవడంతో పాడి రైతు చిన్న స్వామి దానిని వెతుక్కుంటూ మామిడి తోపు వద్దకు వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు ఆ విద్యుత్ తీగల కు తగిలి తీవ్రంగా కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందారు. సదరు మామిడి తోటబంగారుపాలెం మండలం, 170-గొల్లపల్లి గ్రామానికిచెందిన నరసింహం నాయుడు గారికి చెందినది. సమాచారం అందుకున్న వెంటనే బంగారుపాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అడవి ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదకరమైన వైర్లు పెట్టవద్దని, అలాంటివి కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు గ్రామ ప్రజలను కోరారు.

## 24న ఛలో కలెక్టరేట్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

సామాజిక శంఖారావంలో వెలుగు చూసిన దళిత సమస్యల పరిష్కారానికై ఈనెల 24న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య వెల్లడించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సామాజిక శంఖారావంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జూలై 15వ తేదీ నుంచి నియోజకవర్గంలో సామాజిక శంఖారావం కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. సమస్యలను సచివాలయం స్థాయి నుంచి ఆర్డీవో వరకు తీసుకెళ్లిన పరిష్కారం కాలేదన్నారు. స్వాతంత్రం సిద్ధించి 80 ఏళ్ళు దాటినా దళితవాడల్లో ఇంకా సామాజిక అంతరాలు, అస్పృశ్యతలు వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నాయని వాపోయారు. కొన్ని గ్రామాల్లో దళితులకు ఇప్పటికీ ఆలయ ప్రవేశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారింకా అంటరానివారుగానే పరిగణించబడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. దళితవాడలు కనీస మౌలిక వసతులకు నోచుకోలేదని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులకు శ్మశానాలు లేక కాలువ గట్లపై అంత్యక్రియలు నిర్వహించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. దళితవాడల్లో అంటరానితనం, కుల వివక్ష, మౌలిక వసతుల లేమిపై కమిటీలు వేశామనీ, ఛలో కలెక్టరేట్ కు దళితులు పెద్ద ఎత్తున హాజరై ఆందోళనలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, కేవీపీఎస్ నాయకులు వెంకటేష్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కలవగుంట భారత్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

కొగిల కుటుంబానికి చెందిన వివాహ వేడుక చిన్న సింగమల లో నీ ,ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. లింగమనాయుడు పల్ సర్పంచ్ కే. మనోజ్ కుమార్( కృష్ణవేణి దంపతుల పెద్ద కుమారుడు మధు,, కే. జనార్ద నరెడ్డి, రంగమ్మ దంపతుల కుమార్తె జ్ఞానబిందు,తో వివాహం జరిగింది.ఈ వివాహ వేడుకకు కలవగుంట భరత్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకకు ఓంకార్,ముని చంద్ర ,ధన,మురళి ,బాలు,సతీష్ ,శ్యామ్,మౌళి ,సురేష్ మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ నల్ల గంగమ్మ ఊరేగింపు మహోత్సవం పాల్గొన్న : దండి నరేంద్ర



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీ శ్రీ శ్రీ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ కంఠ రమేష్ ప్రత్యేక ఆహ్వానం మేరకు, మా తండ్రి దండి రాఘవయ్య (శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యులు)తో కలిసి నల్ల గంగమ్మ తల్లి ఊరేగింపులో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. అమ్మవారి కృప ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, శ్రీకాళహస్తి ప్రాంతం సుభిక్షంగా, శాంతియుతంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రార్థించాను. శ్రీ శ్రీ శ్రీ నల్ల గంగమ్మ తల్లి ఊరేగింపు అత్యంత భక్తిశ్రద్ధలతో, క్రమబద్ధంగా, అద్భుతంగా నిర్వహించిన కంఠ రమేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా లైబ్రరీ చైర్మన్ రెడ్డివారి గురవరెడ్డి, శ్రీ ధర్మరాజుల గుడి చైర్మన్ ఎం.ఎస్. రెడ్డి , అర్ధనారీశ్వరి ఆలయ చైర్మన్ సునీత , ముత్యాలమ్మ గుడి చైర్మన్ రేణుకాదేవి, వరదరాజుల గుడి చైర్మన్ అద్దంకి భాగ్యలక్ష్మి, పసుపులేటి నవీన్ , గోవింద్ , యాదగిరి, వెంకటేష్ చౌదరి, ధారా పాండు ,శివారెడ్డి, ఆర్ముగం తదితర నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## గూడూరులో ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు

గూడూరు పట్టణంలోని న్యూ బాలాజీ నగర్ ఆవరణలో వెరిటాస్ జూనియర్ కాలేజీ ఆవరణలో సోమవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఎం.వి. రావు ఫౌండేష న్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వెరిటాస్ జూనియర్ కళాశాల చైర్మన్ మరియు కరస్పాండెంట్ నాదెండ్ల హరిబాబు, సుకుమార్ నాయుడు ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు గారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలవన చేసారు. గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ ఇతర ప్రాంతాల నుంచి కంటి సమస్యలతో బాధపడే వారు ఈ శిబిరానికి హాజరయ్యారు. కోట పట్టణానికి చెందిన రమేష్ ఐ కేర్ నేత్ర వైద్యుడు డాక్టర్ వి .రమేష్ బాబు నేత్ర సమస్యలతో బాధపడే వారికి కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించారు. ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా 11701 కార్యక్రమంగా నిర్వహిం చారు. గూడూరు పట్టణం నుంచి వందల మంది ఈ శిబిరానికి హాజరై నేత్ర సమస్యలను చూపించుకున్నారు. దృష్టిలోపం ఉన్న వారికి అతి తక్కువ ధరకు కంటి అద్దాలు పంపిణీ చేయనున్నామని, కంటిలో శుక్లాలు ఇతర సమస్యలతో బాధపడేవారికి తిరుపతి పట్టణానికి చెందిన వాసన ఐ కేర్ లో శస్త్ర చికిత్సలు చేయించి వారికి నెలకు సరిపడా మందులను ఉచితంగా ఇవ్వనున్నామని ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, డాక్టర్ సుగుణమ్మ, ప్రిన్సిపాల్ దొగ్గోలు బాబు రెడ్డి, కోలా మీరయ్య నాయుడు అంగన్వాడి టీచర్ ఎం షాజీదా కళాశాల అధ్యాపకులు ఉపాధ్యా యులు విద్యార్థులు గూడూరు పట్టణ వాసులు పాల్గొన్నారు.



## గూడూరు నియోజకవర్గ నాయకులు వైసిపి సిఈసి మెంబర్ ఎలసిరి గోపాల్ రెడ్డి ని కలిసిన వైసిపి బ నూతన జిల్లా యువజన అధ్యక్షుడు డాక్టర్ మేరీగ రేవంత్ చక్రవర్తి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, వైయస్ జగన్మోహన్ రెడ్డిగా శ్రీశ్రీ ఆదేశాల మేరకు, నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగ అధ్యక్షునిగా డాక్టర్ మేరీగ రేవంత్ చక్రవర్తి నియమితులయ్యారు.డాక్టర్ మేరీగ రేవంత్ చక్రవర్తి సోమవారం నాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ సిఈసి మెంబర్ ఎలసిరి గోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారులి.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రేవంత్ చక్రవర్తికి ఎలసిరి గోపాల్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు సూచనలు చేశారు:లియువతను సమాయత్తం చేయడం: మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న యువతను వైఎస్సార్‌సీపీ వైపు ఆకర్షించి, వారిని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా భాగస్వామ్యులను చేయాలని కోరారు. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్తూ, ప్రజల సమస్యలపై యువజన విభాగం ముందుండి పోరాడాలని దిశా నిర్దేశం చేశారు.తనకు సలహాలను సూచనలను ఇచ్చిన వహించిన ఎలసిరి గోపాల్ రెడ్డి గారికి డాక్టర్ మేరీగ రేవంత్ చక్రవర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## దౌర్యంగా ఇంటి దారిని ఆక్రమించారని మహిళ ఫిర్యాదు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

సైదాపురం మండలం తూర్పు పూండ్ల గ్రామ పరిధిలోని గమల్లపాలెంలో తన ఇంటికి వెళ్లే దారిని ఎలాంటి సంబంధం లేని వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పర్చూరు శ్రీదేవి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు చేశారు. ఆ పిర్యాదులో ఆమె 2007 సంవత్సరం మే నెల 18వ తేదీన జడపల్లి వెంకమ్మ, జడపల్లి శ్రీనివాసులు వద్ద స్థలం కొనుగోలు చేసి అప్పటి నుంచి ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ నివాసం ఉంటున్నామని తెలిపారు. అయితే తమ ఇంటికి వెళ్లేందుకు ఎన్నో సంవత్సరాలుగా ఉపయోగిస్తున్న దారిని పర్చూరు వెంకటాద్రి అనే వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించి అడ్డంకులు సృష్టిస్తూ నానా బూతులు తిడుతూ నానాయాగీ చేస్తున్నారని పిర్యాదు చేశారు. ఈ విషయంపై ఆగస్టు 4న సైదాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వారు రెవెన్యూ అధికారులను ఆశ్రయించాలని పోలీసులు సూచించారని పేర్కొన్నారు.అధికారులు స్పందించి వివాదానికి కారణమైన స్థలాన్ని, దారిని అధికారులు పరిశీలించి గ్రామస్థాయి పరిస్థితులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని శ్రీదేవి కోరారు. ఆక్రమణను తొలగించి, రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న వ్యక్తిపై తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నాయుడుపేట కోర్టు లో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన



ప్రజాభూమి ప్రతినిధి(నాయుడుపేట)

నాయుడుపేట కోర్టులో సోమవారం న్యాయవాదులు విధులకు బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భం గా నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు పసల చెంగయ్య మాట్లాడుతూ ఇటీవల అనంతపురంలో ఒక న్యాయవాదిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించి, అసభ్యకరంగా మాట్లాడడాన్ని ఆయన ఖండించారు. న్యాయవాదిపై దురుసుగా ప్రవర్తించిన పోలీస్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టాన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి డీమ్డ్ యూనివర్సిటీలో ఘనంగా ఓరియంటేషన్ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం మల్లవరం గ్రామం సమీపంలో నూతనంగా నిర్మించిన మల్లారెడ్డి (ఎంఆర్) డీమ్డ్ యూనివర్సిటీలో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ ఓపెన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య విద్యావేత్తలు, అతిథులుగా హాజరయ్యారు. మల్లారెడ్డి డీమ్డ్ యూనివర్సిటీ ఫౌండర్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, యూనివర్సిటీ ఛాన్సలర్ మహేందర్‌రెడ్డి, ఎంఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ భద్రారెడ్డి పాల్గొని ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనివర్సిటీలో అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు, విద్యా అవకాశాలు, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులపై అవగాహన కల్పించారు.నూతన విద్యార్థులకు నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత విద్య లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం పట్ల హర్షం - గాలి మురళి నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

కూటమి ప్రభుత్వంలో రైతులకు, రైతే రాజు అన్న చందాన ప్రభుత్వం రైతులను గుర్తించి రైతులకు గరిష్టంగా గిట్టుబాటు ధరను కల్పించడం పట్ల పార్టీలకతీతంగా రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు కూటమి ప్రభుత్వానికి రైతులు ధన్యవాదాలు తెలియజేస్తూ, యూరియా కొరతను యాప్ లేకుండా మరియు వరి కోత యంత్రాలు, స్ప్రేయర్లు, తార్పాలిన్ పట్టలు, వ్యవసాయ పరికరాలను డిప్ ద్వారా కాకుండా అందుబాటులోకి తెస్తే రైతులు ఆనందం వ్యక్తం చేస్తారని మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు కోరారు. గత ప్రభుత్వంలో ఎటువంటి వ్యవసాయ పరికరాలను ఇచ్చిన చరిత్ర లేదని గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మంది రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పరికరాలను ఇచ్చిన ఘన నారా చంద్రబాబు నాయుడు కి, దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కి దక్కిందని కొనియాడారు.

# ప్రజాభూమి



మంగళవారం 18 ఆగష్టు 2026

## రేణిగుంట మండలంలోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి - పి. మురళి డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

కుర్రకాలువ సర్వే నంబర్లు 171, 172, 174లో పద్మానగర్ వాసులకు ఇంటి స్థలాలు కేటాయించాలి. రేణిగుంట మండలంలోని పేదలు, నిరుపేదలు, కార్మికులు, అర్హులైన లబ్ధిదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారికి ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ సహాయం, మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి. మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో రేణిగుంట మండలంలోని పలు పేదల కాలనీల్లో పర్యటించిన పి. మురళి, అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి మాట్లాడారు. రేణిగుంట మండలంలో అనేక



మంది పేద కుటుంబాలు సొంత ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కుర్రకాలువలోని సర్వే నంబర్లు 171, 172, 174లో గత ప్రభుత్వం పేదలకు కేటాయించిన జగనన్న కాలనీలో ఖాళీగా ఉన్న సుమారు 150 ప్లాట్లను గుర్తించి, పద్మానగర్‌లో నివసిస్తున్న అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, చాలా కాలంగా సీపీఐ అధికారులు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికే రేణిగుంటలో నలుగురు తహసీల్దార్లు మారినా పద్మానగర్ పేదల తలరాతలు మాత్రం మారలేదని విమర్శించారు. ఇప్పటికే ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు తాము వ్యతిరేకం కాదని, వారికి ప్రభుత్వం ఇళ్లు నిర్మించుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించి,మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అదే విధంగా పద్మానగర్‌లోని అర్హులైన పేదలకు కూడా న్యాయం చేసి ఇంటి స్థలాలు కేటాయించాలని అన్నారు. రేణిగుంట మండలం రెవిన్యూ తాసిల్దార్ పేదల దగ్గరకు వచ్చి ప్రతి ఒక్కరికి అర్హులైనటువంటి పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే బాధ్యత మాది అని పేదలకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేతారి రాధాకృష్ణ సిపిఐ మండల కార్యదర్శి వైయస్ మనీ ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కార్తీకు పార్టీ నాయకులు సెల్వ బాల చంద్ర శివగామి అమ్ములు మనీ విక్రమ్ రాజేశ్వరమ్మ సాయమ్మ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 15 శాతం స్టైపెండ్ పెంపు కోసం ఏపీజూడాకు మద్దతుగా జూనియర్ డాక్టర్ల నిరసన

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ఏపీ జూడా పిలుపు మేరకు 15 శాతం స్టైపెండ్ పెంపు డిమాండ్‌కు మద్దతుగా తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్లు సోమవారం నిరసన చేపట్టారు. స్టైపెండ్ పెంపు విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి, వైద్య విద్యార్థులు మరియు జూనియర్ డాక్టర్లకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. నిరసనలో భాగంగా జూనియర్ డాక్టర్లు అత్యవసర, అత్యవసరం కాని వైద్య సేవలను నిలిపివేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. వైద్య విద్యను అభ్యసిస్తూ ఆసుపత్రుల్లో నిరంతరం విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లకు ప్రస్తుత స్టైపెండ్ సరిపోవడం లేదని వారు పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన వ్యయాలు, విద్యా ఖర్చులు, విధుల ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని 15 శాతం స్టైపెండ్ పెంపును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, అనేక గంటల పాటు విధులు నిర్వహిస్తూ ప్రజారోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్‌పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, స్టైపెండ్ పెంపుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. 15 శాతం స్టైపెండ్ పెంపు అమలు అయ్యే వరకు ఏపీ జూడాకు సంపూర్ణ మద్దతు కొనసాగిస్తామని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ జూనియర్ డాక్టర్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీకి చెందిన పలువురు జూనియర్ డాక్టర్లు పాల్గొని, ఐక్యంగా 15 శాతం స్టైపెండ్ పెంపు కోసం నినాదాలు చేశారు.

## విద్యుత్ స్తంభాల పనులతో నీటి సరఫరాకు అంతరాయం వెంటనే స్పందించిన పంచాయతీ అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి:- బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలం నెలవాయి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ స్తంభాల పనుల్లో అనుకోకుండా గ్రామ తాగునీటి పైపులైన్ దెబ్బతినడంతో కాలనీవాసులు రెండు రోజుల పాటు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ స్తంభాల కోసం గుంతలు తవ్వే సమయంలో పైపులైన్‌కు నష్టం జరగడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.ఈ సమస్యను గుర్తించిన కాలనీవాసులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, పంచాయతీ కార్యదర్శి వెంటనే స్పందించి మరమ్మత్తు పనులను చేపట్టించారు. సిబ్బంది యుద్ధప్రాతిపదికన పైపులైన్‌ను సరిచేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. రెండు రోజులుగా నీటి కోసం ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులకు మళ్లీ నీరు అందుబాటులోకి రావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన పంచాయతీ కార్యదర్శికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## నాయుడుపేటలో 32 వార్డుల విభజన ఖరారు




ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డులు ఉండగా వాటిని అధికారికంగా 32 వార్డులుగా చేస్తూ వాటికి సంబంధించి సోమవారం అధికారిక షెడ్యూల్ విడుదల అయింది..ఈ సందర్భంగా ఇప్పటివరకు 25 వార్డులు ఆడడంతో నాయుడుపేట మునిసిపాలిటీ పరిధిలోని మొత్తం జనాభా పెరగడం వల్ల వాటిని 32 వార్డులుగా విభజిస్తూ ప్రతి వార్డుకు,తూర్పు,పడమర, ఉత్తరం,దక్షిణం,సరిహద్దులను అధికారులు ఖరారు చేయడం జరిగింది.వార్డుల సరిహద్దుల్లో ఎన్ హెచ్ 16, రైల్వే ట్రాక్, స్వర్ణముఖి నది,ప్రధానా రహధారులు కాలువలు తదితర ప్రాంతాలను ప్రాతిపదికగా తీసుకున్నారు..

## నాయుడుపేట ఏఎంసీ కార్యదర్శిగా గుణశేఖర్

### ఏఎంసీ చైర్మన్ ఉయ్యాలను కలిసిన గుణశేఖర్



ప్రజా భూమి ప్రతినిధి (నాయుడుపేట)

తిరుపతి జిల్లా నాయుడుపేట అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా గుణశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం కార్యదర్శి గునశేఖర్ సులూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కార్యదర్శి గుణశేఖర్ ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన గుణశేఖర్ ఏఎంసి కార్యాలయ సిబ్బంది సహకారంతో ఏఎంసి అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఈరోజు రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ ధర్నా కు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానా యుడు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యల పైన తీవ్ర నిర్లక్ష్యాన్ని కనుబరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రధానంగా శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో అనేక రైతాంగ సమస్యలు ఉన్నాయన్నారు తిరుపతి జిల్లాను కర్నూలు జిల్లాగా ప్రకటించాలని డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు ప్రతి నెల 10 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య రూరల్ మండల కార్యదర్శి మించల శివకుమార్ రైతు సంఘం నాయకులు మల్లయ్య, మనీ, కృష్ణయ్య, రూపేష్ కుమార్, బాబు రాజ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



ప్రజా భూమి ప్రతినిధి(నాయుడుపేట)

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాయుడుపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ పార్క్ వద్ద మున్సిపల్ కార్మికులు మానవ హారం నిర్వహించారు.మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ కార్మికులు,ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం,ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డిపల్లి చెంగయ్య, నాయుడుపేట సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్.ముకుంద తదితరులు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు ఎండ,వర్షం, పండుగలు,సెలవులు అనే తేడా లేకుండా పట్టణ ప్రజలకు పారిశుద్ధ్యం,చెత్త సేకరణ, డ్రైనేజీ నిర్వహణ తదితర అత్యవసర సేవలను అందిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణను పూర్తిగా ఉపసంహరించాలని,కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.మున్సిపల్ ఉద్యోగులు,కార్మికుల వేతనాలు, సేవా పరిస్థితులను మెరుగుపరిచేందుకు 12వ పే రివిజన్ కమిషన్ (పి ఆర్ సి )ను వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, బూట్లు,యూనిఫాం, ఇతర రక్షణ పరికరాలను క్రమం తప్పకుండా అందించాలని కోరారు.మున్సిపల్ కార్మికుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,రాష్ట్ర అసెంబ్లీలో చర్చించి పరిష్కారానికి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు,సీఐటీయూ నాయకులు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు శ్రీనివాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక...




ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

బండారుపల్లి గ్రామంలో జడ్పీ హైస్కూల్ నందు 1988 -89 సంవత్సరంకు సంబంధించి పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు కలిసి వారి గురువులకు పాదపూజ నిర్వహించి వారి వద్ద నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు వారిని శాలువాలతో సత్కరించి బొకే మేమంటూ అందజేసినారు పూర్వ విద్యార్థులు పలు విభాగాలలో స్థిరపడి ఉన్న అందరూ కూడా విచ్చేసి ఆత్మీయంగా 37 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరినొకరు ఆలింగనము చేసుకొని ఒకరికొకరు క్షమ సమాచారాలు తెలుసుకున్నారు ఆనందంగా ఉత్సాహభరితమైన వాతావరణంలో ఉల్లాసంగా గడిపి మంచి విందు భోజనం చేశారు వారు ఆత్మీయ సమావేశం ద్వారా పలు విషయాలు చర్చించుకుంటూ పాఠశాల అభివృద్ధి కోసం ఒక సమగ్రమైన ప్రణాళికతో ముందుకు పోవాలని త్వరలో పాఠశాలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్పంచుకుంటూ పాఠశాలకు ఒక కార్యక్రమాల నిర్వహణకు ఒక వేదికని తమ వంతుగా 8 -89పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించాలని తీర్మానించుకున్నారు అంతకుముందు కార్యక్రమంలో గురువులు వసంతమ్మ గరాజశేఖర్ వెంకటరమణ వారిని విద్యార్థులందరూ కలిసి శాలువాలతో సత్కరించి మేమంటు బొకే అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న 88 బ్యాచ్ కి చెందినటువంటి మిత్రుడు అయినటువంటి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురవారెడ్డిని మిత్రులంతా కలిసి శాలువాగప్పి పుష్పగుచ్ఛ అందజేసి మెమంటూ ఇచ్చి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఒకరినొకరు మిత్రులు 37 సంవత్సరాల తర్వాత కలిసిన తర్వాత ప్రతి ఒక్కరు ఒకరినొకరు సత్కరించుకొని గౌరవించుకున్నారు ఈ కార్యక్రమంలో 1988- 89 సంవత్సరంలో చదువుకున్న అందరూ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావివ్వొద్దు

### అర్హులైన నేతన్నలకు న్యాయం చేయాలి - ఎంపీ గురుమూర్తి




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకంలో అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతోందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి వారి సమస్యలను వివరించడంతో పాటు, అర్హులైన నేత కార్మికుల వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. మగ్గాలు ఉన్న నిజమైన చేనేత కార్మికులను పక్కనపెట్టి, మరణించిన వ్యక్తుల పేర్లతో, విదేశాల్లో ముఖ్యంగా దుబాయ్‌లో ఉన్నవారి పేర్లతో, అసలు మగ్గాలు లేని వారికి కూడా పథకం కింద లబ్ధి చేకూర్చడం అత్యంత దారుణమని ఎంపీ గురుమూర్తి అన్నారు. అర్హులైన దాదాపు 150 మంది మగ్గం కార్మికుల వివరాలను కలెక్టర్‌కు సమర్పించినట్లు తెలిపారు. ఈ జాబితాపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన జరిపి, నిజమైన అర్హులను గుర్తించి వారికి పథకం ద్వారా న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు ఎంపీ తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయాలకు తావివ్వడం సరికాదని, ఎవరైతే పథకానికి అర్హులో వారందరికీ కచ్చితంగా ప్రభుత్వ సంక్షేమ పథకం అందాలని స్పష్టం చేశారు.గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా అమలు చేశామని ఎంపీ గురుమూర్తి గుర్తుచేశారు. అదే విధంగా ప్రస్తుతం కూడా నిజమైన అర్హులైన చేనేతకార్మికులకు ఎలాంటి వివక్ష లేకుండా పథకం అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావివ్వరాదని ఆయన అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

## ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హెచ్ఐవీ, ఎయిడ్స్, టీబీ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఎం.తిప్పేస్వామి సూచించారు. సోమవారం హిందూపురం పట్టణంలోని ఎస్‌డీజీఎస్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, చైతన్య స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది, ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెచ్ఐవీతో జీవిస్తున్న వారిపట్ల వివక్ష చూపకుండా సమాజంలో సమానంగా చూడాల్సిన అవసరం గురించి విద్యార్థులకు వివరించారు. హెచ్ఐవీ నివారణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, 2017 హెచ్ఐవీ--ఎయిడ్స్ చట్టం, ఉచిత వైద్య సేవలు, టోల్‌ఫ్రీ నంబర్ 1097 తదితర అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్ఐవీ సంక్రమణకు ప్రధాన కారణాలు, రక్త మార్పిడి, కలుషిత సిరంజీలు, అసురక్షిత లైంగిక సంబంధాలు వంటి అంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. హెచ్ఐవీకి సంబంధించిన మొదటి దశ నుంచి నాలుగో దశ వరకు వ్యాధి తీవ్రత, తీసుకోవాల్సిన చికిత్స, జాగ్రత్తలను ప్రాజెక్టు మేనేజర్ తిప్పేస్వామి వివరించారు. చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దు కోగలరన్నారు. చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. హెచ్ఐవీపై అపోహలు వీడి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త బి.రాజన్న, కళాశాల భౌతిక విద్యా సంచాలకులు హేమంత్‌కుమార్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఎం.ఆర్.ఫణీంద్ర, చైతన్య సంస్థ సిబ్బంది, ఏఎన్ఎంలు మంజుల, ముంతాజ్, భారతి, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో ఘనంగా గంగమ్మ తల్లి జాతర గెరిగి ఊరేగింపు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట గ్రామదేవత శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆగస్టు 17 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు జరిగే జాతరలో భాగంగా తొలి ఘట్టమైన గెరిగి ఊరేగింపు భక్తుల కోలాహలం, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గెరిగిని రేణిగుంట పురవీధుల్లోఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మరో రెండు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

## అట్రాసిటీ కేసు బాధితుడికి మన తిరుపతి ప్రెస్ క్లబ్ అండగా



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

అట్రాసిటీ కేసు వ్యవహారంలో తీవ్ర మనోవేదనకు గురవుతున్న బాధితుడికి మన తిరుపతి ప్రెస్ క్లబ్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. గత మూడు రోజులుగా తనపై వరుస ప్రకటనలు చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో, ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని మన తిరుపతి ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. ఒక వ్యక్తిపై ఆరోపణలు వచ్చినప్పుడు వాస్తవాలను నిర్ధారించకుండా పదేపదే ప్రచారం చేయడం వల్ల అతని వ్యక్తిగత ప్రతిష్ఠతో పాటు మానసిక స్థైర్యం దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొంది. బాధితుడిని దళిత వ్యతిరేకిగా చిత్రీకరించే ప్రయత్నాలు జరిగాయన్న ఆరోపణలపై కూడా అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని కోరింది. రాజకీయ విభేదాలు, వ్యక్తిగత ఆరోపణలను పక్కన పెట్టి చట్టపరమైన ప్రక్రియను గౌరవించాలని సూచించింది. బాధితుడు తన ప్రాణాలకు సంబంధించి ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో, సంబంధిత అధికారులు ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి ఆయనకు అవసరమైన భద్రత, న్యాయపరమైన సహకారం అందించాలని మన తిరుపతి ప్రెస్ క్లబ్ కోరింది. బాధితుడికి న్యాయం జరిగే వరకు మన తిరుపతి ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని, వాస్తవాలు వెలుగులోకి రావడానికి తన వంతు సహకారం అందిస్తుందని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు స్పష్టం చేశారు.

## శ్రీ మాతమ్మ ఉత్సవాలకు మేకల తిరుమల రెడ్డి దంపతులు 25000 విరాళం

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం కుప్పం బాదూరు పంచాయతీ ఒడ్డీ కాల్వ గ్రామంలో జరుగుతున్న శ్రీ మాతమ్మ తిరునాళ్లకు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడుశ్రీ మేకల తిరుమలరెడ్డి శ్రీ మాధవి దంపతులు ఉత్సవాల నిర్వహణకు రూ. 25000 విరాళంగా అందజేశారు., ఆదివారం గ్రామానికి విచ్చేసిన టిడిపి అధ్యక్షులు రెడ్డి దంపతులకు గ్రామ పిన పెద్దలు అత్తూరు విజయ్ కుమార్, తుంబూరు చంద్రయ్య, అత్తూరు రమేష్, అత్తూరు చిన్నబ్బా, కల్లం భాగం రాజేంద్ర, తదితరులు ఘన స్వాగతం పలికారు. శ్రీ మాతమ్మకు తిరుమలరెడ్డి, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ఉన్నత పదవుల్లో అలంకరించాలని గ్రామస్తులు, అమ్మవారి అర్చకులు ఆశీర్వదించారు. .ఈ ఉత్సవ కార్యక్రమంలో పట్నం రామయ్య, అరగొండ నరసింహులు, అత్తూరు బాబయ్య, శ్రీపతి గజేంద్ర, అత్తూరు రామనాథం, గ్రామస్తులు, పాల్గొన్నారు..



# కార్పొరేట్ ఆసుపత్రి ప్రారంభానికే పరిమితమైన కేంద్ర మంత్రి పర్యటన..!

- ప్రభుత్వాసుపత్రి గడప తొక్కని ప్రతాప్‌రావు జాదవ్
- సిటీ స్కాన్ కోసం ఏళ్లుగా ఎదురుచూపులు.. -నర్సింగ్ సిబ్బంది కొరతతో సేవలపై భారం
- జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల పరిశీలన కూడా కరవు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నప్పటికీ.. కేంద్ర ఆయుష్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ హిందూపురం పర్యటన మాత్రం కార్పొరేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికే పరిమితమైంది. హిందూపురం వచ్చిన కేంద్ర మంత్రి ఓ కార్పొరేట్ ఆసుపత్రిని ప్రారంభించి, దాని సేవలను ప్రశంసించి వెళ్లిపోయారు. ఆయన వెంట స్థానిక ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఉన్నప్పటికీ పట్టణంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిని మాత్రం సందర్శించకపోవడం విమర్శలకు దారితీస్తోంది.



**ప్రభుత్వాసుపత్రి సమస్యలు కనిపించలేదా...!**

హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రి చుట్టుపక్కల ప్రాంతాల పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రధాన వైద్య ఆధారంగా ఉంది. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో రోగులు వైద్యం కోసం ఇక్కడికి వస్తుంటారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయి. అయినప్పటికీ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు కేంద్ర మంత్రి కనీసం పరిశీలన చేయకపోవడం చర్చనీయాంశమవుతోంది. కేంద్ర ఆరోగ్య శాఖకు చెందిన మంత్రి పట్టణానికి వచ్చినప్పుడు ప్రభుత్వాసుపత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా తెలుసుకుంటారని ప్రజలు ఆశించారు. అయితే ఆ దిశగా ఎలాంటి చర్య లేకపోవడం నిరాశ కలిగించింది.

**ఏళ్లుగా సిటీ స్కాన్ కోసం ఎదురుచూపులు**

జిల్లా ప్రభుత్వాసుపత్రిలో సిటీ స్కాన్ సౌకర్యం లేకపోవడం ఏళ్లుగా ప్రధాన సమస్యగా కొనసాగుతోంది. అత్యవసర పరిస్థితుల్లో సిటీ స్కాన్ అవసరమైన రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. ప్రభుత్వ ఆసుపత్రిలోనే సిటీ స్కాన్ సౌకర్యం కల్పించేందుకు కేంద్ర స్థాయిలో చొరవ తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ సమస్యను పరిశీలించే అవకాశం కూడా లేకుండా మంత్రి పర్యటన ముగియడం పట్ల స్థానికులు పెదవి విరుస్తున్నారు.

**నర్సింగ్ సిబ్బంది కొరత.. ఉన్న వారిపైనే పని భారం**

ఆసుపత్రిలో పూర్తిస్థాయి నర్సింగ్ సిబ్బంది లేకపోవడం మరో ప్రధాన సమస్య. రోగుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది లేకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న వారిపైనే అదనపు పని భారం పడుతోంది. వైద్య సేవలు సక్రమంగా అందాలంటే అవసరమైన మేరకు నర్సింగ్, వైద్య సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉంది. కేంద్ర మంత్రి ఆసుపత్రిని సందర్శించి ఉంటే సిబ్బంది కొరత, పని భారం వంటి సమస్యలు ఆయన దృష్టికి నేరుగా వెళ్లేవని పలువురు పేర్కొంటున్నారు.

**జాతీయ ఆరోగ్య మిషన్ పరిస్థితిపై సమీక్ష ఏదీ..**

జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రుల్లో పలు కార్యక్రమాలు అమలవుతున్నాయి. వాటి ద్వారా పేదలకు అనేక వైద్య సేవలు అందుతున్నాయి. ఈఱ కార్యక్రమాల అమలు తీరు, అవసరమైన వసతులు, వైద్య పరికరాలు, సిబ్బంది కొరత తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. అయితే కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హిందూపురం వచ్చినా జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలను పరిశీలించకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**కార్పొరేట్ ఆసుపత్రికి సమయం ఉంది.. ప్రభుత్వాసుపత్రికి లేదా...**

కార్పొరేట్ ఆసుపత్రుల అభివృద్ధిని ఎవరూ వ్యతిరేకించడం లేదు. అయితే ప్రభుత్వాసుపత్రులపై కూడా అదే స్థాయిలో దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి హాజరై దాని సేవలను ప్రశంసించిన కేంద్ర మంత్రి అదే పట్టణంలో ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించకపోవడం పట్ల ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. పేద ప్రజలు ఆధారపడే ప్రభుత్వ ఆసుపత్రికి కనీసం ఒక గంట సమయం కేటాయించి సమస్యలను తెలుసుకుని ఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం పొందే అవకాశం ఉండేదని పలువురు అంటున్నారు.

**ప్రారంభోత్సవాలతో పాటు ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలి**

కేంద్ర మంత్రుల పర్యటనలు కేవలం ప్రారంభోత్సవాలు, సభలు, అభినందన కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలను తెలుసుకునే విధంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ సౌకర్యం, నర్సింగ్ సిబ్బంది కొరత, వైద్య పరికరాలు, మౌలిక వసతులు వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు తీసుకుంటే వేలాది మంది పేదలకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఉంటుంది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 224 అర్జీలు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి :జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి,

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు, భరత్ నాయక్, నాగార్జున, ట్రైని డిప్యూటీ కలెక్టర్. గీతాంజలి లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు :



రెవెన్యూ–143, పోలీస్–20, పంచాయతీ రాజ్–14, సర్వే సెటిల్మెంట్స్ మరియు భూ రికార్డులు–10,విద్యుత్ శాఖ –5, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ–5, స్వర్ణ గ్రామం – స్వర్ణ వార్డు –4, పౌర సరఫరాలు –3,
పురపాలక శాఖ –2, ప్రజారోగ్య శాఖ –2,
గ్రామీణాభివృద్ధి శాఖ –1, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ–1, రహదారులు మరియు భవనాలు– 1
ఏపీ క్రీడాసంస్థ –1, తుడా –1, కుటుంబ సంక్షేమ శాఖ–1,
జలవనరుల శాఖ –1, పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఎగుమతుల –1, గృహనిర్మాణ సంస్థ –1,అటవీ శాఖ –1, గనులు మరియు భూగర్భ శాఖ –1, పాఠశాల విద్య–1,
ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ –1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్–1, భూగర్భ జలాలు – 1, మత్స్య శాఖ –1 వెరసి మొత్తం 224. అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# శక్తి టీమ్ ఆధ్వర్యంలో మహిళలు, బాలల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

## అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించేందుకు టోల్‌ఫ్రీ నంబర్లపై అవగాహన.

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, బాలల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ శక్తి టీమ్‌ల ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గోసంరక్షణశాలలోని అగరబత్తి తయారీ పరిశ్రమ కార్మికులకు, చందమామ గ్రామంలో గ్రామస్తులకు, ఎం.ఆర్.పల్లి ఎం.పి.పి. పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గోసంరక్షణశాలలో మహిళా కార్మికులకు శక్తి యాప్ వినియోగం, చైన్ స్నాచింగ్‌పై అప్రమత్తత, గుర్తుతెలియని లింకులు మరియు వీడియో కాల్స్‌కు స్పందించకపోవడం, సెల్‌ఫోన్లు––సోషల్ మీడియా దుష్ప్రభావాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఓటీపీ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే పని ప్రదేశాల్లో వేధింపులు, మహిళలపై నేరాలు, మహిళల అక్రమ రవాణా, గృహ హింస, సోషల్ మీడియాలో ఫోటోలు పంచుకోవడం వల్ల కలిగే సమస్యలు, మహిళలు– బాలలకు సంబంధించిన ప్రస్తుత సామాజిక ఘటనలపై కేస్ స్టడీల ద్వారా వివరించారు. చందమామ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గుడ్ టచ్––బ్యాడ్ టచ్, బాలలపై వేధింపులు, బాలల అదృశ్యం మరియు కిడ్నాప్, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తత, మొబైల్ గేమ్స్, సైబర్ నేరాలు, లోన్ యాప్ మోసాలు, గుర్తుతెలియని లింకులు/వీడియో కాల్స్, ఓటీపీ మోసాలు, చైల్డ్ పోర్నోగ్రఫీ, డిజిటల్ అరెస్ట్, మహిళలపై నేరాలు, గృహ హింస, పని ప్రదేశాల్లో వేధింపులు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, ట్రాఫిక్ నిబంధనలు, అత్యవసర పోలీస్ సేవల వినియోగంపై కూడా సూచనలు చేశారు. ఎం.ఆర్. పల్లి ఎం.పి.పి. పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్––బ్యాడ్ టచ్, బాలలపై వేధింపులు, బాలల అదృశ్యం/కిడ్నాప్, మొబైల్ గేమ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగడం, నైతిక విలువలను పాటించడం, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవడం, చదువుకు ప్రాధాన్యత ఇవ్వడం, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం వంటి అంశాలపై శక్తి టీమ్ సిబ్బంది మార్గదర్శనం చేశారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా మహిళలు మరియు బాలల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నియంత్రణ, రహదారి భద్రత, అత్యవసర పోలీస్ సేవల వినియోగం తదితర అంశాలపై పోలీస్ సిబ్బంది నిరంతరం అవగాహ న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలు అప్ర మత్తంగా ఉండి, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం ఉన్న ప్పుడు వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మహిళలు, బాలల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని, సైబర్ మోసాలు మరియు ఇతర నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, బాలల రక్షణకు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.







# అబ్దుల్లా కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

## -కమిషనర్‌కు సూచించిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణ పరిధిలోని అబ్దుల్లా కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు వీరయ్య స్పందించారు. కాలనీలో కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు ఇటీవల ఎమ్మెల్యే బాలకృష్ణ నివాసానికి వెళ్లి పీఏ వీరయ్యకు తమ సమస్యలను వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన వీరయ్య సోమవారం అబ్దుల్లా కాలనీని సందర్శించి స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిశీలించా రు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకు న్నారు. ప్రధానంగా రహదారులు, మురుగు కాలువలు, వీధి దీపాలు, తాగునీరు వంటి మౌలిక వసతులు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని స్థానికులు వీరయ్య దృష్టికి తీసుకొచ్చారు. వర్షాలు కురిసిన సమయంలో రోడ్లు అధ్వానంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మురుగు కాలువల సమస్య కారణంగా పారిశుధ్య పరిస్థితులు కూడా దెబ్బతింటు న్నాయని తెలిపారు. అదేవిధంగా కాలనీలో తగినన్ని వీధి దీపాలు లేక రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని, తాగునీటి సరఫరా కూడా సక్రమంగా లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు వివరించారు. కాలనీలో నివసిస్తున్న ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించా ల్సిన అవసరం ఉందని వారు కోరారు. స్థానికుల సమస్యలను పూర్తిగా విన్న వీరయ్య వెంటనే స్పందించి సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, అబ్దుల్లా కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారులు, మురుగు కాలువలు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు కాలనీకి వచ్చి తమ సమస్యలను స్వయంగా పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పీఏ వీరయ్యకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపి అసెంబ్లీ అధ్యక్షులు నజీర్ అహమద్, ఐటీడీపి పట్టణ అధ్యక్షులు అనిల్ కుమార్, ఐటీడీపి జహీర్, మన్సూర్, అబ్దుల్లా కాలనీ వాసులు పాల్గొన్నారు.



# మాతమ్మ తిరునాళ్లకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరు

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

చంద్రగిరి మండలం బుచ్చినాయుడు పల్లి దళితవాడలో ఆదివారం జరిగిన మాతమ్మ తిరునాళ్లకు చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. గ్రామస్తులు ఆయనకు సాదర స్వాగతం పలికి అమ్మవారి దర్శనానికి తీసుకు వెళ్లారు. మాతమ్మను దర్శించుకున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సరదాగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలుకరిస్తూ యోగ క్షేమాలు అడగి తెలుసుకున్నారు. మాతమ్మ తిరునాళ్లకు వచ్చిన వారంతా చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో సెల్ఫీలు తీసుకుని సందడి చేశారు. అమ్మవారి తిరునాళ్ల ప్రాసస్త్యం తెలుసుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గ్రామస్తులతో కొంత సమయం సరదాగా గడిపారు. వయోవృద్ధులు, చిన్న పిల్లలతో కలసిమెలసి సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, బుచ్చిబాబు, ఎన్.మనోహర్‌కుమార్, ఎం.వాసు, డి.మస్తాన్, ఎ.రాము తదితరులు పాల్గొన్నారు.





# పెరట్లో గంజాయి మొక్కల సాగు.. ఇరువురు అరెస్ట్

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలం ఎర్రబల్లె గ్రామంలో ఇంటి పెరట్లో గంజాయి సాగు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీరామ్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎర్రబల్లె గ్రామానికి చెందిన చింత శేఖర్, చింత రమణ అనే వ్యక్తులు తమ ఇంటి పెరట్లో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నారని సమాచారం అందడంతో సీఐ శ్రీరామ్, ఎస్సై మధుసూదన్ రెడ్డి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నిందితుల వద్ద నుంచి గంజాయి మొక్కలు, 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఏఎస్సైలు వర్మ, జగన్మోహన్ రెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ - ప్రైవేట్ ఐటీఐలలో 2026-27/28 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడవ విడత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి జయవాడ,

ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటీఐలలో 2026–27/28 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడవ విడత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు విజయవాడ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ మరియు జిల్లా కన్వీనర్ ఎం. కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 19వ తేదీ సాయంత్రం 4.00 గంటలలోపు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని, అదే రోజు సాయంత్రం 5:00 గంటలలోపు సర్టిఫికెట్ల పరిశీలన (వెరిఫికేషన్) చేయించుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 20 వ తేదీన విజయవాడ ప్రభుత్వ ఐటీఐ నందు అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని, అభ్యర్థులు తమ మెరిట్ నంబర్ ప్రకారం ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగ్‌కు నేరుగా హాజరుకావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఐటీఐలలో ప్రవేశం పొందే ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర వర్గాల అభ్యర్థులు రూ. 60/– కాషన్ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, ప్రైవేట్ ఐటీఐలలో చేరేవారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత ఫీజు చెల్లించాలని తెలిపారు. మెరిట్ నంబర్, ఇతర పూర్తి వివరాల కోసం విజయవాడ ప్రభుత్వ ఐటీఐ హెల్ప్ డెస్క్‌ను గానీ, 0866–2475575, 94906 39639, 77804 29468 ఫోన్ నంబర్లలో గానీ సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ ఎం. కనకారావు ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం..

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజా భూమి ప్రతినిధి జయవాడ,



ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీకి నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం అందించేందుకు అధికారులు కృషిచేయాలని.. ప్రజల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, అర్జీదారులకు పరిష్కార వివరాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మొత్తం 176 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూకు సంబంధించి 52, పురపాలక–పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి 32, పోలీసు శాఖకు 24, పంచాయతీరాజ్‌కు 17 అర్జీలు వచ్చాయి. అదేవిధంగా వైద్య ఆరోగ్యం, స్వర్ణగ్రామం–స్వర్ణ వార్డుకు ఆరు చొప్పున అర్జీలు రాగా విద్యుత్, ఉపాధికల్పన, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు నాలుగు చొప్పున అర్జీలు వచ్చాయి. డీఆర్‌డీఏ, ఇంటర్మీడియెట్ విద్యకు మూడు చొప్పున, వ్యవసాయం, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, జాతీయ రహదారుల విభాగాలకు రెండేసి చొప్పున అర్జీలు వచ్చాయి. ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్, ప్రజా రవాణా, ఎక్సైజ్, అగ్నిమాపక, మత్స్య, ఐసీడీఎస్, ఇరిగేషన్, కార్మిక, మార్కెటింగ్, మైన్స్ అండ్ జియాలజీ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాస్థాయి అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని.. అర్జీల పరిష్కారానికి సంబంధించి నాణ్యత, సంతృప్తి స్థాయిలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, ఆగష్టు 18, 2026 | 12


# ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం

- సంతృప్తి స్థాయిలో జిల్లాను ముందంజలో నిలపాలి
- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 176 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీకి నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం అందించేందుకు అధికారులు కృషిచేయాలని.. ప్రజల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, అర్జీదారులకు పరిష్కార వివరాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మొత్తం 176 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూకు సంబంధించి 52, పురపాలక-పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి 32, పోలీసు శాఖకు 24, పంచాయతీరాజ్‌కు 17 అర్జీలు వచ్చాయి. అదేవిధంగా వైద్య ఆరోగ్యం, స్వర్ణగ్రామం-స్వర్ణ వార్డుకు ఆరు చొప్పున అర్జీలు రాగా విద్యుత్, ఉపాధికల్పన, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు నాలుగు చొప్పున అర్జీలు వచ్చాయి. డీఆర్‌డీఏ, ఇంటర్మీడియెట్ విద్యకు మూడు చొప్పున, వ్యవసాయం, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, జాతీయ రహదారుల విభాగాలకు రెండేసి చొప్పున అర్జీలు వచ్చాయి. ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్, ప్రజా రవాణా, ఎక్సైజ్, అగ్నిమాపక, మత్స్య, ఐసీడీఎస్, ఇరిగేషన్, కార్మిక, మార్కెటింగ్,



మైన్స్ అండ్ జియాలజీ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ అర్జీలను క్షుణ్నంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాస్థాయి అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని.. అర్జీల పరిష్కారానికి సంబంధించి నాణ్యత, సంతృప్తి స్థాయిలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## స్కేటింగ్‌లో ప్రతిభ చాటిన విజయవాడ చిన్నారులు

**అండర్-11 బాలుర విభాగంలో రెండు బంగారు, ఒక రజత పథకం సాధించిన బ్లెస్సన్ ఆనంద్, అండర్-14 విభాగంలో మూడు బంగారు, ఒక రజత పతకం సాధించిన ఘనత ఆనంద్ లకు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ప్రశంసలు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జోనల్ స్థాయి, రీజనల్ స్థాయి స్కేటింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించిన అండర్ -11 బాలుర విభాగానికి చెందిన నడికట్ల బ్లెస్సన్ ఆనంద్, అండర్-14 బాలికల విభాగానికి చెందిన నడికట్ల ఘనత ఆనంద్ ల తండ్రి వారి పిల్లలు సాధించిన విజయాల గురించి పీజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ కలిసి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ క్రీడల్లో ప్రతిభను ప్రదర్శిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకువస్తున్నందుకు చిన్నారులు ఇద్దరిని ప్రత్యేకంగా ప్రశంసించారు.సిఐఎస్సిఇ బోర్డు ఆధ్వర్యంలో ఈ సంవత్సరం జూన్ 6న రావులపాలెంలో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీలలో అండర్-11 బాలుర విభాగం రోడ్ రేస్ పోటీల్లో నడికట్ల బ్లెస్సన్ ఆనంద్ ఒక బంగారు, రోడ్ రేస్ లో ఒక బంగారు పథకాన్ని సాధించారు. అలాగే అండర్-14 బాలికల విభాగంలో రోడ్ రేస్ పోటీల్లో నడికట్ల ఘనత ఆనంద్ ఒక బంగారు పతకాన్ని, రింక్ రేస్ పోటీల్లో ఒక బంగారు పథకాన్ని సాధించారు. ఆగస్టు 6న రావులపాలెంలో నిర్వహించిన రీజనల్ స్థాయి పోటీలలో అండర్-11 బాలుర విభాగం రోడ్ రేస్ పోటీల్లో నడికట్ల బ్లెస్సన్ ఆనంద్ ఒక రజిత పథకాన్ని సాధించారు. అలాగే అండర్-14 బాలికల విభాగంలో రోడ్ రేస్ పోటీల్లో నడికట్ల ఘనత ఆనంద్ ఒక సిల్వర్ పతకాన్ని, రింక్ రేస్ పోటీల్లో ఒక బంగారు పథకాన్ని సాధించారు. రీజనల్ స్థాయి పోటీలలో అండర్-14 బాలికల విభాగంలో బంగారు పథకాన్ని సాధించిన నడికట్ల ఘనత ఆనంద్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడి, ఈ సంవత్సరం అక్టోబర్ లో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన ఘనత ఆనంద్, బ్లెస్సన్ ఆనంద్‌లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అభినందించారు. చిన్న వయస్సులోనే క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ క్రమశిక్షణతో సాధన చేసి పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, నిరంతర సాధన, క్రమశిక్షణతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. అండర్-14 విభాగంలో ఘనత ఆనంద్, బ్లెస్సన్ ఆనంద్ సాధించిన విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, వారి ప్రతిభకు తగిన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారుల తండ్రి నడికట్ల డేనియల్ ఆనంద్, కోచ్ ఎస్.కె పవన్ కుమార్ పాల్గొన్నారు.

## కూటమి రెండేళ్ల పాలన ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

**మచిలీపట్నం 3, 4 బూత్‌లలో జోరుగా 'డోర్ టు డోర్' ప్రచారం**

**పాల్గొన్న కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన 'డోర్ టు డోర్' కార్యక్రమం మచిలీపట్నం మండలంలో ఘనంగా జరిగింది. మండలంలోని 3, 4 బూత్‌ల పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. స్థానిక ప్రజలతో నేరుగా ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోపు సత్యనారాయణ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజల్లోనే ఉంటూ, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గిరి మహేష్, పీత రాము, బూత్ కన్వీనర్ బొట్ల సాయి, వంక రాంబాబు, గోపు వెంకట రమణ, బొట్ల వెంకటేశ్వరరావు, గణపాభట్ల రాజు, మారుబోయిన వెంకట చలం, గమ్మిడి ఇమ్మాన్యుయేల్, చిటికినేటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 22వ రోజూ విజయవంతంగా 'ఇంటింటికీ తెలుగుదేశం-2026'

**22 రోజుల్లో 64.21 లక్షల ఇళ్లకు చేరుకున్న టీడీపీ శ్రేణులు**

**నేడు 2.60 లక్షల కుటుంబాలతో నేరుగా మమేకం**

**60 లక్షల మైలురాయిని దాటి నిరంతర వేగంతో కొనసాగుతున్న ఇంటింటి పర్యటనలు**

**కూటమి రెండేళ్ల అభివృద్ధి-సంక్షేమ ఫలాలను ప్రతి కుటుంబానికి చేరవేస్తున్న పార్టీ శ్రేణులు**




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి కుటుంబానికి వివరించడంతో పాటు ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగు దేశం – 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 22వ రోజూ విజయవంతంగా కొనసాగింది. ఇప్పటికే 60 లక్షల ఇళ్ల సందర్శనల మైలురాయిని అధిగమించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం.. అదే ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. 22వ రోజు రాష్ట్రవ్యాప్తంగా 2.60 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. దీంతో కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి 22 రోజుల్లో మొత్తం 64.21 లక్షల ఇళ్లకు పార్టీ శ్రేణులు చేరుకున్నారు. ఇంటింటి పర్యటనల్లో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వివిధ వర్గాలకు అందుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నారు. రైతు సంక్షేమం, మహిళలు–యువతకు అందుతున్న ప్రయోజనాలు, పేదల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలను ప్రతి కుటుంబం దృష్టికి తీసుకెళ్తున్నారు. అదే సమయంలో ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు, స్థానిక సమస్యలు, అవసరాలను తెలుసుకుంటున్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. 60 లక్షల మైలురాయి స్ఫూర్తితో మరింత వేగంగా, విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి గడపకు చేరవేయాలని టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారు.

## చీని తోటలో శాస్త్రవేత్తల పరిశీలన

**- ఎల్‌నినో ప్రభావిత ప్రాంతంలో పంట పరిస్థితులపై ఆరా**

ప్రజాభూమి, వేంపల్లె



ఎల్‌నినో ప్రభావిత ప్రాంతమైన మండలంలోని నాగూరు గ్రామంలో చీని తోటలను కృషి విజ్ఞాన కేంద్రం, వనిపెంట శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు. శాస్త్రవేత్తలు డా. విద్యారాణి (విస్తరణ విభాగం), డా. ఎన్. ఫిరోజ్ హుస్సేన్ (ఉద్యాన విభాగం) తోటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. చీని తోటల్లో ప్రూనింగ్ చేపట్టిన అనంతరం బ్లైటాక్స్ పిచికారీ చేయాలని సూచించారు. మంగు, తామర పురుగులు, బంక తెగులు అధికంగా ఉన్నట్లు గుర్తించి, నివారణకు తగిన మందులు పిచికారీ చేయాలని తెలిపారు. సూక్ష్మధాతు లోపాల నివారణకు లక్కోసిట్రీస్ స్పెషల్ 15 గ్రాములను 75 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. మొక్కల చుట్టూ బేసిన్లలో కలుపు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మహేశ్వర్ నాయక్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థి మృతిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సీరియస్

**సమగ్ర విచారణతోపాటు వార్డెన్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి**



ప్రజాభూమి ప్రతినిధి,కోటబొమ్మాళి:

కోటబొమ్మాళి మండలం కురుడు బీసీ వసతి గృహంలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి ముద్దాడ దుర్గాప్రసాద్ చెరువులో పడి మృతి చెందిన ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, పూర్తి వివరాలతో నివేదిక అందజేయాలని బీసీ సంక్షేమ శాఖ అధికారికి ఆదేశించారు.విద్యార్థి మృతి విషయం తెలుసుకున్న మంత్రి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఘటనకు సంబంధిం చిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా చోటుచేసుకుంది, విద్యార్థి చెరువు వద్దకు వెళ్లిన పరిస్థితులు తదితర అంశాలపై క్షుణ్ణంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు.చిన్నారి మృతి తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల భద్రత విషయంలో అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థుల సంరక్షణలో ఏవైనా లోపాలు, నిర్లక్ష్యం ఉన్నట్లు విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.హాస్టళ్లలో విద్యార్థుల రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, భద్రతా ప్రమాణాల అమలును అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## రుస్తుంబాద్ పార్క్ వెనుక అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ

**మురుగు నీటి కూపంగా మారిన వీధి.. పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**దుర్వాసన, ఈగలు, దోమల ముప్పుతో విలవిలలాడుతున్న స్థానికులు**

**తక్షణమే పూడికతీత చేపట్టి పరిష్కరించాలని వినతి**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని రుస్తుంబాద్ పార్క్ వెనుక వైపు ఉన్న డ్రైనేజీ వ్యవస్థ తీవ్రంగా అధ్వానంగా తయారైంది. సరైన పారిశుద్ధ్య నిర్వహణ లేకపోవడంతో డ్రైనేజీ కాల్వలో చెత్తాచెదారం, పూడిక నిండిపోయి మురుగు నీరు నిలిచిపోయింది. కాల్వ ప్రవాహం నిలిచిపోవడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన దుర్వాసన వస్తోందని, దోమల ముప్పు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడతామని స్థానికులు, కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్క్ సమీపంలోనే ఈ దుస్థితి ఉండటంతో ఇటుగా వచ్చే సాయంత్రం వేళల్లో నడకకు వచ్చే ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తక్షణమే స్పందించి ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని కాలనీవాసులు కోరుతున్నారు. కాల్వలోని పూడికను తొలగించి, బ్లీచింగ్ చల్లి, నీరు సులభంగా ప్రవహించేలా తగు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

## ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా జి. గోపి

**18 నెలల విశిష్ట సేవలకు సముచిత గౌరవం**

**కృష్ణాజిల్లా పూర్వ ప్రధాన న్యాయమూర్తికి ఘన వీడ్కోలు సన్మానం**

**కృతజ్ఞతలు తెలిపిన ప్రముఖ న్యాయవాదులు, మీడియేటర్లు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన రిజిస్ట్రార్ జనరల్‌గా నియమితులైన కృష్ణా జిల్లా పూర్వ ప్రధాన న్యాయమూర్తి గుత్త గోపి కి జిల్లా కోర్టు ఆవరణలోని వారి ఛాంబర్‌లో మీడియేటర్లు, ప్రముఖ న్యాయవాదులు ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా 18 నెలల పాటు అందించిన సేవలను కొనియాడుతూ ఆయనకు శాలువా, పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ:హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా పదోన్నతి పై బదిలీ అయిన జి. గోపి సోమవారం నాడు తమ నూతన బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు.

అగ్రగామిగా కృష్ణా జిల్లా – న్యాయవాదుల ప్రశంసలు:ఈ సందర్భంగా మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ... గోపి కృష్ణా జిల్లా వ్యాప్తంగా లోక్



అదాలత్‌లను అత్యంత విజయవంతంగా నిర్వహించి, జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. మచిలీపట్నంలో న్యాయవాదుల భవన నిర్మాణం కోసం హైకోర్టుకు సిఫార్సు చేసి, ఇక్కడి న్యాయవాదుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని గుర్తుచేశారు.మాజీ ప్రభుత్వ న్యాయవాది అజ్మత్తున్నీసా బేగం మాట్లాడుతూ... నీతి, నిజాయితీలతో పదవికి వన్నె తెచ్చిన జి. గోపి సేవలు న్యాయ వ్యవస్థలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

99 మంది మీడియేటర్ల తరఫున సత్కారం:కృష్ణాజిల్లాలోని 99 మంది మీడియేటర్ల తరఫున మచిలీపట్నం మీడియేటర్లు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మీడియేటర్ గరిమెళ్ళ ప్రభాకర్ రావు, మాజీ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, మాజీ ఏజీపీ గంజి నాగేంద్రం, ప్రముఖ న్యాయవాదులు కమ్మిలి విజయ్, నరేంద్ర, గోవర్ధని తదితరులు పాల్గొని గోపి కి శుభాకాంక్షలు అందజేశారు.


Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.